NEET-2022
నెం.1 తర్వాతే ఏ ర్యాంకైనా! నీట్‌లో నారాయణ తర్వాతే ఎవరైనా!
1 1 1 2 2 9
నారాయణ విద్యాసంస్థలు
www.narayanagroup.com

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం
fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
9-9-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 220, పేజీలు : 10+4 వెల : 6.50

NEET-2022
ఆలిండియా అన్ని కేటగిరీలలో 1000 లోపు 324 ర్యాంకులతో నారాయణదే అగ్రస్థానం
నారాయణ విద్యాసంస్థలు
www.narayanagroup.com

## NEET-2022 నారాయణ విద్యాసంస్థలు

### ఆలిండియా 1వ ర్యాంకుతో నీట్ లో అగ్రగామి గా నిలిచాం.

### TOP 10లో 6 ర్యాంకులతో అన్ని కేటగిరీలలో మెరిశాం.

### NEETలో No.1 అంటే నారాయణ అని నిరూపించాం.




**ALL INDIA ALL CATEGORY RANKS**

| Rank | Name | APP No. |
|---|---|---|
| 16 | ANKUSH S GOWDA | 220410396689 |
| 16 | DHANVITH REDDY P | 220410792214 |
| 18 | ANKUSH S GOWDA | 220410396689 |
| 22 | TANVYUHA V | 220410216624 |
| 24 | RISHIT AGARWAL | 220410037148 |
| 27 | RISHIT AGARWAL | 220410037148 |
| 31 | NIGAM NARAYAN GOND | 220410196240 |
| 32 | HARSHITH REDDY M | 220411045468 |
| 36 | HARSHITH REDDY M | 220411045468 |
| 37 | TANISHQ NARAYANKASI KASI | 220410993738 |
| 38 | GAGAN SHIV A P | 220410423802 |
| 44 | SPARSH CHAUDHARY | 220410088226 |
| 51 | P. VAMSIDHAR REDDY | 220411249681 |
| 53 | SPARSH CHAUDHARY | 220410088226 |
| 62 | P. VAMSIDHAR REDDY | 220411249681 |
| 62 | TARUNASRI PAIDI | 220410565998 |
| 73 | AKSHATH EADIGA | 220410525907 |
| 75 | JADHAV VARAD VAIBHAV | 220410799845 |
| 75 | UJWAL .V | 220410367680 |
| 89 | AKSHATH EADIGA | 220410525907 |
| 91 | HARSHINI PRIYA J (A) | 220410456321 |
| 98 | YESHASWINI PANDIRI | 220410063672 |
| 100 | THOTAPALLI SAI PREETHI | 220410840343 |
| 114 | SATHYA SHEELA K | 220410798603 |
| 115 | ADITI MALAV | 220410044660 |
| 122 | TANVYUHA V | 220410216624 |
| 127 | GOUTHAM PRASAD AKULA | 220410780625 |
| 133 | AAYUSH KUMAR JHA | 220410828893 |
| 144 | K.YUVARAM | 220410909348 |
| 147 | CHAKRIKA B | 220410532511 |
| 152 | G. SAI SREE HARSHITHA | 220411259716 |
| 152 | RAM ADITHYA ALIJINGI | 220410724444 |

Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice




drusya

SRAMAYEVA JAYATHE

## నారాయణ విద్యాసంస్థలు

Call: 1800 102 3344

SUBSCRIBE www.narayanagroup.com

# అన్ని కేటగిరీలలో ఆలిండియా ర్యాంకులు సాధించిన నారాయణ విద్యార్థులు

176 180 181 183 188 190 191 195

200 205 209 228 238 240 246 268

273 284 292 306 314 322 325 340

357 369 370 387 391 399 400 403 413

425 427 432 461 469 470 479 492 493

501 501 509 509 511 522 524 527 547

550 558 573 577 583 587 600 601 609

and Many more....

**NEET-2022 ALL CATEGORY RANKS**

- BELOW 10 — 6
- BELOW 100 — 29
- BELOW 1000 — 324

and Many more...

మెడికల్ సీట్లకు అర్హత సాధించిన విద్యార్థుల సంఖ్య **7817+**

LONG TERMలో సుమారు ప్రతి 4 గురు నారాయణ విద్యార్థులలో ఒక విద్యార్థికి MBBS సీట్ **25%** MBBS సీట్లు సాధించబోతున్న నారాయణ విద్యార్థులు

ఇంతటి విజయానికి కారణమైన అధ్యాపకులకు, విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు శుభాకాంక్షలు.

Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice

## MARKS BASED CONCESSIONS FOR LONGTERM 2023 COACHING

| MARKS IN NEET 2022 | % OF CONCESSIONS IN TUITION FEE | MARKS IN NEET 2022 | % OF CONCESSIONS IN TUITION FEE |
|---|---|---|---|
| 460 & Above | 90% | 420-429 | 50% |
| 450-459 | 80% | 410-419 | 30% |
| 440-449 | 70% | 400-409 | 20% |
| 430-439 | 60% | 380-399 | 15% |

## INDIA'S BIGGEST TALENT HUNT EXAM

**NSAT** NARAYANA SCHOLASTIC APTITUDE TEST

• APPEAR • ASSESS • ACHIEVE

for classes I to XII students

N-SAT OFFLINE EXAM 12 & 20 NOV 2022

N-SAT ONLINE EXAM OCT 2022 26 27 28 29 30 NOV 2022 2 3 4 5 6

*WIN A TRIP TO NASA *5 STUDENTS WILL WIN A TRIP TO NASA

UPTO 100% SCHOLARSHIP* | NO EXAMINATION FEE | SCHOLARSHIP* WORTH OF CRORES | BOARDS BOOSTER CAPSULE for CLASSES VII - XII | OLYMPIAD CAPSULE for CLASSES VII - IX | NTSE CAPSULE for CLASS X

**NEET LONGTERM NEW BATCH CLASSES COMMENCE ON 12-9-2022**

SRAMAYEVA JAYATHE

నారాయణ విద్యాసంస్థలు

drusya

Call: 1800 102 3344

SUBSCRIBE www.narayanagroup.com

NEET 2022 ర్యాంకులు
27,659
ఒక్క శ్రీచైతన్యవే

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం
fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
9-9-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 220, పేజీలు : 10+4 వెల : 6.50

తెలుగు నేలపై NEET కి గెలుపు లైన్
Sri Chaitanya Educational Institutions | Infinity Learn

NEET-2022 ఆలిండియా ఓపెన్ కేటగిరీలో
Infinity Learn by Sri Chaitanya
37

ఎన్ని విద్యాసంస్థలు పోటీపడినా టాప్ 10లోపు ర్యాంకులు
మన తెలుగు రాష్ట్రాల్లో ఒక్క శ్రీచైతన్యవే
మరే ఇతర విద్యాసంస్థకూ రాలేదు

ఆలిండియా ఓపెన్ కేటగిరీలో టాప్ 10 లోపు 3
టాప్ 100 లోపు 16 ర్యాంకులు ఒక్క శ్రీచైతన్యవే

All India Open Category 5 RANK — E. SIDHARTH RAO, Appl. No.: 220410343140
All India Open Category 7 RANK — ARPIT NARANG, Appl. No.: 220410854094
All India Open Category 8 RANK — KRISHNA S R, Appl. No.: 220410005635

17 RANK — SHUBA KAUSHIK, Appl. No. 220410023016
25 RANK — G. Harsha Vardhan Naidu, Appl. No. 220410669896
27 RANK — RISHIT AGARWAL, Appl. No. 220410037148 DLP
37 RANK — Lakshmi Charitha, Appl. No. 220410371071
41 RANK — K. Jeevan Kumar Reddy, Appl. No. 220410911241
50 RANK — VURUM AADHITHI, Appl. No. 220410276897
52 RANK — C. Yashaswini Sree, Appl. No. 220410394382
53 RANK — SPARSH CHAUDHARY, Appl. No. 220410088226 DLP
56 RANK — Sevita Laasya Vayyeti, Appl. No. 220410437932
69 RANK — Raghavan Guptha, H.T. No. 3905020826 DLP
96 RANK — B. Vishal Balamurugan, Appl. No. 220410004448
75 RANK — Jadhav Varad Vaibhav, Appl. No. 220410799845 DLP
76 RANK — PRANEETH GANJI, Appl. No. 220411073137

మెడికల్ సీట్స్ సాధించగలిగే 8631+ శ్రీచైతన్య ర్యాంకులు

ఆలిండియా ఆల్ కేటగిరీ 100 లోపు 69 ర్యాంకులు
ఆలిండియా ఆల్ కేటగిరీ 1000 లోపు 336 ర్యాంకులు
ఆలిండియా ఓపెన్ కేటగిరీ 100 లోపు 16 ర్యాంకులు
ఆలిండియా ఓపెన్ కేటగిరీ 1000 లోపు 82 ర్యాంకులు

For more details & registration:
040-66 06 06 06
www.srichaitanya.net

ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 3 సంవత్సరాలుగా సాధిస్తున్న ఈ టాప్ 10 లోపు ర్యాంకులే శ్రీచైతన్య ఆధిపత్యానికి నిదర్శనం

2022 Results
711/720 ALL-INDIA RANK OPEN CATEGORY 5 — ERRABELLY SIDHARTH RAO, HT.No. 4204010052
710/720 ALL-INDIA RANK OPEN CATEGORY 7 — ARPIT NARANG, HT.No. 1601050034
710/720 ALL-INDIA RANK OPEN CATEGORY 8 — KRISHNA SR, HT.No. 4122020826

2021 Results
715/720 ALL-INDIA RANK OPEN CATEGORY 5 — GORRIPATI RUSHIL, H. No. 1205014119
715/720 ALL-INDIA RANK OPEN CATEGORY 5 — K SHASHANK, H. No. 4201106027
715/720 ALL-INDIA RANK OPEN CATEGORY 5 — SUYASH ARORA, H. No. 1601009298

2020 Results
720/720 ALL-INDIA RANK OPEN CATEGORY 1 — SOYEB AFTAB, Roll No.3905005049
715/720 ALL-INDIA RANK OPEN CATEGORY 3 — TUMMALA SNIKITHA, H.T.No. 4201122291
715/720 ALL-INDIA RANK OPEN CATEGORY 6 — G CHAITANYA SINDHU, H.T.No.1205004532

శ్రీచైతన్య విద్యాసంస్థలు

వార్త

అశ్రద్ధ అనేది మానవుడిని లోతైన అగాధంలోకి నెట్టేస్తుంది.

-వివేకానంద

# ఆకస్మిక ఆందోళనలతో అల్లాడుతున్న జనం

ఎందరో అమాయకుల ఆత్మబలిదానం నిర్విరామకృషితో సాధించిపెట్టిన సమ్మె, రాస్తారోకో, ధర్నా లాంటి నిరసన కార్యక్రమాలు జరిపే హక్కు సామాన్యుల జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నది. ఒక్క నియమ, నిబంధన అంటు లేకుండా ఎవరికి వారు ఎక్కడపడితే అక్కడ, ఎప్పుడు పడితే అప్పుడు ఈ కార్యక్రమాన్ని చేపడుతుండడం మామూలు ప్రజలకు తీవ్రఇబ్బందులు ఎదురవుతున్నాయి. పోలీసులు వచ్చి నిరసనకారులను అదుపులోకి తీసుకునే వరకో, లేక తొలగించేవరకో నిరాటంకంగా జరగడంతో సామాన్యులు అల్లాడిపోతున్నారు. అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యల పరిష్కారం కోసం ఒక నిర్దిష్ట కార్యక్రమం ప్రకారం ముందు తెలిపి సమ్మెలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించుకుంటే కొంత అర్థం ఉంది. చర్చల ద్వారా తమ సమస్యల పరిష్కారంతో మరోదారి లేనప్పుడు సమ్మె మార్గాన్ని ఎంచుకోవడంలో తప్పులేకపోవచ్చు. కానీ చెప్పాపెట్టకుండా అకస్మాతుగా ఇలాంటి కార్యక్రమాలు చేపడితే సాధారణ ప్రజలు ఎంతటి తీవ్ర ఇబ్బందులకు లోనవుతారో పట్టించుకోకపోవడం బాధాకరం. ఇది రానురాను పెరిగిపోతుండడంతోపాటు అధికారులు కూడా నియంత్రించడంలో సమర్థవంతంగా వ్యవహరించకపోవడంతో ప్రజల బాధలు కొన్ని సందర్భాల్లో వర్ణనాతీతంగా పెరిగిపోతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఈ ఆకస్మిక ఆందోళనలు అంతకంతకు పెరుగుతున్నాయేమోననిపిస్తున్నాయి. సమ్మె చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తేతప్పతమ సమస్యలకు పరిష్కారం లభించదని బాధితులు నమ్ముతుండడం వల్లనే ఈ పరిస్థితులకు దారితీస్తున్నది. ఈ సమ్మెలు, నిరసన కార్యక్రమాల ఆవిర్భావానికి సుదీర్ఘచరిత్ర ఉంది. రాజులు, సంస్థానాలు, పెత్తందారుల దోపిడీలకు గురవుతూ కట్టుబానిసలుగా బడుగుజీవులు జీవనం సాగిస్తున్న రోజుల్లో 1853లో ఆంగ్లేయులు ఇండియాలో రైలుమార్గం వేయడంతో పరిశ్రమలు, వ్యాపారసంస్థలు ఆరంభమై వాటితో పాటు కార్మిక వర్గం పుట్టింది. 1857లో విద్యుత్‌శక్తితో పాటు పారిశ్రామికరంగం పెరగడంతో కార్మికవర్గం కూడా ఊపు నందుకున్నది. ఆనాడు కార్మికుల ప్రయోజనాలను ఉద్దేశించిన చట్టాలు ఏమీ లేవు. యజమాని చెప్పిందే వేదం. పదహారునుంచి పద్దెనిమిది గంటలు పనిచేయాల్సి ఉండేది. 1858లో బ్రిటిష్ ప్రభుత్వ ప్రత్యక్ష పాలన ప్రారంభం కావడంతో భారతీయ కార్మికుల కోసం 1859 'వర్క్ మెన్ బీచ్ ఆఫ్‌యాక్ట్, 1881లో ఫ్యాక్టరీల చట్టం అమలులోకి వచ్చాయి. ఇది భారతదేశంలో అవతరించిన తొలి కార్మిక చట్టం. దీనితో కార్మికులకు కొంత స్వేచ్ఛ లభించింది. అయినా ఆశించిన మేరకు పరిస్థితులు మెరుగుపడ లేదు. 1890 బెర్లిన్‌లో జరిగిన అంతర్జాతీయ కార్మిక మహాసభ భారతదేశంలో ఉన్న కార్మికుల పరిస్థితిని మెరుగుపరచాలని తీర్మానించింది. అప్పటికే చట్టపరంగా సంఘాలు ఏర్పాటు చేసుకునే అవకాశాలు లేకపోయినా లోకమాన్య బాలగంగాధర్ తిలక్‌కు బ్రిటిష్ పాలకులు ప్రవాస శిక్ష విధించడంతో ముంబయిలోని కార్మికలోకం సంఘటితమై నిరసనలు వ్యక్తం చేసింది. సంఘటిత నిరసన సమ్మె ఆనాడు అలా భారత్‌లో ఆరంభమైందని చెప్పొచ్చు. ఆ తర్వాత ధరలు విపరీతంగా పెరిగినా, జీతాలు పెంచకపోవడంతో 1919లో దేశంలో మొదటిసారి వేతనాల కోసం సమ్మె ఆరంభమైంది. 1920 స్టేట్ డిస్‌ప్యూట్ యాక్ట్ అమలులోకి వచ్చింది. అదే యేడాది అక్టోబరు 30న లాలాలజపతిరాయ్ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏర్పాటైంది. 1926 లో అనేక తర్జనభర్జనలు, చర్చల అనంతరం కొత్త కార్మిక చట్టానికి రూపకల్పన చేశారు. అంతకుముందు ఉన్న ట్రేడ్ యూనియన్ చట్టానికి కొన్ని మార్పులు చేయాలని ప్రతిపాదించడంతో 1929 ఏప్రిల్‌లో జరిగిన సమావేశంలో భగత్‌సింగ్ బాంబులు విసిరి వ్యతిరేకత వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం అనంతరం ఇదే చట్టం పారిశ్రామిక వివాదాల చట్టంగా రూపాంతరం చెందింది. ఇలా ఎందరో మహానుభావులు నిర్విరామకృషి, త్యాగాలతో సమ్మె, ఇతర నిరసన కార్యక్రమాలు చేపట్టే హక్కు లభించింది. కొందరు ఈహక్కును దుర్వినియోగం చేస్తున్నారేమోననిపిస్తున్నది. నలుగురు కూడి సొంత సమస్యల పరిష్కారం కోసం రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహిస్తున్నారు. గతంలో నగరాల్లో ముఖ్య పట్టణాల్లో జరిగే ఈ ఆకస్మిక ఆందోళనలు ఇప్పుడు గ్రామాలకు కూడా పాకుతున్నాయి. తమ గ్రామంలో వీధిలైట్లు వెలగడం లేదనో, కరెంట్ సక్రమంగా రావడం లేదనో, మురికి కాలువలు నిర్మించడం లేదనే లాంటి సమస్యలతో రోడ్లపైకి వచ్చేస్తున్నారు. గంటల తరబడి రాస్తారోకో పేరుతో వాహనాలను స్తంభింపచేస్తున్నారు. ఇక హైదరాబాద్ లాంటి నగరాల్లో పరిస్థితి మరింత క్లిష్టంగా తయారవుతున్నది. అత్యవసరంగా ఆస్పత్రికి వెళ్లేవారు, సుదూర ప్రాంతాలకు వెళ్లేందుకు ముందుగా టికెట్లు బుక్ చేసుకొని సకాలంలో అటు రైల్వేస్టేషన్‌కు, ఇటు ఎయిర్ పోర్టులకు చేరుకోవాలనే తపనపడే ప్రయాణికులు, కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు, విద్యాలయాలకు వెళ్లే విద్యార్థులు ఇలా ఒక్కరేమిటి రాస్తారోకోలతో ఇరుక్కుంటున్న ప్రజలుపడే మానసిక ఒత్తిడి వర్ణనాతీతం. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులను తీసుకువెళ్తున్న వాహనాలు ఈ రాస్తారోకోలో చిక్కుకొని సకాలంలో వైద్యసహాయం అందక ప్రాణాలు పోయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. తమ సమస్యలు పరిష్కారం కోసం పోరాటం చేయడంలో తప్పులేకపోవచ్చు. కానీ అందుకో పద్ధతి ఉండాలి. దాన్ని ఆచరించాలి. అంతేకానీ తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తామనడం సమంజసం కాదు. ప్రజలను ఇబ్బంది పెట్టడం ఏరకంగా చూసినా న్యాయం కాదు. అందరూ విజ్ఞతతో ఆలోచించాలి.

అధికారం నిలుపుకోలేనివారు వేరొకరిపై అధికారం చూపడం భావ్యం కాదు.



ఆస్కార్‌వైల్డ్

మనం తలపెట్టిన కార్యం మంచిదనే నమ్మకం మన కున్నప్పుడు అవాంతరాలెన్ని ఎదురైనప్పటికీ పట్టించుకోరాదు.



ఫిలిప్ మాసింగర్

## ప్రజావాక్కు

### జీవితాలను ఛిద్రం చేస్తున్న సెల్ఫీలు

ఒకప్పుడు ఫొటోలను మధుర జ్ఞాపకాల కోసం తీసుకునేవారు. ఇప్పుడు ప్రతి ఒక్కరి చేతుల్లోకి సెల్‌ఫోన్ వచ్చాక ఫొటోలు, వీడియోలు తీసుకోవడం, వాటిని సామాజికమాధ్యమాల్లో షేర్ చేయడం సాధారణమైంది. స్నేహితుల నుంచి వచ్చే లైక్‌లు, వీక్షకులు, షేర్ల కొరకు ఆరాటపడుతున్నారు. కొందరు ఒక్క వీడియోతోసెలబ్రిటీలుగా మారిపోతున్నారు. అదిచూసి తామూ అలా అయిపోవాలని కొందరు యువత సెల్‌ఫోన్ పట్టుకుని ప్రమాదకర విన్యాసాలు చేస్తున్నారు. రైలుపట్టాలు, జాతీయ రహదారులు, మోటార్ సైకిల్‌పైన, వంతెనలు, నీటి కాలువలు, జలపాతాలు, కొండ అంచులు తదితర ప్రాంతాల్లో సెల్ఫీలకు ఫోజులిస్తూ ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. తల్లిదండ్రులకు గర్భశోకం మిగిలిస్తున్నారు. తమ పిల్లలు దిగుతున్న ఫొటోలు, వీడియోలు గురించి తల్లిదండ్రులు కనిపెడుతూ ఉండాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### బ్రిటన్ ఎన్నికలు ఏం చెబుతున్నాయి?

ఎదుటివారిని మనం గౌరవించి ఆహ్వానించిననాడు అటు నుండి మనకు అదే విధమైన మర్యాదలు లభిస్తాయి. అది ఒక సహజమైనప్రక్రియ. బ్రిటన్‌ప్రధాని పదవికిపోటీ పడిన భారతసంతతికి చెందినరిషిసునాక్ విజయం సాధించాలని కోరుకోవడం అత్యాశే. ఎందుకంటే గతంలో అధికబలం గల కాంగ్రెస్ పార్టీ మనదేశంలో ఒక ఇంటికి కోడలిగావచ్చి గౌరవింపబడి హక్కును కలిగిన తమ నాయకురాలిని ప్రధాని అభ్యర్థిగా తీర్మానించి ఎంపిక చేస్తే ఆ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నిరసనలు తెలిపి ఆమెను పరాయిదేశస్తురాలిగా భావించి ప్రధాని పదవికి అంగీక రించని మన సమాజం మన సంతతికి చెందిన బ్రిటన్‌లో స్థిరపడ్డ రుషిసునాకేను ఆదేశ ప్రధానిగా చూడాలనుకోవ డం అత్యాశే అవుతుంది.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

### కాంట్రాక్టు కార్మికులను ఆదుకోండి

దేశానికి స్వాతంత్ర్యంలభించి 75సంవత్సరాలు గడుస్తున్నా పరిశ్రమల్లో అతి తక్కువవేతనాలతో తమజీవితాలను పణంగా పెట్టి పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల జీవితాలువిషంగా మారుతున్నాయి. ఉత్పత్తి, సేవరంగాల్లో కాంట్రాక్టీకరణ ఉండరాదని, చట్టాలు, న్యాయస్థానాలు చెబుతున్నాను చట్టాలు అమలుకు నోచుకోవడం లేదు. ఎంతో మంది ఉన్నతవిద్యా వంతులు ప్రభుత్వ ఉద్యోగాలు రాకతమఆకలి తీర్చుకునేందుకు కాంట్రాక్టు కార్మికులుగా మారడం చూస్తే దేశంలో శాశ్వత ఉద్యోగాలు కలలుగా మిగిలిపోతాయి.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

### వసతి గృహాల్లో సమస్యలు తీరేదెన్నడు?

రాష్ట్రవ్యాప్తంగా పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువుకునే వసతి గృహాలతో విద్యార్థులు సతమతమవుతున్నారు. ముఖ్యంగా గిరిజన ఆశ్రమ, కస్తూర్బా పాఠశాలల వసతి గృహాల పరిస్థితి మరీ అధ్వానంగా మారింది. అపరిశుభ్రమైన పరిసరాలతో సీజన్‌లో అంటువ్యాధులు, విషజ్వరాలు చుట్టుముట్టి తరచుగా అనారోగ్య బారినపడుతున్నారు. ఈయేడు కలుషిత ఆహారం తినడంతో ఎంతోమంది కస్తూర్బా పాఠశాల విద్యార్థులు అస్వస్థకు గురయ్యారు. తాజాగా వరంగల్ జిల్లావర్ధన్నపేట గిరిజన వసతి గృహంలో బల్లిపడ్డ ఆహారం తిని 34 మంది విద్యార్థుల ఆరోగ్యం దెబ్బతినడంతో వివిధ ఆస్పత్రుల్లో చేర్పించారు. ఘటనకు బాధ్యులు ఇట్టే తెలుస్తుంది. వసతి గృహాలకు వెళ్లాలంటేనే విద్యార్థులు భయపడేపరిస్థితులు ఏర్పడుతున్నాయి. తల్లిదండ్రులు కూడా పిల్లలను వసతి గృహాలకు పంపేందుకు వెనుకాడుతున్నారు. ఏ చిన్నజ్వరం, జలుబుతో అస్వస్థతకు గురైన ఆందోళన చెందుతున్నారు.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### పోక్సో చట్టంపై ప్రచారమేది?

మనదేశంలో బాలికలపై అఘాయిత్యాల కేసులు పెరుగుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇటువంటినేరాల నివారణకు భారత ప్రభుత్వం 2012లో పోక్సో చట్టం తీసుకువచ్చింది. బాలికలపై వేధింపులు, లైంగికదాడుల నివారణకు ఎన్ని చట్టాలు తెచ్చినా అత్యాచార యత్నాలు ఆగడం లేదు. కామాంధుల వక్రబుద్ధి మారడం లేదు. యుక్త వయసులో బాలికలలో వచ్చే శారీరక, మానసిక మార్పుల గురించి, యువకులు చెప్పే మాయ మాటల గురించిపాఠశాల, కళాశాలస్థాయిలో మహిళా ఉపాధ్యాయులు ప్రతివారం అవగాహన కల్పించాలి. పోక్సో చట్టం గురించిన పోస్టర్లను ప్రతి పాఠశాలలో, కళాశాలలో ఏర్పాటు చేయాలి. పోక్సో మొబైల్ యాప్ గురించి కౌమార బాలికలకు అవగాహన కల్పించాలి.

-సి.చంద్రశేఖర్, నెల్లూరుజిల్లా

### స్థానిక సంస్థలపై దృష్టి సారించాలి

మునుగోడు ఉపఎన్నికపై దృష్టిపెట్టిన అధికార ప్రతిపక్ష పార్టీలు మూడు సంవత్సరాల నుండి రాష్ట్రవ్యాప్తంగా అనివార్య కారణాల వల్ల ఖాళీలు ఏర్పడిన సర్పంచ్, జెడ్పిటిసి, ఎంపిటిసి, వార్డుమెంబర్ స్థానాలకు ఎన్నికలపై ఎందుకు దృష్టిపెట్టడం లేదు. అన్ని రాజకీయ పార్టీలకు స్థానిక సంస్థలపై చిన్నచూపు ఉందిఅనడానికి ఇదే నిదర్శనం. మునుగోడు ఉప ఎన్నికలతో పాటే ఖాళీలుఏర్పడిన స్థానికసంస్థల ఎన్నికలు కూడా నిర్వహించాలని ప్రజలు చర్చించుకుంటున్నారు.

-బి. కృష్ణ, జడ్చర్ల

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# తరగతుల విలీనం విద్యార్థులకు వరం!

**నూతన విధానం హైస్కూల్స్, హైస్కూల్స్ ప్లస్‌గా మార్పు చెందుతుంది. అనగా ఇంటర్‌విద్య కూడా ఇక్కడే దొరుకు తుంది. తద్వారా అన్నిరకాల తరగతులు ఒకే చోట లభ్యం అవుతాయి. విద్యార్థులు అందరూ కలిసి ఉండడం ద్వారా విద్యార్థుల మైండ్‌సెట్ మెచ్యూరిటీ అనేది చాలా త్వరగా జరుగుతుంది. అంతేకాదు పైసా ఖర్చులేకుండా ఇంటర్‌విద్య కూడా ఇక్కడే దొరు కుతుంది. మూడు, నాలుగు, ఐదు తరగతులను హైస్కూల్లో సర్దుబాటు చేయడం ద్వారా కొంత దూరం పెరుగుతుందని ఆందోళన చెందుతున్నారు. కానీ పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వం ఎంతో కష్టపడి విద్యావ్యవస్థలో ఎన్నోరకాల మార్పులు చేసి, క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించడానికి వేలకోట్లు వెచ్చిస్తుంది.**

వి.వి.రమణ

పాత విధానాలకు స్వస్తి పలుకుతూ నూతన విధానాలకు స్వాగతం పలకటమే కాలం విధానం. ప్రస్తుతం రాష్ట్రంలో విద్యావిధానంలో ఇదే జరుగుతూ చాలా మార్పులు వస్తున్నాయి. ఇక్కడ గమనించదగిన విషయం ఏమనగా చాలా మంది ఈ నూతన విధానాన్ని అర్థం చేసుకునే ప్రయత్నమే చేయడం లేదు. ఇదిచాలా విచారకరమైన విషయం. ఏ కాలంలోనైనా పాత విధానాలకు స్వస్తి పలికి నూతన విధానాలను సమాజానికి అందించేటప్పుడు అప్పటివరకు అలవాటుపడిన పాత విధానాన్ని వదిలిపెట్టడానికి ఎవరూ ఇష్టపడరు. కానీ కాలానుగుణంగా మార్పులు అవసరమని గ్రహించినప్పుడు పాత విధానాన్ని విడవక తప్పదు. అది తెలుసుకునేంతవరకు వాళ్లు కొత్త విధానానికి అడ్డు పడుతూనే ఉంటారు. ఇదే విధంగా ప్రస్తుతం నూతన విద్యావిధానాన్ని, తరగతుల సర్దుబాటు విధానాన్ని అర్థం చేసుకోకుండా, వాటి గురించి పూర్తిగా అవగాహన చేసుకోకుండా, అసలు నూతన విధానాన్ని గురించి సరైన ఆలోచన కూడా లేకుండా ఎవరో ఏదో చెప్పగా అదే నిజం అని భ్రమించి పాఠశాలల ముందు ధర్నా చేస్తున్న వారిని చూస్తే ఆశ్చర్యం అనిపిస్తుంది. కొంత మంది తల్లిదండ్రులు వారి గ్రామంలోని పాఠశాలల ముందు మా పాఠశాలను తరలించవద్దు అంటూ ధర్నాలకు గొడవలకు దిగడం మనం చూస్తున్నాం. వీరికి తెలియని విషయం ఏమంటే ఇంతవరకు ప్రభుత్వం పాఠశాలలను తరలిస్తున్నాం అనే మాటనే చెప్పలేదు. పాఠశాలలను తరలిస్తున్నాం అనే మాటే వాడకపోయినా పాఠశాలల ముందు ధర్నా చేస్తున్న వారు ఏమి ఆశించి చేస్తున్నారు? నిజానికి ప్రభుత్వం సర్దుబాటు, ఎన్ఇపి అమలు అనే విధానాన్ని మాత్రమే అనుసరిస్తుంది. నిజానికి ఇవి తల్లిదండ్రులకు విద్యార్థులకు ఒక వరం లాంటిది అని వీరు గ్రహించాలి. వారికోసం పాత విధానంలో నూతన విధానంలో తేడాను వారి కోసం ముందు ఉంచుదాం. రాష్ట్రంలో చాలా గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలలో ఒకరు లేదా ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారని, వారు ఒకటి నుండి 5వ తరగతి వరకు రోజుకు అన్ని సబ్జెక్టులు బోధించాల్సి ఉంటుందని మీకు తెలుసా! అలాగే బోధనేతర పనులు అయిన మధ్యాహ్నాభోజనం, టాయిలెట్ మెయింటెనెన్స్, పాఠశాల ఆవరణ శుభ్రత వగైరా వగైరా పనులను పిల్లల కోసం చేస్తున్నారు. ప్రైమరీ పాఠశాలలో చాలా మంది టీచర్స్ డబల్ ఎం.ఎ, బిఈడి, ఎంఎస్‌సి, బిఈడిలు, పిహెచ్‌డీలు, ఎపిసెట్, యూజిసి నెట్ చదివి క్వాలిఫై అయినప్పటికీ వీరి చేత రోజుకు అన్ని సబ్జెక్టులు చెప్పించాలని భావిస్తున్నారా? అలా అయితే పిల్లలకు క్వాలిటీ ఎడ్యుకేషన్ ఎలా అందుతుందో ఆలోచించండి. రోజు అన్ని సబ్జెక్టులు చెప్పవలసిన పరిస్థితి ప్రాథమిక పాఠశాలలో ఉన్నది. ఇలాంటి పరిస్థితుల్లో వాటిని మ.మా అనిపించడానికి ఆస్కారం ఉన్నది. పిల్లలకు హైక్వాలిటీ ఎడ్యుకేషన్ కావాలంటే ఒక సబ్జెక్టును ఒక టీచర్ బోధించాలి. అంతేకాని ఒక టీచర్ ఒకటి కంటే ఎక్కువ సబ్జెక్టులను బోధించే పరిస్థితి ఉండకూడదు. ఈ పాత విధానంలో ఒక టీచర్ ఒకటి కంటే ఎక్కువ సబ్జెక్టులు చెప్పవలసిన పరిస్థితి ఉండడం వలన ఏ సబ్జెక్టుపైన కూడా పూర్తిస్థాయిలో అవగాహనకు రాలేరు. అదే నూతన విధానంలో టీచర్ తాను ఎంచుకున్న ఒక సబ్జెక్టును ఇష్టంగా చెప్పగలరు.




తద్వారా ఆ సబ్జెక్టుపై పూర్తిస్థాయి పట్టు కలిగి ఉంటారు. అప్పుడు పిల్లలకు హై క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించవచ్చు అనే ఆలోచనతో ఈ కొత్త విధానాన్ని, తరగతుల సర్దుబాటు విధానాన్నిముఖ్యమంత్రి విద్యార్థుల భవిష్యత్తు కోసం తీసుకొస్తున్నారు అని గ్రహించాలి. జాతీయ విద్యావిధానాన్ని అనుసరించి రాష్ట్రంలో విద్యావిధానంలో సమూలమైన మార్పులు రాబోతున్నాయి. దీని ద్వారా ఆరు రకాల విధానాలు అమలుపరచబడతాయి. సాటిలైట్ ఫౌండేషన్, ఫౌండేషన్, ఫౌండేషన్ ప్లస్, ప్రీ హై స్కూల్, హై స్కూల్, హై స్కూల్ ప్లస్. పాఠశాలలోని తరగతులను హైస్కూల్స్‌లో సర్దుబాటు అనేది పిల్లలకోసమే. ఎందుకంటే ఆ పాఠశాలలో 3,4,5 తరగతులను హై స్కూల్స్‌లో సర్దుబాటు చేయడం ద్వారా వారికి బోధించేది హై స్కూల్ టీచర్లు. వాళ్లు సబ్జెక్టు ఎక్స్‌పర్ట్స్. ఇలాంటి వారిచే పిల్లలకు విద్యను అందించబడుతుంది. ఇక్కడ ఒక సబ్జెక్టుకు ఒక టీచర్ మాత్రమే ఉంటారు. దీనివలన పిల్లలకు విద్య బాగా అందుతుంది. ఈ నూతన విధానం హైస్కూల్స్, హైస్కూల్స్ ప్లస్‌గా మార్పు చెందుతుంది. అనగా ఇంటర్‌విద్య కూడా ఇక్కడే దొరుకుతుంది. తద్వారా అన్నిరకాల తరగతులు ఒకే చోట లభ్యం అవుతాయి. విద్యార్థులు అందరూ కలిసి ఉండడం ద్వారా విద్యార్థుల మైండ్‌సెట్ మెచ్యూరిటీ అనేది చాలా త్వరగా జరుగుతుంది. అంతేకాదు పైసా ఖర్చులేకుండా ఇంటర్‌విద్య కూడా ఇక్కడే దొరుకుతుంది. మూడు, నాలుగు, ఐదు తరగతులను హైస్కూల్లో సర్దుబాటు చేయడం ద్వారా కొంత దూరం పెరుగుతుందని ఆందోళన చెందుతున్నారు. కానీ పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వం ఎంతో కష్టపడి విద్యావ్యవస్థలో ఎన్నోరకాల మార్పులు చేసి, క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించడానికి వేలకోట్లు వెచ్చిస్తుంది. గతంలో ఇంగ్లీష్ మీడియం బడుల కోసం 7,8కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రైవేట్ బడులకోసం పరుగులు పెట్టినప్పుడు అవి దూరం అనిపించలేదా? ఇప్పుడు ఇంగ్లీష్ మీడియంపెట్టి క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించడానికి ప్రభుత్వం సిద్ధంగాఉంది. నాలుగడుగులు ముందుకు వేయండి అంటుంటే ఇది మీకు చేదుగా ఉన్నదా? కొంత మంది తల్లిదండ్రుల ఆలోచన ఇలా ఉండవచ్చు. వారివారి గ్రామంలోనే ఉన్న పాఠశాలలో అన్నిరకాల సబ్జెక్టు టీచర్లను నియమించి క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించవచ్చుకదా! అని భావిస్తుంటారు. ఇది నిజమే కానీ ఇది జరగడానికి ఆస్కారం లేదు. ఎందుకంటే 80 శాతం గ్రామాలలోని పాఠశాలలో పిల్లలసంఖ్య తక్కువగా ఉంది. ఉదాహరణకు ఒక పాఠశాలలో ఫస్ట్‌క్లాస్‌లో 10 మంది, సెకండ్ క్లాస్‌లో ఐదుగురు, థర్డ్‌క్లాస్‌లో ముగ్గురు, ఫోర్త్‌క్లాస్‌లో ఏడు, ఫిఫ్త్‌క్లాస్‌లో ఆరుగురు ఇలా పిల్లలసంఖ్య ఉన్నది అనుకోండి. ఏ తరగతిలో కూడా సరైన సంఖ్యలో విద్యార్థులు లేరు కనుక ఇక్కడ ఎట్టి పరిస్థితుల్లో కూడా క్వాలిటీ ఎడ్యుకేషన్ పొందడానికి ఆస్కారమే లేదు. చాలా పాఠశాలలో పై రోలుకు దగ్గరదగ్గరగా ఉన్న పాఠశాలలే ఉన్నాయి. అక్కడ సింగిల్ టీచర్స్‌లేదా ఇద్దరు మాత్రమే ఉన్నారు. ఇంత తక్కువ సంఖ్యలో తరగతిలో విద్యార్థులు ఉండడం వలన టీచర్స్‌కు మానసికంగా సంసిద్ధతతో విద్యను బోధించలేరు అనేది నిజం. పైరోలు ఉన్న చోట క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించండి అని ఎన్ని జీవోలు వచ్చినప్పటికీ తక్కువ రోల్ ఉన్నందుకు టీచర్‌కు మానసిక సంసిద్ధత ఉండదు. కాబట్టి బలవంతంగా అభ్యాసనం జరుగుతుంది. దీనివలన క్వాలిటీ ఎడ్యుకేషన్ అందదు. పై చెప్పిన రోల్ ప్రకారం కొన్ని పాఠశాలలోని తరగతులను విలీనం చేయడం ద్వారా తరగతిలో రోల్ పెరగడానికి అవకాశం ఉంటుంది. తరగతిలో రోల్ ఎక్కువగా ఉన్నాకూడా ఇబ్బందిగానే ఉంటుంది. అది టీచర్ బోధనకు ఆటంకం కలిగి ప్రతి విద్యార్థిపై కాన్సన్‌ట్రేషన్ చేయలేని పరిస్థితి ఉంటుంది. కాబట్టి క్వాలిటీ ఎడ్యుకేషన్ అందడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో సెక్షన్స్ పెంచాలి. టీచర్స్‌ను అపాయింట్ చేయాలి. ●

# ధరణి పోర్టల్ కొలిక్కి వచ్చేది ఇంకెప్పుడు?

పూసాల సత్యనారాయణ

కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిందన్న చందంగా తయారైంది ధరణి పోర్టల్. రాష్ట్రంలోని భూ సమస్యలన్నింటికీ పరిష్కారంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ధరణి వెబ్‌పోర్టల్ ప్రజలతోపాటు ప్రభుత్వ అధికారులకు తలనొప్పిగా తయారైంది అని నిత్యం దిన పత్రికలో చదువుతూనే ఉన్నాం. ఈ పోర్టల్‌లో ఉన్న లోపాలు సమస్యలకు పరిష్కారం చూపకపోగా కొత్త సమస్యలకు దారితీస్తుండడం గమనించదగ్గ విషయం. ప్రభుత్వ ప్రజాసంక్షేమ పథకాలతో ప్రజలకు గాలం వేసి కోట్లు ఖర్చుపెట్టి ఖజానా దివాలా తీసిన తెలంగాణ ప్రభుత్వానికి ధరణి సమస్య కొనితెచ్చి పెట్టుకున్నట్లు తయారైంది. నేటి ప్రజాస్వామ్య ప్రభుత్వాలు 'తోడేలును గొర్రెల మందకు కావలి పెట్టినట్లు ఉంది' అభివృద్ధిలో నెంబర్ వన్ అని గొప్పలు చెప్పే ప్రభుత్వం నవ్వులపాలు అవుతుంది. ప్రభుత్వ ముఖ్య సలహాదారులు, సాంకేతిక నిపుణులు, తలపండిన రాజకీయ వేత్తలు ముఖ్యమంత్రి చేసే సర్కస్ ఫీట్‌లు చూస్తూ చప్పట్లు కొడుతున్నారు తప్ప వారి మేధా సంపత్తి ఉపయోగించడం లేదు. నిరంకుశ పాలనకు వంతపాడడమే జరుగుతుంది. ప్రజలను పిచ్చివాళ్లను చేసి రోడ్డు మీద తిప్పుతున్నారు. ధరణి లోపాలు దళారులకు అవకాశం లభిస్తుంది. ధరణి ముఖ్య ఉద్దేశం ఏమనగా ప్రభుత్వంలో పారదర్శకత, భూమిరిజిస్ట్రేషన్‌లు మ్యుటేషన్లు ఆస్తి సంబంధిత సమాచారాన్ని ఎప్పటికప్పుడు నమోదు చేయడంతోపాటు వారసత్వ విభజనను సరళీకృతం చేయడం రిజిస్ట్రేషన్ ప్రక్రియలో లొసుగులను తొలగించడం వంటి సౌకర్యాలను ఆన్‌లైన్ ద్వారానే పొందేందుకు వీలుగా దీనిని రూపకల్పన చేశారు. ఎక్కడ ఉన్నావే కంబళి అంటే వేసిన చోటనే ఉన్నాను గొంగళి అన్నదట' అన్న రీతిగా ఉంది ధరణి మాయ. తాజాగా రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన గౌరవెల్లి ప్రాజెక్టు భూ నిర్వాసితుల అరెస్టు వివాదంలో నష్టపరిహారం కోసం వెళ్లిన కొందరు రైతుల పేరిట ఉన్న భూమి కూడా మాయం కావడం ధరణి



సమస్యలకు అద్దంపడుతుంది. మరికొన్ని సందర్భాలలో తమ భూముల్లో ఫారెస్ట్ ఆఫీసర్లు మొక్కలు నాటుతున్నారని గిరిజన రైతులు లబోదిబోమని అరచిన అరణ్యరోదనాలే అవుతున్నాయి. ఈ భూములు తమవని అడిగితే వారిపై ఫారెస్ట్ అధికారులు భౌతికదాడులకు దిగడంతోపాటు కేసులు కూడా నమోదు చేస్తుండడంతో ఏంచేయాలో దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. భూముల ధరలు ఎక్కువగా ఉండడంతో వ్యవసాయ భూమిని కొనుగోలు చేసి రియల్టర్స్ నాన్ అగ్రికల్చర్ ఫీజు చెల్లించి వెంచర్లుగా మారుతుండగా వాటిని మళ్లీ వ్యవసాయ భూములుగా మార్చుతున్నారు. దీంతో ఒకే భూమిని సాగు భూమిగా, ప్లాట్లుగా రిజిస్ట్రేషన్ చూపిస్తున్నాయి. దీంతో అధికారులు ప్రజాభూములను పట్టా భూములుగా పరిగణించి పాసుపుస్తకాలు జారీ చేస్తున్నారు. ఇంత గందరగోళంగా జరుగుతున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. సమస్యను గుర్తించినప్పటికీ ధరణి పోర్టల్‌లో ఎలాంటి ఆప్షన్ లేని కారణంగా సమస్య పరిష్కారం కావడం లేదు. రెవెన్యూ సదస్సులు నిర్వహించినా కూడా ఫలితం లేకుండాపోయి విమర్శలకు గురవుతుంది. త్రిశంకుస్వర్గంగా మారిన ధరణి చిక్కుముడిని ఎలాతీస్తారు అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతను ప్రభుత్వం సర్వీసెస్ అనే ప్రైవేట్ కంపెనీకి అప్పగించేది అత్యంత కీలకమైన భూ సంబంధిత సమస్యల పరిష్కారం బాధ్యత ప్రైవేట్ కంపెనీకి అప్పచెప్పడం రెవెన్యూ చట్టానికి విరుద్ధమని దానికి బదులు రెవెన్యూ చట్టాలన్నింటిని ఒకే గొడుగు కిందికి తీసుకొని వస్తే అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. దీని విషయమై ఎవరికి స్పష్టత లేకపోవడం గమనార్హం. ప్రభుత్వ యంత్రాంగంలో తలలుపండిన వారు ముఖ్యసలహాదారులు సాంకేతిక నిపుణులు ప్రభుత్వానికి సలహాలు ఇస్తున్నారా? ఇచ్చిన వారి అభిప్రాయాన్ని బుట్టదాఖలు చేసి నియంతృత్వ ధోరణి అవలంబిస్తున్నారా అన్నది అర్థం కాకుండా ఉంది. ఎన్నో సంస్కరణలు చేసి బంగారు తెలంగాణ వైపు అడుగులు వేస్తున్న తెలంగాణ ప్రభుత్వం ధరణి దగ్గర ఆగిపోవడం బాధాకరమైన విషయం. రాజకీయాలు పక్కకు పెట్టి ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసి భూమి సమస్యలు వెంటనే పరిష్కారం చేస్తుందని ఆశిద్దాం. ●

# కృష్ణా ఆనకట్ట విషాదానికి డెబ్బైయేళ్లు



కనుకుల యాదగిరిరెడ్డి

అది 1952 సెప్టెంబర్ మాసం అప్పటికే కృష్ణానది పై ఆనకట్టకట్టి 98సంవత్సరాలు. ఆ మాసంలో 7,8,9 తేదీలలో భారీ వర్షాల్లో కృష్ణా దాని ఉపనదులు తుంగభద్ర, మున్నేరు, మూసీ ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. అప్పటికి ఈ కృష్ణా ఆనకట్టపై ప్రాంతాలలో శ్రీశైలండ్యామ్, సాగర్, పులిచింతల ఏవి లేవు. కర్ణాటక ప్రాంతంలో తుంగభద్ర డ్యామ్ నిర్మాణం జరుగుతోంది. దానికి చీఫ్ ఆర్కిటెక్ట్‌గా పనిచేస్తున్న ప్రసిద్ధ ఇంజినీర్ వేపా కృష్ణమూర్తి గారు సూపరిడెంటెండ్ ఇంజినీర్‌గా అదే సంవత్సరం విజయవాడకి బదలీ అయివచ్చారు. ఆయనతోపాటు జూనియర్ ఇంజినీర్ జోసఫ్ కలిసి కృష్ణా ఆనకట్టని కాపాడుకోవాలని నిశ్చయించారు. దానిలో భాగంగా సెప్టెంబర్ 9న ఆనకట్టకి పడిన గండిని పూడ్చాలని ఆయనతోపాటు మరో ఇద్దరు ఇంజినీర్స్, ఆరుగురు కార్మికులు కలిసిఎంతో ప్రయత్నించారు. కాని వరద ఉధృతి మరింత వేగమై వారి పడవ కొట్టుకొనిపోయి మొత్తం తొమ్మిది మంది వృత్తిధర్మంలో దుర్మరణం పాలైనారు. వారందరు కూడా 45 సంవత్సరాల వయస్సులోపు ఉన్న ఆదర్శవంత యువఉద్యోగులే. ఆనాడు గోదావరి నదిపై ధవళేశ్వరం ఆనకట్ట నిర్మించిన సర్ ఆర్థర్‌కాటన్ దొర శిష్యుడే సర్ ఛార్లెస్ అలెగ్జాండర్ ఓర్ పర్యవేక్షణలో 1852లో కృష్ణా ఆనకట్ట నిర్మాణం మొదలై 1854లో పూర్తయింది. ఆనాడు 10 ప్రధాన కాలువల ద్వారా 5లక్షల ఎకరాలకు సాగునీరు అనేక పట్టణాలు, గ్రామాలకి తాగునీరు అందేలా నిర్మించారు. దీనిని చూసిన అనంతరం సర్ ఆర్థర్ కాటన్‌దొర ఈ చారిత్రాత్మకమైన కృష్ణా ఆనకట్ట వందసంవత్సరాలు నిలబడి కరవుని దూరం చేస్తుందిఅని ఆయన అన్నట్టుగానే 98 సంవత్సరాలు విజయవంతంగా సేవలు అందించింది. చివరకు 1952 సెప్టెంబర్ 9న కృష్ణ ఆనకట్ట అతిభారీ వరదలకి కొట్టుకుపోయింది. మద్రాస్ రాష్ట్రంలో ఉన్నప్పుడే ఈ కృష్ణ ఆనకట్ట వరదలకి కొట్టుకుపోయింది. దీనిస్థానంలో నూతన బ్యారేజీకి ప్రయత్నాలు జరిగినా కూడా అంతబలం సరిపోలేదు. కారణం ఆనాటి మద్రాస్ రాష్ట్ర ముఖ్యమంత్రి సి.రాజగోపాల చారి (రాజాజీ) ఆయన మంత్రివర్గంలో మన ఆంధ్రప్రాంత మంత్రులు నలుగురు మాత్రమే. పైగా ఆరోజుల్లో ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఏర్పాటుకి ఉద్యమాలు జరుగుతున్నాయి. పొట్టి శ్రీరాములుగా ఈ సమస్యలన్నీ గమనించి మద్రాస్‌నగరంలోనే బులుసు సాంబమూర్తి గృహంలో ఆమరణ నిరాహార దీక్షని 1952 అక్టోబర్ 19 ప్రారంభించారు. నెలరోజులు దాటినా కూడా అటురాష్ట్రంలో ఇటు కేంద్ర ప్రభుత్వంలో చలనం లేదు. పొట్టి శ్రీరాములు గారు తన ఆమరణ నిరాహారదీక్షని కొనసాగించాలనే దృఢనిశ్చయంతో ఉండి చివరికి 56 రోజుల అనంతరం డిసెంబర్ 16న ఆ మహానుభావుడు అమరుడైనాడు. దీనితో అప్పటి ప్రధానమంత్రి జవహర్‌లాల్‌నెహ్రూ



ఆశ్చర్యానికి, బాధకిలోనై డిసెంబర్ 19న కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రకటించారు. ఆ కమిటీ విస్తృతంగా పర్యటించి చర్చలు జరిపిన అనంతరం తొమ్మిది నెలలకి ఆ కమిటీ సిఫార్సు మేరకు 1953 సెప్టెంబర్‌లో పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం పొంది అక్టోబర్ 1, 1953లో ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం ఏర్పాటైంది. కర్నూలు రాజధానిగా చేసుకొని టంగుటూరి ప్రకాశం పంతులు ముఖ్యమంత్రిగా వేగవంతగా సమర్థవంతంగా పరిపాలన మొదలు పెట్టారు. ఆలస్యం చేయకుండా నూతన బ్యారేజ్ నిర్మాణ సహకారానికి నవంబర్ నెలలోనే అప్పటి రాజకీయ ఉద్దండులు బెజవాడ గోపాల్‌రెడ్డి (ఆంధ్రా ఠాగూర్)గా ప్రసిద్ధి తన్నేటి విశ్వనాథం (ఈయన ఆ తర్వాత కాలంలో (విశాఖ ఉక్కు ఆంధ్రులహక్కు) నినాద కర్త కూడా. వావిలాల గోపాలకృష్ణయ్య, తరిమెల నాగిరెడ్డి లాంటి వారిని ప్రధానినెహ్రూ దగ్గరికి పంపారు. వీరు వెళ్లినప్పుడు కేంద్ర ప్రభుత్వం నాగార్జున సాగర్ డ్యామ్ నిర్మాణానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. మరల ఈ నూతన బ్యారేజీ నిర్మాణం ఖర్చు ఎందుకు అని ప్రశ్నించారు. అప్పుడు వీరంతా కృష్ణానది నీటి లభ్యత, గత వంద సంవత్సరాలుగా రెండు జిల్లాలకి వ్యవసాయ సాగు, ఆయకట్టు స్థిరీకరణ, పారిశ్రామిక అవసరాలు దృష్టిలో పెట్టుకుని నూతన బ్యారేజీ అత్యంత అవసరం అని విశదీకరించి, ఒప్పించి, నిధులు మంజూరు చేయించుకున్నారు. మూడు నెలల అనంతరం 1954 ఫిబ్రవరి 13న నూతన బ్యారేజీ నిర్మాణానికి ప్రకాశం పంతులు శంఖుస్థాపన చేశారు. రాజకీయ కమ్ములాటల కారణంగా అవిశ్వాస తీర్మానంతో ప్రకాశం పంతులు ప్రభుత్వం 1954 డిసెంబర్‌లో పడిపోయింది. 1955లో ఆంధ్రరాష్ట్రంలో ఎన్నికలు వచ్చాయి. మొత్తం 167అసెంబ్లీ స్థానాలకి 119 స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుచుకొంది. డాక్టర్ బెజవాడ గోపాల్‌రెడ్డి 1955 మార్చినెలలో ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆయన 11 భాషలలో నిష్ణాతుడు, రవీంద్రనాథ్ ఠాగూర్ ఏర్పాటు చేసిన శాంతినికేతన్‌లో విద్యని అభ్యసించిన విద్యావేత్త. ఆయన మరింత వేగవంతంగా నూతన బ్యారేజ్ నిర్మాణానికి సహకరించారు. అంతేగాక, మద్యపాన నిషేధాన్ని కఠినంగా అమలుపరిచారు. ఇక ఈ సమయంలో విశాలాంధ్ర ఉద్యమం తారాస్థాయికి చేరింది. హైదరాబాద్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న బూర్గుల రామకృష్ణారావు కూడా తెలుగుమాట్లాడే వారంతా ఒకే రాష్ట్రంగా ఉంటే బాగుంటుంది. కేంద్రంతో కూడా బలంగా మన వాదనలు వినిపించవచ్చు అని అభిప్రాయపడ్డారు. చివరికి 1956 నవంబర్ 1న హైదరాబాద్ రాజధానిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. మొదటి ముఖ్యమంత్రిగా నీలం సంజీవరెడ్డి కొనసాగారు. ఒంగోలు శాసన సభ్యులుగా ఉన్న ప్రకాశంపంతులు గారు నియోజకవర్గంలో 80 సంవత్సరాల వయస్సులలో కూడా పర్యటిస్తూ వడదెబ్బకి గురై 1957 మే నెల20న ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌లో 18 రోజులపాటు చికిత్స తీసుకొన్నప్పటికీ ఆంధ్రకేసరి కన్నుమూశారు. అదే సంవత్సరం డిసెంబర్24న నూతన బ్యారేజ్ నీలం సంజీవరెడ్డి చేతుల మీదుగా ప్రారంభమైంది. ప్రకాశం పంతులు కృషిని ఆయన సేవలని గుర్తించి 'ప్రకాశం బ్యారేజీ' పేరుపెట్టారు. నేటి ఈ బ్యారేజ్ 13లక్షల ఎకరాలకి సాగునీరు, రెండు నగరాలకు అనేక పట్టణాలకు తాగునీరు, పరిశ్రమలలోకి విద్యుత్ కేంద్రాలకి నీటిని అందిస్తుంది. అంతేకాదు 1985, 86 ప్రాంతంలో వేసవి కాలంలో హైదరాబాద్ రాజధానికి సైతం రైళ్ల ద్వారా మంచి నీటిని సరఫరా జరిగిన విషయం మరువరాదు. ●

సాహిత్య ... (గత వారం రోజుల పై ...)
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
fb.com/vaartha
9-9-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 220, పేజీలు : 10+4 వెల : 6.50
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

# రాచరిక బాట నుంచి 'కర్తవ్యపథ్'లోకి


న్యూఢిల్లీలో నేతాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ప్రధాని మోడీ

**ఆధునీకరించిన కొత్త మార్గాన్ని ప్రారంభించిన ప్రధాని మోడీ**

**28 అడుగుల నేతాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ప్రధాని**

**నేతాజీ సిద్ధాంతాలతోనే ఎనిమిదేళ్లలో అనేక కీలక నిర్ణయాలు: పిఎం**

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** వలసవాదుల పాలనకు, రాజరిక వ్యవస్థనుపోలిన తీరుతెన్నులు రాజ్‌పథ్ వంటివి ఈరోజుతో ముగిసిపోయాయయని, ప్రజలకు సేవలందించే కర్తవ్యాన్ని నిర్దేశించే కర్తవ్యపథ్ నేడు ప్రారంభం అయిందనిప్రధానిమోడీ పేర్కొన్నారు. రాష్ట్రపతి భవన్‌నుంచి ఇండియాగేట్‌వరకూ నిర్మించి ఆధునీకరించిన కొత్త మార్గానికి కర్తవ్యపథ్‌గా నామకరనంచేసిన సంగతి తెలిసిందే. ఈ మార్గాన్ని ప్రారంభించిన తర్వాత మోడీ మాట్లాడుతూ ఇదొక కొత్త స్ఫూర్తిని రగిలించిందని, వలస వాదులపాలనకు, రాజరిక వ్యవస్థనుసూచించే రాజ్‌పథ్ పదాలు నేటితో చరిత్రలోముగిసిపోయాయని అన్నారు. కర్తవ్యపథ్ అంటేనే ప్రజలదే యాజామన్యం అని ప్రజల సాధికారతకు నిదర్శ నంగా ఈ మార్గ్ సూచిస్తుందని అన్నారు. గురువారం ఈ ప్రారంభోత్సవం ఒక చరిత్రాత్మక ≫6



# కుండపోత

గురువారం హైదరాబాద్‌లో కురిసిన భారీ వర్షానికి చెరువును తలపిస్తున్న రహదారులు

## వరుసగా కురిసిన భారీ వర్షంతో హైదరాబాద్ అస్తవ్యస్తం

### నగరంలో పలు చోట్ల ఎడతెరిపిలేని వాన

### 20 డిజాస్టర్ బృందాలను రంగంలోకి దింపిన జిహెచ్ఎంసి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు8:** హైదరాబాద్‌లో మళ్లీ వర్షాలు పడ్డాయి, గురువారం మధ్యాహ్నం అకస్మాత్తుగా మొదలైన వాన రాత్రిపొద్దుపోయే రెండు,మూడు దఫాలుగా వరకు దంచికొట్టింది. మొత్తంగా హైదరాబాద్ సిటీ మొత్తం తడిసి ముద్దయింది. అల్వాల్, బోరబండ, యూసఫ్‌గూడ, మైత్రీవనం,నిజాంపేట,కూకట్‌పల్లి, బోయినపల్లి,మారేడుపల్లి,బేగంపేట, చిలకలగూడ ఇలా చాలాప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం మొదలైన వాన, మళ్లీ సాయంత్రం, తర్వాత రాత్రి వరకూ భారీ వర్షం పడింది. ఉరుములు,మెరుపులతో వాన దంచికొట్టింది. హైదరాబాద్‌కు సెప్టెంబర్ గండం ఉందా? అన్నట్లుగా పరిస్థితి ఏర్పడింది. గతంలో ఇదేసెప్టెంబర్ నెలలో హైదరాబాద్‌లో భారీ వర్షాలు పడి నగరమంతా అతలాకుతలమైంది. ఇళ్లలోకి రావడాలు,ఇళ్లు కూలిపోవడాల వంటివి చోటు ≫9

# నేను ఎవరినీ... లెక్కచేయను


గురువారం మీడియాతో గవర్నర్ తమిళిసై

### నాపై ఇంత నిర్లక్ష్యమా?

ప్రభుత్వం అడుగడుగునా నన్ను ఇబ్బంది పెడుతోంది..

ప్రొటోకాల్ పాటించరా?

**మహిళా గవర్నర్‌కు ఇచ్చే మర్యాద ఇదేనా?**

**రాజ్‌భవన్ అంటరాని స్థలమా?**

**సర్కార్ తీరుపై తమిళిసై సంచలన వ్యాఖ్యలు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు8:** రాష్ట్ర గవర్నర్ తమిళిసై సైందరరాజన్, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మధ్య యుద్ధం ఇంకా కొనసాగుతూనే ఉంది. తెలంగాణ గవర్నర్‌గా తమిళిసై నేటితో మూడేళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా రాజ్‌భవన్‌లో గురువారం ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ తీరుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. 'నాకు గౌరవం ఇవ్వకపోతే ఎవ్వరినీ లెక్క చేయను' అని పేర్కొన్నారు. ఈ మూడేళ్లలో మహిళా గవర్నర్‌ను వివక్షకు గురి చేశారన్నారు. ప్రజల దగ్గరికి వెళ్లాలనుకున్న ప్రతిసారీ ఏదో ఒక ఇబ్బంది ఎదురైందని ఆమె ఆరోపించారు.' నేను ఎవరికీ తక్కువ కాదన్న ఆలోచనలో భాగంగా మంచి చేసేందుకు ముందుకు వెళ్తాను' అని స్పష్టం చేశారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా రాజ్‌భవన్ మొదటిసారి ప్రజాభవన్ అయిందన్నారు. తెలంగాణ ప్రజలకు మంచి చేసే క్రమంలో అనేక ఇబ్బందులు ఎదురుకోవాల్సి వచ్చిందని గవర్నర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ వ్యవహార తీరుపైనా తమిళిసై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వైఫల్యాలను ఏకరువు పెట్టారు. ప్రభుత్వం అనేకమార్లు ఇబ్బందులకు గురిచేసినట్లు చెప్పారు. గవర్నర్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వ కనీస ప్రోటోకాల్ పాటించడం లేదన్నారు. అయినా తాను భయపడేది లేదన్నారు. ఇదంతా ఎవరి కోసం చేస్తున్నారని ప్రశ్నించారు. తనతో రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏంటన్నారు. మహిళా గవర్నర్‌గా తనను చాలా తక్కువ అంచనా వేశారని, ఒక మహిళగా పురుషుల కంటే ఎక్కువగా కష్టపడి పని చేయగలనని చెప్పారు. సమక్క సారలమ్మ జాతర సందర్భంగా ప్రభుత్వాన్ని హెలికాప్టర్ అడిగితే ఇవ్వలేదన్నారు. చివరి క్షణం వరకు రాష్ట్ర ప్రభుత్వం తనకు ఎలాంటి ఏర్పాట్లు చేయలేదని, అయినా రోడ్డు మార్గంలో ప్రయాణం చేసి ≫9



## బ్రిటన్ క్వీన్ ఎలిజబెత్ ఇకలేరు

### అనారోగ్యంతో స్కాట్‌లాండ్‌లో కన్నుమూత

**70 యేళ్లుగా రాణివహోదాలో ఎలిజబెత్**

**ఆమె హయాంలో 15 మంది ప్రధానులు**

**లండన్, సెప్టెంబరు 8:** సుదీర్ఘకాలం పాటు బ్రిటన్ రాజరిక వ్యవస్థలో మహారాణిలా వెలిగిన రెండవ ఎలిజబెత్‌రాణి గురువారం పరమపదించారు. సుమారు 70 ఏళ్లపాటు క్వీన్ ఎలిజబెత్2గా కొనసాగిన ఆమె గత ఏడాది కాలంగా వయోభారంతో ఎదురవుతున్న ఆరోగ్యసమస్యలతో సత మతం అవుతున్నారు. అధికారికంగా కార్యక్రమాలకు అతిత క్కువగామాత్రమే పాల్గొంటూ వైద్యుల సూచనలు, పర్యవేక్షణలమేరకు కొనసాగుతున్నారు. నిరంతరం ఆమె వైద్యులపర్యవేక్షణలో స్కాట్లాండ్‌లోని బాల్మోరల్ క్యాజిల్‌లోనే ఉంటున్నారు. బ్రిటన్ చక్రవర్తిగా రాజ్యమేలిన క్వీన్ ఎలిజబెత్ వయసు మరణించేనాటికి 96 ఏళ్లు. సుదీర్ఘకాలం పాటు అస్వస్థతతో పోరాడిన ఆమె గురువారం తుదిశ్వాస విడిచారని బకింగ్‌హామ్ ప్యాలస్ ≫9


గురువారం హైదరాబాద్‌లోని హుస్సేన్‌సాగర్‌లో గణేశ నిమజ్జన దృశ్యం

## గణేశ నిమజ్జనానికి అంతారెడీ

**రాష్ట్ర వ్యాప్తంగా భారీ పోలీసు బందోబస్తు**

**నేటి మధ్యాహ్నంలోగా 'సాగర్'తీరానికి ఖైరతాబాద్ గణనాథుడు**

**హుస్సేన్‌సాగర్ చుట్టూ 22 క్రేన్లు**

**12వేల మందితో భద్రతా ఏర్పాట్లు**

**డ్రోన్‌లతో విహంగ వీక్షణం..**

**కమాండ్‌కంట్రోల్‌కు అనుసంధానం**

**హైదరాబాద్, సెప్టెంబరు 8 ,ప్రభావతార్త:** రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం జరిగేగణేష్ నిమజ్జనానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.ఎక్క డిక్కడే విగ్రహాల నిమజ్జనం జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా హైదరాబాద్‌లో జరిగే గణేష్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. హుస్సేన్ సాగర్ చుట్టూ నిమజ్జనానికి 22 క్రేన్‌లను ఏర్పాటు చేశారు. అలాగే 20జెసిబిలను అందుబాటులో ≫6

## నీట్ జాతీయస్థాయిలో తెలుగు విద్యార్థులు

**5వ ర్యాంక్ సాధించిన తెలంగాణ విద్యార్థి సిద్ధార్థ రావు**

**12వ ర్యాంక్ సాధించిన ఏపి విద్యార్థిని దుర్గా సాయికీర్తి తేజ**

**టాప్-50లో 8 మంది తెలుగు విద్యార్థులు**

**715 మార్కులతో మొదటి ర్యాంక్ సాధించిన రాజస్థాన్‌కు చెందిన తనిష్క**


మొదటి ర్యాంకు సాధించిన తనిష్క

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** దేశంలోని ప్రభుత్వ, ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో ప్రవేశాల కోసం జాతీయస్థాయిలో నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్) -2022 ఫలితాల్లో తెలుగు విద్యార్థులు తమ సత్తా చాటారు. తెలంగాణకు చెందిన ఎర్రబెల్లి సిద్ధార్థ్ రావు 715 మార్కులతో ఆలిండియా 5వ ర్యాంక్‌ను సాధించాడు. 710 మార్కులతో ఏపీకి చెందిన దుర్గా సాయికీర్తి తేజ 12వ ర్యాంక్‌ను, 706 మార్కులతో నూని వెంకట సాయి వైష్ణవి 15వ ర్యాక్‌ను, 705 మార్కులతో గుల్లా హర్షవర్ధన్‌నాయుడు25వ ర్యాంక్‌ను సాధించారు. 715 మార్కులతో రాజస్థాన్‌కు చెందిన విద్యార్థిని తనిష్క ఆలిండియా మొదటి ర్యాంక్‌ను సొంతం చేసుకుంది. ఢిల్లీకి చెందిన వత్సా బాత్రా 715 మార్కులతో 2వ ర్యాంక్‌ను, 715 మార్కులతో కర్ణాటకకు చెందిన హృశికేశ్ నాగభూషణ్ 3వ ర్యాంక్‌ను, 715 మార్కుతో ≫6


గురువారం హైదరాబాద్‌లో లారీ ఢీకొట్టడంతో నుజ్జయిన ఆటో

## బడి పిల్లల ఆటోను ఢీకొన్న లారీ


**ఇద్దరు విద్యార్థులు దుర్మరణం**

**మరో బాలుని పరిస్థితి విషమం**

**ముగ్గురికి తీవ్ర గాయాలు**

**డ్రైవర్ పరార్.. హైదరాబాద్‌లో దారుణం**

**హైదరాబాద్ (కుషాయిగూడ), సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** లారీ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా స్కూలు పిల్లల ఆటోను ఢీకొట్టడంతో ఇద్దరు విద్యార్థులు అక్కడికక్కడే ఘోర మరణం చెందగా, మరో విద్యార్థిని పరిస్థితి విషమం కాగా మరో ముగ్గురు క్షతగాత్రులై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హృదయ విధారకమైన సంఘటన కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చర్లపల్లి సిల్వర్ హోక్ అపార్ట్మెంట్, సిల్వర్ హోక్ విల్లాస్, చిన్న చర్లపల్లి ప్రాంతానికి చెందిన ఆరుగురు విద్యార్థులు ఈసీఐఎల్ చౌరస్తాలోని శ్రీ చైతన్య, నారాయణ, రవీంద్ర భారతి పాఠశాలలో చదువుతున్నారు. గురువారం సాయంత్రం పాఠశాల ముగియగానే ఆటోలో ≫6



**కరోనా సమాచారం**

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 65.10 కోట్లు

మరణాలు-61.22 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 6,381

మరణాలు - 19

రాష్ట్రంలో కొత్తగా **130 కేసులు**

మృతులు జీరో

6లో

# ఫస్ట్‌డే 13 కి.మీ


గురువారం కన్యాకుమారిలో పాదయాత్ర చేస్తున్న రాహుల్

**కన్యాకుమారి నుంచి మొదలు పెట్టిన రాహుల్**

గతంలో మహాత్మా గాంధీ వెళ్లిన స్కూలు సందర్శన

మూడు సామాజిక విభాగాలతో ముఖాముఖి చర్చలు

ప్రతిరోజూ ఇదేవిధానం కొనసాగిస్తామని కాంగ్రెస్ హైకమాండ్ వెల్లడి

**కన్యాకుమారి, సెప్టెంబరు 8:** నిరుద్యోగ సమస్య పెరిగిపోవడం, ధరల పెరుగుదల, మతవిద్వేషాలను రగలిస్తున్నదంటూ ప్రస్తుత ఎన్‌డిఎప్రభుత్వం తీరుతెన్నులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు ప్రారంభించిన భారత్‌జోడో యాత్ర గురువారం కన్యాకుమారి బీచ్‌నుంచి ప్రారంభం అయింది. కన్యాకుమరిలోని వివేకానంద విగ్రహంసమీపంలోనే కన్యాకుమారి బీచ్‌నుంచి జాతీయ పతాకం ఎగురవేసిన అనంతర ంభారత్ యాత్రీకులతో ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ లాంఛనంగా ఈ యాత్రనుప్రారంభించారు. వచ్చే ఐదునెలలపాటు గాంధీ ఆయనకు తోడుగాఉన్న 118మంది భారత్ యాత్రీకులు భారత్‌జోడో యాత్రలో పాల్గొని ముందుకు కదులుతారు.ప్రధాన అజెండాగా ≫6



## సిపిఐ తెలంగాణ కార్యదర్శిగా కూనంనేని

**పార్టీ మహాసభలో నెగ్గిన వైనం**

**ప్రజా సమస్యలపై పోరాటం**

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా కూనంనేని సాంబశివరావు ఎన్నికయ్యారు. ఈ నెల 4 నుంచి 7 వరకు రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలో బుధవారం కొత్త రాష్ట్రసమితిని, కొత్త కార్యదర్శిని ఎన్నుకున్నారు. గత రెండు దఫాలుగా రాష్ట్ర కార్యదర్శిగా చాడ వెంకట్‌రెడ్డి కొనసాగిన విషయం తెలిసిందే. అయితే బుధవారం జరిగిన ≫6



గురువారం న్యూఢిల్లీలో ఆధునీకరించిన కొత్త కర్తవ్యపథ్‌లో ప్రధాని మోడీ

# రాచరిక బాట నుంచి 'కర్తవ్యపథ్'లోకి

≫ సంఘటన అని ప్రధాని పేర్కొన్నారు. భారతీయ వారసత్వానికి నేతాజీ సుభాష్‌చంద్రబోస్ గర్వకారణమని స్వాతంత్ర్యం వచ్చినతర్వాత దేశం మొత్తం నేతాజీ సూచించిన మార్గంలోనే వెళుతోందని, అందువల్లనే ఉన్నతశిఖరాలకు చేరుతున్నదని అన్నారు. దేశ విదివిధానాలపై సుభాష్ బాబు ముద్ర ఉందని గడచిన ఎనిమిదేళ్లలో నేతాజీ సూచించిన సిద్ధాంతాలపరిధిలోనే అనేక నిర్ణయాలను తీసుకోగలిగామని ప్రధాని పేర్కొన్నారు. కర్తవ్యపథ్‌ను ప్రారంభించిన తర్వాత ప్రధానిమోడీ 28 అడుగుల ఎత్తయిన నేతాజీ సుభాష్‌చంద్రబోస్ గ్రానైట్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. రూ.13,450 కోట్ల విలువైన సెంట్రల్ విస్టాప్రాజెక్టులో భాగంగానే ఈ కర్తవ్యపథ్, నేతాజీ సుభాష్‌చంద్రబోస్ విగ్రహం ఏర్పాటు అని ఆయన అన్నారు. ప్రధానమంత్రికి కొత్త నివాసం, కార్యాలయాలతోపాటు ఉపరాష్ట్రపతి నివాసాలు, కార్యాలయం మంత్రిత్వశాఖలకు కొత్తభవనాలు ఏర్పాటవుతున్నాయన్నారు. ఉత్తర,దక్షిణ బ్లాక్‌లు, సచిలవాలయ భవనాలు, ఇతరత్రా విలువైన కట్టడాలను మ్యూజియంలుగా మార్చేస్తున్నారు. ప్రధానమంత్రి రెండో పంచ్‌ప్రాణ్ సూత్రాల్లోభాగంగానే ఈచర్యలు తీసుకుంటున్నారు. నవీనభారతావని అమృత్‌కాల్‌లో ఈ ఆధునీకరణ, అభివృద్ధి ప్రణాళికలు అమలవుతున్నాయని అన్నారు. ఆనాటి వసలవాదులపాలన నాటి ఆలోచనాధృక్పథంనుంచి ప్రజలను మళ్లించగలుగుతున్నామన్నారు. ఈ కొత్త మార్గంలో సైన్‌బోర్డులను కూడా ఢిల్లీ అధికారులు కర్తవ్యపథ్‌గా మార్చేసారు. రాజ్‌పథ్‌పేరును కర్తవ్యపథ్‌గా మార్చేందుకు న్యూఢిల్లీమున్సిపల్‌కార్పొరేఉషన్‌కూడా ఆమోదం తెలిపింది. షాపూర్‌జీ పల్లోంజి కంపెనీ ఈ మొత్తం మార్గ్‌ను ఆధునీకరించే కాంట్రాక్టును పొందింది. విజయ్‌చౌక్‌నుంచి ఇండియాగేట్‌వరకూ ఉన్న ఈప్రాజెక్టుకు రూ.477 కోట్లు వ్యయం అవుతోంది. ప్రజాపనులశాఖ ఈ మార్గంలో 40 మంది విక్రేతలను అనుమతిస్తోంది. ఇండియాగేట్‌వద్ద ఎనిమిది షాపులు చొప్పున రెండువైపులా ఉంటుంది. అయితే పలు రాష్ట్రాలు ఇక్కడ ఆహారస్టాల్స్ ఏర్పాటుచేసేందుకు ముందుకురావడంతో ఎంతో మేలు చేసింది. అన్ని మౌలికవసతులను ఏర్పాటుచేసిన ఈ ప్రాంతంలోనే ఇకపై అవసరమైతే గణతంత్ర దినోత్సవ పెరేడ్, ఇతర జాతీయ స్థాయి కార్యక్రమాలను ఎలాంటి అవాంతరాలు లేకుండా నిర్వహించుకునేందుకు వీలవుతుందని ప్రజాపనులశాఖ ప్రకటనవిడుదలచేసింది. ఇప్పటివరకూ ఉన్న ఈ మార్గ్‌లో ఎక్కువ సందర్శకుల రద్దీపెరిగింది. ట్రాఫిక్ కూడా రద్దీకావడంతోనే ఈమార్గ్‌ను ఆధునీకరించి విస్తరించడంతోపాటు కర్తవ్యపథ్‌గా నామకరణంచేసారు.

# ఫస్ట్‌డే 13 కి.మీ

≫ ద్రవ్యోల్బణంపెరుగుదల, నిరుద్యోగసమస్య ప్రభలిపోవడం వంటి వాటితోపాటు పాదయాత్రలో ప్రతిచోటా విభిన్న సామాజిక వర్గాలతో చర్చలుజరపడం వంటివి కీలకంగా ఉన్నాయి. స్వాతంత్ర్యం లభించిన తర్వాత కాంగ్రెస్‌పార్టీ నిర్వహించిన అతిపెద్ద యాత్రగా భారత్‌జోడో యాత్రను అభివర్ణించారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు సన్నద్ధంచేసేందుకు పార్టీకేడర్‌ను పూర్తిగా కార్యోన్ముఖులను చేయడంతోపాటు, పార్టీలో పునరుత్తేజం కల్పించేందుకు హైకమాండ్ భారత్‌జోడో యాత్రను ప్రారంభించింది. రాజకీయ యాత్రగానే చూడవద్దని, ప్రస్తుతం సమాజంలో ఎన్నో తారతమ్యాలు, వైషమ్యాలు చోటుచేసుకున్నాయని మాజీ సిఎం దిగ్విజయ్‌సింగ్ పేర్కొన్నారు. జోడో యాత్రకు ఆయన జాతీయ కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తున్నారు. రెండుదశల్లో పాదయాత్రను కొనసాగిస్తున్నామని, ఉదయం ఏడునుంచి పదిన్నర గంటలవరకూ, తిరిగి మధ్యాహ్నం 3.30 గంటలనుంచి సాయంత్రం 6.30 గంటలవరకూ కొనసాగుతుంది. రోజుకు సగటున 25 కిలోమీటర్లమేర జోడోయాత్రను కొనసాగిస్తామని దిగ్విజయ్‌సింగ్ తెలిపారు. ఛత్తీస్‌ఘర్‌సిఎం భూపేష్ భాగెల్, రాజస్థాన్ సిఎం అశోక్‌గెహ్లోత్, మాజీ ఆర్థికమంత్రి పి.చిదంబరం, ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ తదితరులు గాంధీతోపాటు మొదటిరోజు భారత్‌జోడోయాత్రలోపాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీలో సంస్థాగత ప్రక్షాళన కసరత్తులు జరుగుతున్న తరుణంలోనే ఈయాత్ర ప్రారంభించడంకూడా చర్చనీయాంశంగా మారింది. అక్టోబరు 17వ తేదీన పాదయాత్రిలకోసం బెంగళూరులో విస్తృత ఏర్పాట్లుకూడా చేసారు. ముందుగా ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో రాహుల్ జోడోయాత్రరూపంలోప్రచారానికి వస్తున్నారు. కన్యాకుమారినుంచి జోడోయాత్ర ప్రారంభం కాగానే రోడ్లకు ఇరువైపులా బారులు తీరిన ప్రజలు, పార్టీ కార్యకర్తలు వీరికి ఘనస్వాగతం పలికారు. ఇటీవలే ఆత్మహత్యచేసుకున్కన నీట్ విద్యార్థిన అనిత తండ్రి టి.షన్ముగంతో కూడా రాహుల్ మాట్లాడారు. 3గంటలపాటు పాదయాత్ర నిర్వహించిన తర్వాత సుచింద్రమ్‌లోని ఎస్ఎంఎస్ఎం ఉన్నతపాఠశాలను రాహుల్ సందర్శించారు. 1937లో ఈ పాఠశాలను మహాత్మాగాంధీతోపాటు సిరాజగోపాలాచారి కూడా సందర్శించారు. గురువారం ఉదయం 13 కిలోమీటర్ల పాదయాత్రలో రాహుల్ మూడోచోట్ల నేరుగా ముఖాముఖి చర్చలుజరిపారు. మొదట మహిళా కార్యకర్తలు, రెండోవిడత దళిత గ్రూపులు, మూడోవిడత పర్యావరణ కార్యకర్తలతో చర్చలుజరిపారు. ఇదే తీరు ప్రతిరోజు కొనసాగుతుందని కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ చీఫ్ జైరామ్‌రమేష్ తెలిపారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:08/09/22

DAY - SINGAM SERIES Dr No:151
1st Prize Rs.100000/- 723584
2nd Prize Rs.7000/- 58012
3rd Prize Rs.3500/-
16565 30008 33798 45494 46406
53740 55020 56272 74209 88391
4th Prize Rs.200/-
0484 1942 2785 4002 5258 6020 6718
8315 8606 8719
5th Prize Rs.100/-
0995 2849 4907 5410 5731 6399 6790
6997 9016 9171
6th Prize Rs.50/-
0053 1993 3050 4800 6046 7226 9143
0311 2045 3103 4965 6107 7247 9294
0444 2205 3109 4972 6265 7257 9322
0591 2244 3200 5024 6342 7503 9472
0639 2310 3345 5128 6531 7607 9486
0640 2393 3405 5280 6533 7692 9571
0661 2500 3541 5331 6549 8044 9667
0679 2507 3854 5393 6593 8558 9685
0901 2528 3948 5486 6667 8630 9764
0957 2539 4062 5556 6709 8642 9916
1171 2548 4153 5571 6845 8796
1371 2683 4467 5634 7032 8898
1419 2812 4556 5703 7117 8961
1464 2995 4591 5804 7126 9141
1926 2998 4785 5988 7132 9142

DAY - KUIL SERIES Dr No:151
1st Prize Rs.100000/- 625428
2nd Prize Rs.7000/- 00476
3rd Prize Rs.3500/-
09672 09873 32002 48395 56524
62523 76000 81191 83009 90307
4th Prize Rs.200/-
1582 1616 2734 2785 3213 3767 5543
5691 7903 9170
5th Prize Rs.100/-
1311 1715 2540 3448 4305 4374 5177
6047 8116 9649
6th Prize Rs.50/-
0019 1314 3327 5124 6767 8343 9349
0024 1585 3484 5146 6871 8372 9380
0065 1618 3492 5232 6921 8453 9541
0199 1870 3831 5333 6976 8509 9630
0212 1917 3866 5339 7217 8667 9697
0338 2128 3984 5551 7312 8709 9727
0441 2170 4040 5570 7394 8723 9785
0574 2258 4156 5603 7554 8915 9861
0680 2380 4183 5637 7569 8988 9877
0792 2404 4196 5946 7692 8997 9958
0807 2443 4271 5972 7709 9049
0879 2453 4294 6144 7766 9178
1051 2470 4608 6216 7871 9259
1053 2979 4737 6227 8090 9261
1279 3226 4760 6363 8285 9302

ROSA DEER PLATINUM THURSDAY
DrawDate on:08/09/22

DAY - ROSA SERIES Dr No:151
1st Prize Rs.100000/- 453532
2nd Prize Rs.7000/- 90933
3rd Prize Rs.3500/-
01835 12752 22877 27838 39630
47794 54248 54677 55330 90427
4th Prize Rs.200/-
0754 1395 1444 2298 2457 5900 6269
7734 8388 8680
5th Prize Rs.100/-
0032 0991 4012 5308 6147 6180 7002
7397 9450 9743
6th Prize Rs.50/-
0069 1350 2559 4371 6031 7392 9226
0259 1415 2802 4645 6170 7532 9260
0429 1430 2849 4674 6243 7606 9526
0437 1434 2881 4765 6248 7940 9581
0460 1504 3070 4856 6313 7966 9701
0584 1540 3203 4941 6392 7972 9727
0591 1639 3377 5054 6442 8195 9871
0615 1748 3708 5074 6564 8393 9878
0637 2007 3723 5120 6631 8479 9888
0657 2056 3815 5571 6639 8596 9926
0905 2137 3845 5613 6801 8747
1001 2205 4085 5820 6824 8823
1025 2272 4138 5838 6943 9064
1152 2358 4291 5886 7004 9110
1215 2471 4327 5986 7043 9206

DAY - DEER SERIES Dr No:151
1st Prize Rs.100000/- 235367
2nd Prize Rs.7000/- 20428
3rd Prize Rs.3500/-
02462 03351 06093 10983 20659
29205 37445 58047 82902 92513
4th Prize Rs.200/-
0648 1788 2256 2970 4091 4763 5887
6097 8367 9083
5th Prize Rs.100/-
0558 2198 2404 4842 5470 6010 6618
7746 8697 9747
6th Prize Rs.50/-
0087 1164 2862 4429 6201 8002 9173
0112 1227 2927 4538 6309 8010 9266
0151 1479 2982 4541 6357 8164 9302
0246 1631 3020 4551 6494 8266 9420
0263 1882 3023 4610 6506 8298 9455
0303 2054 3128 4973 6625 8377 9558
0366 2158 3350 5034 6725 8388 9574
0432 2205 3449 5081 6778 8444 9743
0554 2316 3563 5104 6926 8541 9844
0626 2398 3566 5287 7022 8590 9874
0632 2419 3589 5713 7030 8628
0691 2545 3757 5828 7070 8639
0715 2565 4024 5940 7550 8745
0784 2610 4166 5993 7603 9005
0921 2615 4259 6123 7975 9024

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:08/09/22

DAY - THANGAM SERIES Dr No:151
1st Prize Rs.100000/- 575959
2nd Prize Rs.7000/- 01642
3rd Prize Rs.3500/-
19759 24354 28169 39630 44934
59990 71193 85955 87349 98856
4th Prize Rs.200/-
1351 1442 3752 3920 4930 5413 6848
9140 9211 9577
5th Prize Rs.100/-
2937 4413 4956 6698 7083 7609 8048
8678 8981 9649
6th Prize Rs.50/-
0049 1171 3193 4271 6981 8358 9437
0069 1198 3199 4348 7046 8393 9476
0186 1314 3221 4497 7127 8437 9687
0251 1401 3329 4686 7457 8469 9710
0288 1586 3332 4734 7459 8537 9732
0382 1650 3351 4863 7559 8558 9786
0413 1965 3454 5371 7585 8634 9792
0517 2233 3660 5478 7658 8779 9881
0565 2347 3710 5934 7767 8985 9930
0698 2430 3810 6217 7956 9001 9965
0743 2705 3832 6300 7995 9037
0823 2746 3906 6325 8225 9059
0919 2780 3909 6389 8249 9121
1038 2971 4052 6424 8250 9281
1061 3039 4189 6716 8265 9346

DAY - VAIRAM SERIES Dr No:10
1st Prize Rs.50000/- 963781
2nd Prize Rs.7000/- 78937
3rd Prize Rs.3500/-
11827 22395 25555 37586 42144
54027 59735 73342 76500 96236
4th Prize Rs.200/-
0551 1233 1678 1711 1777 1944 5249
6195 6607 6998
5th Prize Rs.100/-
1280 2704 3359 4334 4930 7560 7716
7725 9393 9801
6th Prize Rs.50/-
0063 1267 2891 4562 6267 7278 9235
0144 1420 3180 4648 6372 7556 9272
0285 1471 3320 4874 6427 7710 9285
0352 1713 3335 5144 6446 8165 9418
0407 1772 3442 5313 6571 8224 9482
0528 1822 3457 5381 6602 8491 9635
0597 1914 3462 5508 6728 8524 9730
0614 2277 3609 5517 6729 8551 9771
0691 2295 3629 5528 6737 8628 9930
0734 2444 3716 5564 6822 8696 9981
0843 2504 3766 5676 7037 8702
0951 2610 3913 5752 7072 8784
1150 2667 3964 5776 7151 8907
1194 2726 4065 5996 7172 9076
1220 2791 4421 6131 7220 9147

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:08/09/22

DAY - NALLANERAM SERIES Dr No:151
1st Prize Rs.50000/- 975529
2nd Prize Rs.7000/- 89504
3rd Prize Rs.3500/-
15135 22868 30959 40478 41535
57935 64299 95491 96201 97354
4th Prize Rs.200/-
0208 0776 1246 2443 4019 4227 5775
7430 8614 9814
5th Prize Rs.100/-
4260 4495 5470 6795 6939 8553 8832
9359 9745 9919
6th Prize Rs.50/-
0001 0779 3169 4998 6691 8165 9026
0016 1035 3218 5197 6716 8168 9054
0021 1067 3229 5289 6726 8273 9240
0091 1149 3690 5466 6885 8328 9243
0215 1360 3882 5679 6951 8365 9403
0238 1531 4000 5694 7200 8447 9429
0261 1591 4066 5846 7250 8492 9702
0407 1805 4189 5873 7483 8541 9754
0425 2232 4225 5915 7512 8573 9879
0479 2245 4306 6023 7657 8687 9916
0506 2524 4323 6025 7665 8813
0540 2844 4554 6032 7889 8916
0562 2853 4655 6034 7892 8953
0696 2988 4809 6198 7956 8972
0777 3130 4981 6253 7998 8993

DAY - MANI SERIES Dr No:10
1st Prize Rs.50000/- 733336
2nd Prize Rs.7000/- 64925
3rd Prize Rs.3500/-
15308 17966 23168 30039 37906
47183 54386 54435 69652 73197
4th Prize Rs.200/-
1022 3335 3717 4306 4928 6165 6263
7275 7517 7937
5th Prize Rs.100/-
0800 0945 1138 1612 3577 3925 6326
7128 7653 7846
6th Prize Rs.50/-
0077 0971 3063 5055 6638 7962 9417
0147 1234 3159 5246 6784 8175 9468
0200 1247 3163 5318 6925 8204 9584
0218 1292 3175 5396 6936 8261 9629
0380 1330 3409 5709 7051 8331 9742
0420 1344 3499 5728 7112 8502 9795
0430 1547 3592 5759 7329 8539 9894
0520 1733 3773 5806 7352 8612 9920
0606 1990 4080 5919 7374 8758 9961
0675 2137 4101 6129 7448 8775 9970
0678 2204 4183 6229 7528 8780
0698 2274 4267 6264 7650 8916
0791 2295 4268 6304 7836 9075
0885 2377 4377 6558 7838 9092
0915 2627 4717 6599 7852 9332

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:08/09/22

DAY - KUMARAN SERIES Dr No:151
1st Prize Rs.50000/- 725753
2nd Prize Rs.7000/- 34296
3rd Prize Rs.3500/-
02213 03921 09635 49739 73814
76258 81372 88444 93096 96719
4th Prize Rs.200/-
2267 2384 2969 3781 4414 5977 7648
7898 8814 9665
5th Prize Rs.100/-
0559 1220 1900 2318 3427 4136 4298
4346 8111 8854
6th Prize Rs.50/-
0008 1663 2901 4157 6184 7925 8840
0088 1741 2985 4232 6411 8112 8945
0309 1766 3011 4259 6698 8133 8972
0408 1867 3064 4286 6714 8220 9029
0513 2194 3085 4308 6757 8255 9061
0663 2240 3090 4342 6798 8290 9270
0852 2304 3135 4380 6945 8448 9362
0887 2373 3375 4410 7063 8476 9414
1190 2601 3409 4603 7258 8513 9552
1213 2624 3410 4758 7476 8542 9971
1245 2668 3452 4975 7480 8550
1246 2749 3617 4991 7551 8557
1251 2780 3625 5488 7690 8626
1266 2817 3851 5710 7781 8632
1551 2856 4096 6005 7816 8691

DAY - VISHNU SERIES Dr No:151
1st Prize Rs.50000/- 138562
2nd Prize Rs.7000/- 46824
3rd Prize Rs.3500/-
11175 13788 22048 46807 46839
52394 61362 71091 77241 85199
4th Prize Rs.200/-
3745 5954 6244 6593 6873 7482 7543
7885 9258 9460
5th Prize Rs.100/-
0645 4056 7017 7274 7308 8371 8934
9237 9292 9996
6th Prize Rs.50/-
0027 1302 2997 4397 6506 8201 9457
0037 1521 3028 4455 6706 8210 9467
0058 1978 3070 4533 6780 8217 9617
0061 2007 3302 4794 6793 8263 9686
0078 2035 3334 5044 6954 8293 9731
0163 2149 3389 5045 7085 8459 9766
0165 2198 3487 5160 7230 8500 9832
0262 2270 3535 5198 7411 8518 9934
0464 2385 3792 5332 7440 8768 9940
0598 2477 3918 5356 7802 8824 9941
0921 2578 3939 5679 7810 8850
1007 2700 3970 5841 7839 8943
1080 2750 4031 6210 7991 9134
1142 2774 4120 6483 8035 9248
1256 2969 4363 6497 8045 9327

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:08/09/22

SWARNALAXMI SERIES Dr No:151
1st Prize Rs.50000/- 237480
2nd Prize Rs.7000/- 83602
3rd Prize Rs.3500/-
15624 26745 37929 48871 59162
59637 61537 72821 83929 94306
4th Prize Rs.200/-
3274 4275 5052 5674 5892 6854 7097
8617 9096 9721
5th Prize Rs.100/-
2245 3542 3627 3981 5316 5433 5558
7871 8603 9869
6th Prize Rs.50/-
0028 1966 3578 5070 5756 7944 9166
0073 1999 3712 5143 5931 8034 9184
0213 2085 3924 5147 5938 8141 9213
0391 2160 3943 5164 5940 8211 9238
0752 2186 4111 5248 6001 8242 9269
0930 2344 4443 5386 6141 8416 9274
1033 2407 4484 5387 6214 8463 9415
1161 2600 4620 5415 6483 8534 9484
1178 2740 4702 5570 6505 8791 9758
1337 2770 4733 5583 7074 8828 9863
1375 3078 4772 5617 7403 8867
1396 3132 4790 5625 7538 8883
1438 3218 4824 5688 7866 8921
1627 3289 4847 5730 7886 9004
1708 3457 4876 5734 7926 9010

DAY - LION SERIES Dr No:10
1st Prize Rs.50000/- 558248
2nd Prize Rs.7000/- 69810
3rd Prize Rs.3500/-
14889 25722 36500 47530 58441
69360 71332 71823 82250 93128
4th Prize Rs.200/-
0150 0184 0588 0739 1117 1252 1614
4933 8483 9700
5th Prize Rs.100/-
1877 1960 2290 2299 2711 3818 4596
4826 6697 8372
6th Prize Rs.50/-
0014 1231 2585 3730 5253 6965 8986
0040 1313 2694 3775 5266 7016 9026
0158 1362 2757 3963 5276 7186 9076
0160 1509 2879 4237 5689 7211 9396
0201 1521 2975 4263 5697 7313 9506
0311 1535 3065 4400 5752 7818 9601
0470 1629 3290 4561 5981 7978 9669
0504 1733 3394 4668 5991 8043 9934
0676 1783 3396 4703 6072 8261 9966
0892 1874 3411 4846 6245 8480 9967
1023 1976 3522 4908 6257 8612
1071 2129 3526 5025 6488 8617
1087 2346 3585 5052 6684 8773
1143 2382 3667 5066 6732 8839
1163 2576 3677 5195 6780 8850

# గణేశ నిమజ్జనానికి అంతా రెడీ

≫ ఉంచి నట్లు అధికారులు తెలిపారు. సాగర్ పరిసర ప్రాంతాల్లో 12వేల మంది పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే శోభయాత్ర మార్గంలో అత్యవసర సహాయ కేంద్రాలు.. వైద్యశిభిరాలు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. శోభాయాత్ర సందర్భంగా పాతబస్తీలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. దాదాపు 2500మందితో భద్రత కల్పించనున్నారు. షాలిబండా, అలియాబాద్, లాల్‌దర్వాజా, ఫలక్‌నుమా, నాగుల్ చింత, చంద్రా యణగుట్ట, హుస్సేనీ అలం లాంటి సున్నితమైన ప్రాంతా ల్లో అదనపు బలగాలను కేటాయించారు.ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే తక్షణ అవసరంగా మరిన్ని బలగాల్ని అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు.అలాగే హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో నిమజ్జనం ప్రశాంతంగా సాగేలా అధికారులు చర్యలు చేపట్టారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ లక్ష్మీనారాయణ చెర్వువద్ద నిమజ్జనం నిమిత్తం రెండు క్రేన్లు ఏర్పాటు చేశారు.

కంట్రోల్ రూమ్‌తో పాటు వైద్యశిభిరాన్ని ఏర్పాపు చేశారు. అంతేకాకుండా నల్లచెరువు వద్ద చిన్నపాటి విగ్రహాల నిమజ్జనం కోసం కొలనులు నిర్మించారు. అలాగే నిమజ్జనం దారి పొడవునా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టనున్నారు. మొత్తం 10,470మంది సిబ్బంది కాగా సాగర్ వద్ద ఎప్పటికప్పుడు చెత్తను తొలగించడానికి వెయ్యిమంది విధుల్లో ఉండనున్నారు. అలాగే సాగర్ చుట్టూ మొత్తం 12కిలోమీటర్ల మేర బారికేడింగ్ ఏర్పాటు చేశారు. ఎవరూ ప్రమాదవశాత్తు నీటిలో పడకుండా చర్యలు తీసుకుంటున్నారు. అలాగే అగ్రిమాపకశాఖ శోభయాత్ర జరిగే రోడ్లలో 38 అగ్ని నిరోధక యంత్రాలను అందుబాటులో ఉంచారు. సాగర్ చుట్టూ 48 ట్రాన్స్‌ఫార్మర్లు విద్యుత్‌శాఖ ఏర్పాటు చేసింది. అలాగే మరో 106 ట్రాన్స్‌ఫార్మర్లను ఇతర ప్రాంతాల్లో సిద్దంగా ఉంచింది. అంతేకాకుండా గణనాథుల ఊరేగింపుపై పోలీసులు సాంకేతిక అస్త్రం ప్రయోగించనున్నారు. నిమజ్జనం సాఫీగా సాగేందుకు అడుగడుగునా సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈఏడాది నగర పోలీసులు శోభయాత్ర సందర్భంగా తొలిసారిగా డ్రోన్‌కెమెరాలు వినియోగిస్తున్నారు. అక్కడ రికార్డైన దృశ్యాలను కమాండ్ కంట్రోల్ నుంచి పర్యవేక్షించనున్నారు. అలాగే మొత్తం 20నుంచి 30వేలమందితో పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్నారు.

# తెలంగాణ కార్యదర్శిగా కూనంనేని

≫ మహాసభలో కొత్త రాష్ట్ర కార్యదర్శి ఎన్నిక కోసం కూనంనేని సాంబశివరావుతోపాటు పల్లా వెంకట్‌రెడ్డి పోటీ పడ్డారు. పోటీలో రాష్ట్ర కార్యదర్శిగా కూనంనేని సాంబశివరావు మెజారిటీ ఓట్లతో గెలుపొందారు. 31 మందితో నూనత ఎగ్జిక్యూటీవ్ కమిటీని మరో ముగ్గురు ఆహ్వానితులను ఎన్నుకున్నారు. మహాసభల అనంతరం గురువారం నూతనంగా ఎన్నికైనా రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, మాజీ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డితో కలిసి జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ, అతుల్ కుమార్ అంజాన్ గురువారం పార్టీ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూంభవన్‌లో మీడియాతో మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం హిట్లర్ మార్గంలో ప్రయాణిస్తోందని జాతీయ కార్యదర్శి అతుల్ కుమార్ అంజాన్ విమర్శించారు. బీజేపీ ద్వంద వైఖరిని అవలంభిస్తోందని.. ఇది దేశానికి అత్యంత ప్రమాదకరమన్నారు. అక్టోబర్‌లో జరిగే సీపీఐ జాతీయ మహాసభల్లో రూపొందించనున్న ప్రజా ఆందోళన కార్యాచరణ ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వంలో ప్రకంపనలు సృష్టించనుందన్నారు. 2024లో జరగబోయే సాధారణ ఎన్నికల్లో వామపక్ష, ప్రజాస్వామ్య, లౌకిక వాద రాజకీయ పార్టీలు దేశ వ్యాప్తంగా 500 ఎంపీ స్థానాలపై దృష్టి కేంద్రీకరించాయన్నారు. ప్రస్తుతం దేశంలోని ప్రజల మెదడుతోపాటు మీడియాను ప్రధాని మోడీనే నియంత్రిస్తున్నారని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎంఐఎం భుజాలపైన తుపాకీ పెట్టి టీఆర్‌ఎస్‌ను కాలుస్తుందని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ విమర్శించారు. కేసీఆర్ తప్పుదోవతోనే రాష్ట్రంలో బీజేపీ ఈ పరిస్థితికి వచ్చిందన్నారు. గవర్నర్ లక్ష్మణ రేఖ దాటుతున్నారని.. బీజేపీ ముసుగులో ఉన్న గవర్నర్‌ను వెంటనే రీకాల్ చేయాలని నారాయణ డిమాండ్ చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను బీజేపీ వక్రీకరిస్తోందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి విమర్శించారు. చరిత్రను వక్రీకరిస్తే ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. తెలంగాణ సాయుధ పోరాటం పట్ల సీఎం కేసీఆర్ తన వైఖరిని స్పష్ట చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాన్ని నిర్వహిస్తామని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పాత్రలేని ఆర్‌ఎస్‌ఎస్ పోరాట ఫలితాన్ని మాత్రం తమ సొంతం చేసుకునేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. భారత కమ్యూనిస్టుల పోరాటం ద్వారానే తెలంగాణ సాయుధ పోరాటం జరిగిందనే విషయాన్ని చరిత్ర గుర్తిస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

# బడి పిల్లల ఆటోను ఢీకొన్న లారీ

≫ఆరుగురు విద్యార్థులు చర్లపల్లిలో గల తమ తమ నివాసాలకు ఆటోలో బయలుదేరారు. ఈసీఐఎల్ నుండి చక్రిపురం మీదుగా చర్లపల్లి గేటు దాటిన అనంతరం ఆతి వేగంగా నిర్లక్ష్యంగా దూసుకు వచ్చిన ఏపీ 28 టీడి 0599 లారీ విద్యార్థులు ప్రయాణిస్తున్న ఆటోను ఢీకొట్టడంతో ఆటో నుజ్జు అయిపోగా అందులో ప్రయాణిస్తున్న ఇద్దరు విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో విద్యార్థిని పరిస్థితి విషమంగా ఉండడంతో స్థానిక ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.

ముగ్గురు విద్యార్థులు సైతం తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతున్నారు. ఇద్దరి విద్యార్థుల దుర్మరణానికి మరో ముగ్గురి విషమ పరిస్థితికి కారణమైన లారీ డ్రైవర్ పరారీలో ఉన్నట్లు సమాచారం. పాఠశాలనుంచి ఇంటికి వస్తారని ఎదురు చూసిన తల్లిదండ్రులకు తమ పిల్లల మృతి సమాచారం తీవ్ర దుఃఖాన్ని మిగిల్చింది. విద్యార్థుల దుర్మరణం వార్త దావానంలా వ్యాపించడంతో ఈసీఐఎల్ చర్లపల్లి ప్రాంతాలలో విషాద ఛాయలు అలముకున్నాయి. సమాచారం అందుకున్న కుషాయిగూడ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందించే ఏర్పాటు చేశారు. పోలీసులు ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



జపాన్ రాజధాని టోక్యోలో గురువారం సైనికుల గౌరవ వందనం స్వీకరిస్తున్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్

# నీట్ జాతీయస్థాయిలో తెలుగు విద్యార్థులు

≫ కర్ణాటకు చెందిన రుచా పవాశీ 4వ ర్యాంక్‌ను సాధించింది. నీట్-2022 ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) బుధవారం అర్థరాత్రి ప్రకటించింది. పరీక్షను జులై 17న నిర్వహించిన సంగతి తెలిసిందే. పరీక్షకు 18,72,343 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 17,64,571 మంది పరీక్షకు హాజరయ్యారు. వారిలో 9,93,069 మంది(56.27శాతం) అర్హత సాధించారు. గత ఏడాది నీట్‌లో 56.34 శాతం అర్హత సాధించారు. మొత్తం అర్హత సాధించిన వారిలో ఓబీసీలు 45.03 శాతం, ఎస్సీలు 13.26 శాతం, ఎస్టీలు 4.76 శాతం జనరల్ విద్యార్థులు 28.41 శాతం, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు 8.46 శాతం మంది ఉన్నారు. తెలంగాణ నుంచి 61,207 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 59,296 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష రాసిన వారిలో 35,148 మంది(59.27 శాతం) మంది అర్హత సాధించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి 68,061 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 65,305 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్షకు హాజరైన వారిలో 40,344 మంది(61.77శాతం) అర్హత సాధించారు.

**టాప్-50లో 8 మంది తెలుగు విద్యార్థులు..**

రెండు తెలుగు రాష్ట్రాల నుంచి టాప్-50లో 8 మంది విద్యార్థులు ర్యాంక్‌లను సాధించారు. తెలంగాణకు చెందిన ఎర్రబెల్లి సిద్ధార్థ్ రావు 715 మార్కులతో ఆలిండియా 5వ ర్యాంక్‌ను సాధించాడు. 710 మార్కులతో ఏపీకి చెందిన దుర్గా సాయికీర్తి తేజ 12వ ర్యాంక్‌ను, 706 మార్కులతో నూని వెంకట సాయి వైష్ణవి 15వ ర్యాక్‌ను, 705 మార్కులతో గుల్లా హర్షవర్ధన్ నాయుడు 25వ ర్యాంక్‌ను సాధించారు. 705 మార్కులతో హర్షిత్ రెడ్డి 36వ ర్యాంక్, చప్పిడి లక్ష్మి చరిత 37వ ర్యాంక్, జీవన్‌కుమార్‌రెడ్డి 41వ ర్యాంక్, 700 మార్కులతో వరుం అధితి 50వ ర్యాంక్‌ను సాధించింది.

**నీట్‌లో 160 మంది ఎస్సీ సంక్షేమ విద్యార్థులకు టాప్ ర్యాంక్**

దేశ వ్యాప్తంగా విడుదలైన నీట్-2022 అఃల భారత స్థాయి ప్రవేశ పరీక్షలో తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖకు చెందిన 160 మంది విద్యార్థులు టాప్ ర్యాంకులు సాధించారు. వీరిలో జి అభిషేక్‌కు 912వ ర్యాంక్ వచ్చింది. వీరికి మెడిసిన్‌లో సీట్లు వచ్చే అకాశం ఉందని సాంఘిక సంక్షేమ విద్యాలయా సంస్థ కార్యదర్శి రోనాల్డ్ రోస్ తెలిపారు. వీరి తల్లిదండ్రులు కూలీలుగా పనిచేస్తున్నారని, కొందరు తాపీ మేస్త్రీలు, రైతులు, ఆటో డ్రైవర్లు, ఇంటి పనిమనుషులు, సెక్యూరిటీ గార్డులు తదితర పేద కుటుంబాలకు చెందినవారని పేర్కొన్నారు. నీట్‌లో ర్యాంకు సాధించిన విద్యార్థులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## వారం - వర్జ్యం

**9-9-2022 శుక్రవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, భాద్రపద మాసం, శుక్ల పక్షం, కార్తె పుబ్బ
చతుర్దశి సా.5-21; ధనిష్ఠ ఉ.11-42
వర్జ్యం సా.6-32 ల 8-03
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** శుభ వార్తలు వింటారు. బ్యాంకు రుణాలు తీరుస్తారు. వాహన యోగం.

**వృషభం:** ఉద్యోగులకు స్థాన చలన సూచనలున్నాయి. ఖర్చులధికం.

**మిథునం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేర తారు. సన్నిహితుల సహకారం లభిస్తుంది.

**కర్కాటకం:** సేవా కార్యక్రమాల్లో పాల్గొం టారు. శత్రువులు మిత్రులవుతారు.

**సింహం:** ధార్మిక చింతన అలవడు తుంది. విద్యార్థులకు శుభ యోగం.

**కన్య:** చిన్ననాటి మిత్రులను కలుసుకుం టారు. ఆకస్మిక ప్రయాణం చేస్తారు.

**తుల:** ప్రతికూలతలు ఏర్పడినా ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు. గృహ యోగం.

**వృశ్చికం:** మొండి బకాయిలు వసూలు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**ధనుస్సు:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మకరం:** విలువైన వస్త్రాభరణాలు కొను గోలు. కుటుంబంలో స్వల్ప మనస్పర్థలు.

**కుంభం:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. కుటుంబ ఖర్చులధికం.

**మీనం:** ప్రభుత్వ సంబంధమైన పనులు అసంపూర్తి. వ్యాపారులకు లాభదాయకం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రాష్ట్రంలో తాజా కేసులు 130

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు8:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. గురువారం సాయం త్రం వరకు ఒక్క రోజులో 130కేసులు నమోదై నట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,35,619పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 11,127మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,74,60,387మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,30,526మంది కోలుకోగా (99.39 శాతం)గురువారం 159 మంది కోలుకున్నారు. మొత్తంయాక్టీవ్ కేసుల సంఖ్య 982కు చేరింది. గురువారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 58 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

# ఖమ్మం గ్రానైట్‌తో నేతాజీ విగ్రహం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** ఢిల్లీలోని సెంట్రల్ విస్టాప్రాజెక్టులోభాగంగా గురువారం ప్రధాని మోడీ ప్రారంభించిన 28 అడుగుల ఎత్తయిన నేతాజీ విగ్రహనిర్మాణానికి అవసరమైన నల్లగ్రానైట్‌రాయిని ఖమ్మంజిల్లానుంచి రాజధానికి తరలించారు. ఈ విగ్రహానికి చాలా ప్రత్యేకతలు ఉన్నాయి. ఏకశిలా విగ్రహంగా అత్యంత పటిష్టమైన నల్లరాయి గ్రానైట్‌తో రూపుదిద్దారు. 280 మెట్రిక్‌టన్నుల నల్లగ్రానైట్‌రాయిని ఇందుకోసం ఉపయోగించారు.

ఖమ్మ ంజిల్లానుంచి 140 చక్రాలతోకూడిన 100 టన్నుల బరువుకలిగిన ఈ రాయిని 1665 కిలోమీటర్ల దూరంలోని దేశరాజధానికి తరలించారు. మైసూరుకు చెందిన ఐదోతరం శిల్పి అరుణ్‌యోగిరాజ్ ఆయన బృందం ఈ విగ్రహ రూపశిల్పిబాధ్యతలను భుజానవేసుకుంది.

ఈవిగ్రహాన్ని చెక్కేందుకు 26వేల గంటల సమయం తీసుకుందని వారుప్రకటించారు. ఇపుడు ఆవిష్కరించిన విగ్రహం బరువు 56 మెట్రిక్‌టన్నులని కేంద్ర ప్రజాపనులశాఖ ప్రకటించింది. ఇండియాగేట్ సమీపంలో ఈ మోనోలిథిక్‌గ్రానైట్‌రాయితోరూపొందించిననేతాజీ విగ్రహాన్ని ప్రధాని గురువారం ఆవిష్కరించారు. కాగా ఈ విగ్రహావిష్కరణకు నేతాజీ వారసురాలు అనితాబోస్ రాలేకపోవడం గమనార్హం. ఆమె గతంనుంచి కూడా తమ తండ్రి నేతాజీ అస్థికలను భారత్‌కు రప్పించేందుకు చర్యలుతీసుకోవాలనికోరుతూ వస్తున్న సంగతి తెలిసిందే.

## ప్రముఖ కవి హరగోపాల్ కాళోజీ పురస్కారానికి ఎంపిక హర్షదాయకం

### డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ఛైర్మన్ వేదకుమార్

**హైదరాబాద్ (నాంపల్లి), సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** ప్రముఖ కవి, చరిత్ర పరిశోధ కుడు రామోజు హరగోపాల్‌కు తెలంగాణ ప్రభుత్వం కాళోజీ నారాయణరావు పురస్కారానికి ఎంపిక చేయడం హర్షదాయకమని డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ఛైర్మన్ వేదకుమార్ మణికొండ అన్నారు. రామోజు హరగోపాల్ చరిత్ర పరిశోధన వైపు సుదీర్ఘ ప్రయాణం ప్రారంభించి, తెలంగాణలోని అన్ని జిల్లాలలోని నిక్షిప్తమైన ఎన్నో శాసనాలు, శిలాఫలకాలు, రాతిచిత్రాలు, పురావస్తు ప్రదేశాలను, ప్రాచీనబౌద్ధ, జైనక్షేత్రాల చరిత్రను వెలికితీస్తూ చరిత్ర, శాసన పరిశోధకు డుగా కనుమరుగైన తెలంగాణ చరిత్రను, తెలంగాణలో కొత్త చరిత్రను పరిచయం చేస్తున్న గొప్ప పరిశోధ కుడన్నారు. తెలంగాణ ఏర్పడకముందు ఆయనతో కలిసి తెలంగాణలో కనుమరుగైన చారిత్రిక ప్రదేశాలను సందర్శించి వాటిని ప్రజలకు బహిర్గతం పాల్గొన్న విషయాన్ని గుర్తుచేసుకున్నారు. హరగోపాల్ పరిశోధనలతో ఎంతోమంది భావి చరిత్రకారులకు స్ఫూర్తినిస్తున్న నిరంతర కృషీవలుడు అని వేదకుమార్ కొనియాడుతూ ఆయన ఎంపికపట్ల తెలంగాణ ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు.

## విద్యార్థులకు ఎస్‌బిఐ ఆశా ఉపకారవేతనాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా అల్ప ఆదాయం కలిగిన కుటుంబాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ఎస్‌బిఐ పౌండేషన్ ఆశ పేరుతో ఉపకార వేతనాలను అందచేస్తోంది. ఈ ఉపకార వేతనాలను 6 నుండి 12వ తరగతి వరకూ చదువుతున్న విద్యార్థులకు నెలకు 15 వేల రూపాయలను అందిస్తుంది. ఈ నేపథ్యంలో అర్హత కలిగిన విద్యార్థుల నుండి ఎస్‌బిఐ పౌండేషన్ దరఖాస్తులను అహ్వానిస్తోంది. ఇందుకుగాను అక్టోబర్ 15వ తేదీ లోపుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చని ఎస్‌బిఐ తెలిపింది. గత ఏడాది అకడమిక్ పరీక్షల్లో 75 శాతం మార్కులు వచ్చి ఉండాలని, విద్యార్థి కుటుంబ వార్షిక ఆదాయం 3 లక్షల రూపాయలు మించకుండా ఉండాలి. గత ఏడాది అకడమిక్ పరీక్షల మార్క్ షీట్, విద్యార్థి గుర్తింపు కార్డు, ప్రస్తుత ఏడాది అడ్మిషన్ ధృవీకరణ పత్రం, బ్యాంక్ అకౌంట్ వివరాలు, ఆదాయ ధృవీకరణ పత్రం, ఫొటోతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎస్‌బిఐ పేర్కొంది.



## కాంట్రాక్ట్ అధ్యాపకుల క్రమబద్ధీకరణను త్వరగా పూర్తి చేయాలి

### విద్యామంత్రి సబితకు కాంట్రాక్ట్ లెక్చరర్ల సంఘం వినతి

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని కాంట్రాక్ట్ అధ్యాపకుల క్రమబద్ధీకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కళాశాలల కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్-475 డిమాండ్ చేసింది. ప్రక్రియను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కొప్పిశెట్టి సురేష్, నాయకులు శోభన్, మనోహర్, భాస్కతర్ గురవారం విజ్ఞప్తి చేశారు. జీవో నంబర్ 16 ప్రకారం తెలంగాణ ర్టాష్టంలోని కాంట్రాక్ట్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ లెక్చరర్స్ క్రమబద్ధీకరణకు హైకోర్టు సానుకూలంగా తీర్పు ఇచ్చినప్పటికీ ఇంత వరకు కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్దీకరణ జరగలేదన్నారు.

కాంట్రాక్ట్ అధ్యాపకుల క్రమబద్ధీకరణ త్వరగా పూర్తి చేయాలని కొద్ది రోజుల క్రితం జరిగిన విద్యాశాఖ, ఆర్థిక శాఖ మంత్రుల సమావేశంలోనూ ఆర్థిక శాఖ మంత్రి ఆదేశించినటున్ట వార్తలు వచ్చాయని నేతలు గుర్తు చేశారు. క్రమబద్ధీకరణ జరగకపోవడంతో కొందరు కాంట్రాక్ట్ అధ్యాపకులు తీవ్ర మానసిక ఆందోళనలో ఉన్నారని.. కొందరు మరణించారని నాయకులు గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేసే కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణ ప్రక్రియను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని మంత్రిని కోరారు.

# అన్ని రంగాల్లోనూ పురోగమిస్తున్న తెలంగాణ

### వాల్మీకి భవనపత్రాలు అందించిన మంత్రి నిరంజన్‌రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** అన్ని రంగాల్లోనూ తెలంగాణ పురోగమి స్తోందని వ్యవసాయ శాఖ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఆత్మగౌరవ భవనాలు నిర్మించడం హర్షణీయమని ప్రశంసించారు. వాల్మిక సంఘం భవన అనుమతి పత్రాలను హైదరాబాద్ మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో గురువారం మంత్రులు కమలాకర్, శ్రీనివాసగౌడ్ సమక్షంలో ఆయన సంఘం నాయకులకు అంద చేశారు. ఈ సందర్భంగా నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ ఎనిమిదేళ్లలో తెలంగాణలో ప్రబలమైన మార్పులు వచ్చాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టితో ప్రవేశపెట్టిన రైతుల బంధు, రైతు బీమా, ఉచిత కరెంట్, కల్యాణలక్ష్మి, ఆసరా పెన్షన్లు, కేసీఆర్ కిట్ వంటి పథకాలు అత్యధికంగా లబ్ది పొందుతున్నది బడుగు బలహీనవర్గాల వారేనని చెప్పారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి మూలంగా ఒక్కో సామాజిక వర్గం మెల్లఎల్లగా బలపడుతున్నాయన్నారు. ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుని అమలు చేస్తే ఆ రంగంలో వస్తున్న మార్పులకు చేపల పెంపకమే ఒక నిదర్శనమని పేర్కొన్నారు.

## బాలింతరాలు అలివేలు కు.ని. ఆపరేషన్‌తో మరణించలేదు

### సూపరింటెండెంట్ డాక్టర్ మాలతి వివరణ

**హైదరాబాద్ (చార్మినార్), సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** పెట్లాబూర్జు ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో ఓ మహిళ కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి మృతి చెందినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి నిజం లేదని,వైరల్ ఫీవర్,వాంతులు,విరేచనాలు వల్ల తీవ్ర అనారోగ్యానికి గురి కావటంతో ఉస్మానియా ఆసుపత్రిలో మరణించిందని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ పి.మాలతి తెలిపారు.ఈ నెల 7వ తేదీ రాత్రి మహబూబ్‌నగర్ జిల్లా,మెగిలిగిద్ద ఫారూఖీనగర్‌కు చెందిన బాలింతరాలు అలివేలు (26) ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది.కాగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి అలివేలు మృతి చెందినట్లు ప్రచారం కావటంతో ఆసుపత్రి సూపరిండెంట్ ఈ విషయమై వివరాలు వెల్లడించారు. మహబూబ్‌నగర్ జిల్లా మొగిలిగిద్ద ఫారూఃనగర్‌కు చెందిన సురేష్ భార్య అలివేలు (26) కాన్పు కోసం ఈ నెల 4న పెట్లాబూర్జు ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వచ్చింది.అలివేలు గర్భంలోని శిశువు ఉమ్మినీరు సేవించినట్లు గుర్తించిన వైద్యులు అత్యవసరమై అలివేలుకు అదేరోజు రాత్రి సిజేరియన్ ఆపరేషన్ జరిపారు.అలివేలు మగ బిడ్డకు జన్మనిచ్చింది. కాగా 7న ఉదయం బాలింత రాలైన అలివేలుకు జ్వరంతో పాటు వాం తులు, విరేచనాలు, వాంతులు అవ్వటంతో మెరుగైన వైద్యం కోసం ఉస్మా నియా ఆసుపత్రికి తరలిం చారు.ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అదేరోజు అలివేలు మృతి చెందిందని సూపరిండెంట్ మాలతి వెల్లడించారు. అలివేలుకు వైద్యులు మంచి వైద్య సేవలు అందించారని ఇందులో డాక్టర్ల తప్పులేదని ఆమె తెలియజేశారు. ఈ విషయం తెలుసుకున్న డిఎంఇ రమేష్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా ఆర్‌డిఓ వెంకటేశ్వర్లు,బహదూర్‌పుర మండలం ఎమ్మార్వో జుబేదాబేగంతోపాటు పలు అధికారులు గురువారం పెట్లాబూర్జు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు.

## బిజెపికి లబ్ధి కోసం రాజ్‌భవన్‌ను ఉయోగిస్తున్నారు!

### గవర్నర్ తమిళిసైపై మళ్లీ మంత్రి జగదీష్‌రెడ్డి ధ్వజం

**సూర్యాపేట, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వంపై గవర్నర్ తమిళిసై చేసిన వ్యాఖ్యలపై విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ధ్వజమెత్తారు. గురువారం సూర్యాపేట క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజలతో ఎన్నుకోబడిన ప్రభుత్వం, ముఖ్యమంత్రిపై వ్యాఖ్యలు చేయడం గవర్నర్‌కు ఫ్యాషన్‌గా మారిందని ధ్వజమెత్తారు. నిత్యం వార్తల్లో ఉండేదుకు గవర్నర్ ప్రయత్నం చేస్తుందని ఎద్దేవా చేశారు. ఇది గవర్నర్‌కి సరైన పద్ధతి కాదన్న మంత్రి.. రాజ్‌భవన్‌ను ఉపయోగిం చుకుని, బిజెపి లబ్ధి చేకూర్చేందుకు గవర్నర్ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. కేంద్రం లో ప్రధాని, రాష్ట్రపతి పాలన తరహాలోనే ఇక్కడి పాలన కొనసాగుతుందన్నారు. రాజ్యాంగ బద్ధ సంస్థలను గౌరవించడంలో కేసీఆర్ వంటి పరిణితి చెందిన నాయకులు మరొకరు లేరని మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. మాజీ గవర్నర్ నరసింహన్‌కు రాని ఇబ్బందులు మీకే ఎందుకు వస్తున్నాయని ప్రశ్నించారు. గౌరవంగా రాజ్ భవన్ ను నడుపవల్సిన గవర్నర్ రాజకీయాలు చేయడం వారి విజ్ఞత కే వదిలేస్తున్నామన్నారు. నల్లగొండ జిల్లా నిడమనూరు మండలం ముప్పవరం వద్ద నిన్న సాయంత్రం సాగర్ ఎడమకాల్వకు పడిన గండిపై మంత్రి స్పందిస్తూ కాలువలో నీరు నిండుగా ఉండడానికి తోడు నీటి మధ్యలో బుంగ పడటంతోనే సాగర్ ఎడమ కాలువ ప్రమాదాన్ని గుర్తించలేక పోయామన్నారు. సూర్యాపేటలోని క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మంత్రి నల్లగొండ జిల్లా నిడమానూరు మండలం ముప్పారం వద్ద నిన్న సాయంత్రం సాగర్ ఎడమ కాలువ పడిన గండిపై స్పందించారు. కాలువ కట్ట పునర్ నిర్మాణ పనులు ప్రారంభ మయ్యాయన్నరు. మరో ఐదు ఆరు రోజుల్లో తిరిగి ఎడమకాల్వలో నీటిని పునరుద్ధరిస్తామన్నారు. గండి పడిన ఐదు నిమిషాల వ్యవధి లోనే సంబంధిత అధికారులు గండి పడిన ప్రదేశానికి చేరుకోవడంతో పాటు నీటిని ఆపడానికి కావాల్సిన అన్ని చర్యలు చేపట్టారని అన్నారు. కాలువ మధ్యలో బుంగ పడటంతోనే నీరు అధికంగా ఉన్న కారణం గా సిబ్బంది ప్రమాదాన్ని గుర్తించలేక పోయారాన్నరు. లోతట్టు ప్రాంతాల్లో చేరిన నీటిని కూడా యుద్ధ ప్రాతిపదికన బయటకు పంపగలిగమన్నారు. అకాల వరద తో అదృష్టవశాత్తు పెద్దగా నష్టం జరుగలేదన్నారు. ఎవరైనా నష్టపోతే వారి వివరాల కోసం అధికారులు ఆరా తీస్తున్నారని అన్నారు. నష్టపోయినవారు ఎవరైనా ఉంటే వారిని ఆదుకుంటామని మంత్రి జగదీష్‌రెడ్డి తెలిపారు.



మంత్రి జగదీష్‌రెడ్డి (ఫైల్)

## జనవరికి ఫీడ్‌మిక్సింగ్ ప్లాంట్‌లో ఉత్పత్తి

### టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,సెప్టెంబర్ 8ప్రభాత వార్తప్రతి నిధి:** ఎస్వీ గోసంరక్షణశాలలో టిటిడి నిర్మిస్తున్న ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్ పనులు డిసెంబర్‌కు పూర్తిచేసి, జనవరి నుంచి ఉత్పత్తి ప్రారంభించాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. ప్లాంట్ షెడ్లనిర్మాణం దాదాపు పూర్తయ్యిందని, యంత్రాల సమీకరణ, వాటి ఏర్పాటు పనులు డిసెంబర్‌కు పూర్తిచేయాలన్నారు. ఉత్పత్తికి అవసరమైన ముడిసరుకులను అక్టోబర్ఆఖరుకు సిద్ధం చేసుకోవాలని సూచించారు. పద్మావతి విశ్రాంతి గృహంలో టిటిడి, ఎస్వీపశువైద్యవిశ్వవిద్యాలయం అధికారులతో ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్ నిర్మాణ పనుల ప్రగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ పశువైద్యవర్సిటీ, అమెరికాకు చెందిన న్యూటెక్ బయోసైన్సెస్ సంయుక్త నిర్వహణలో తయారయ్యే ఫీడ్‌ను ఎస్వీ గోసం రక్షణశాల, వర్సిటీ అవసరాలకు వినియోగించగా, మిగిలినది లాభాపేక్షలేని ధరతో రైతు భరోసా కేంద్రాల ద్వారా విక్రయించేందుకు తగిన ప్రణాళికలు సిద్దంచేయాలని ఇఒ సూచించారు.

## నిషేధిత క్రిమిసంహారక మందుల అమ్మకం

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాత వార్త:** తెలంగాణలోని పలు జిల్లాల్లో నిషేధించిన క్రిమిసంహారక పురుగు మందుల అమ్మకం సాగుతోంది. ప్రధానంగా గ్లైకోసెట్ అనే గడ్డి మందును వివిధ పురుగుమందుల దుకాణాల్లో విక్రయిస్తున్నారు. ఇటీవల వరంగల్ జిల్లాలోని వివిధ సీడ్స్, ఫర్టిలైజర్స్ షాపుల్లో వ్యవసాయ, పోలీసు శాఖలు సంయుక్తంగా అకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో కేంద్ర ప్రభుత్వం నిషేధించిన పురుగు మందులను అమ్ముతున్నట్లు గుర్తించారు. దీంతో ఈ పురుగుమందుల షాపు యజమానులపై కేసులు నమోదు చేశారు. ప్రభుత్వం నిషేధిం చిన పురుగుమందులు, నకిలీ విత్తనా లు విక్రయిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో గత యేడాది గెస్ట్ లెక్చరర్లకే ప్రాధాన్యం

### మార్గదర్శకాలిచ్చిన ఇంటర్ విద్య కమిషనర్

### హర్షం ప్రకటించిన గెస్టు లెక్చరర్ల అసోసియేషన్

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో గెస్టు లెక్చరర్ల నియామకం కోసం గత ఏడాది పనిచేసిన వారికే ప్రాధాన్యం ఇవ్వాలని ఇంటర్ విద్య కమిషనర్ గురువారం మార్గదర్శకాలు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 1654 గెస్టు లెక్చరర్లను భర్తీ చేసుకోవడానికి ఆర్థిక శాఖ అనుమతించిన నేపథ్యంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఈ ఏడాది 2022-23 విద్యా సంవత్సరంలో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో గెస్టు లెక్చరర్ల నియామకాలు చేపట్టాలని కమిషనర్ సయ్యద్ ఉమర్ జలీల్ బుధవారం జిల్లా ఇంటర్ విద్యాధికారులను ఆదేశిస్తూ ఉత్తర్వులిచ్చిన నేపథ్యంలో గురువారం ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేశారు. ఈ ఏడాది గెస్టు లెక్చరర్లుగా తీసుకోబోయే వారిలో గత ఏడాది పనిచేసిన వారికే ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని.. అలాగే వారిని జూన్ 15 నుంచి అంటే కాలేజీలు పునః ప్రారంభమైన రోజు నుంచే విధుల్లో ఉన్నట్టుగా భావించాలని సూచించారు. గెస్టు లెక్చరర్లను విధుల్లోకి తీసుకుంటూ.. జూన్ 15 నుంచే వారు విధుల్లో ఉన్నట్టుగా జారీ చేసిన ఉత్తర్వులపట్ల గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ గెస్టు లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దామెర ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి దార్ల భాస్కర్, కవిత, రీనా హర్షం వ్యక్తం చేశారు. ఉత్తర్వులు ఇప్పించిన సీఎం కేసీఆర్‌కు, మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, హరీష్‌రావు, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, అలుగుబెల్లి నర్సిరెడ్డి, విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, ఇంటర్ విద్య కమిషనర్ సయ్యద్ ఉమర్ జలీల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మూలంగా రాష్ట్రంలోని 2000 మంది గెస్టు లెక్చరర్ల కుటుంబాలు సంతోషంలో ఉన్నాయన్నారు.

# కన్నకూతుర్ని అమ్మేసిన కసాయి తండ్రి



గ్రామంలో వివరాలు నమోదు చేసుకుంటున్న అధికారులు

**సుజాతనగర్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** కన్న కూతుర్ని ఓ కసాయి తండ్రి అమ్మేశారు. కేవలం 40 రోజుల చిన్నారిని తాను పోషించలేనంటూ అంగట్లో బేరం పెట్టాడు. ఈ సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం కోయగూడెం గ్రామంలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి ఐసీడీఎస్ అధికారులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని కోయగూడెం గ్రామానికి చెందిన బానోత్ లచ్చాకు మొదటి భార్యకు ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఏన్కూరు మండలానికి చెందిన అనురాధను రెండో వివాహం చేసుకున్నాడు. రెండోభార్యకి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. మొత్తం ఐదుగురు సంతానం కావడంతో కూలి పనులు చేస్తూ వారిని పోషించలేని భారంతో సింగభూపాలెం గ్రామానికి చెందిన సంతానం లేని కుటుంబానికి ఈ 40 రోజుల పసికందుని విక్రయించాడు. గతంలో సైతం మొదటి భార్య సుశీల కుమార్తె 14 సంవత్సరాల వయస్సు ఉన్న కుసుమకుమారిని 30 ఏళ్ల వికలాంగుడికి ఇచ్చి బాల్య వివాహం జరిపిస్తుండగా విషయం తెలుసుకున్న అంగన్‌వాడీ టీచర్ ఐసీడీఎస్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వివాహాన్ని అడ్డుకొని చైల్డ్ వెల్ఫేర్ హోంకు తరలించి ఆ బాలికను వారి సంరక్షణలో చదివిస్తున్నారు. ఆ పాప ఇప్పుడు ములకలపల్లిలోని ఇంటర్మీడియట్ విద్యను అభ్యసిస్తుంది. అయినా తీరు మార్చుకోని లచ్చా తన చిన్న కుమార్తెను విక్రయించాడు. పోషణ మాసంలో భాగంగా ఈ నెల ఒకటో తేదీన అంగన్‌వాడీ టీచర్ సావిత్రి గృహ సందర్శనకు వెళ్లగా పసికందు కనిపించకపోవడంతో తన పై అధికారులకు సమాచారం అందించారు. సమాచారం తెలుసుకున్న అధికారులు వారం రోజులుగా విచారణ జరుగుతున్నప్పటికీ విషయం గురువారం పోలీసులను ఆశ్రయించడంతో బయటికొచ్చింది. పోలీస్ స్టేషన్‌లో విచారించగా సింగబూపాలెం గ్రామానికి చెందని సంతానం లేని కుటుంబానికి తన బిడ్డను విక్రయించినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో ఐసీపీఎస్ ఎస్‌డబ్ల్యూ శేషు, సర్పంచ్ కంగాల చంద్రకళ, ఎస్సై తిరుపతి, సూపర్‌వైజర్ రమాదేవి, పంచాయతీ కార్యదరిశ నాగార్జున, అంగన్‌వాడీ టీచర్ సావిత్రి, అనురాధ, ఏఎన్ఎం రాధ, ఆశా వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్‌ఎల ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

### టిజెఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరామ్ డిమాండ్

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** విఆర్‌ఎలకు ఉద్యోగ క్రమబద్ధీకరణపై సీఎం కేసీఆర్ గతంలో ఇచ్చిన హామీని అమలు చేయాలని టీజేఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరామ్ డిమాండ్ చేశారు. గురువారం ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలోని బొల్లారంలో మరణించిన వీఆర్‌ఏ అశోక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం గతంలో అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని నిలుపుకోవాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీం కోర్టు తీర్పు చెప్పిందనీ, వీఆర్‌ఏలతో అన్ని రకాల పనులు చేయించుకుని కనీస వేతనం కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఉద్యోగాలు రెగ్యులరైజ్ కావేమో అనే ఆందోళనతో వీఆర్‌ఏలు ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు.వీఆర్‌ఏలకు పెరిగిన ధరలతో సమానంగా వేతనాలు ఎందుకు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. టీజేఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి నిజ్జన రమేశ్ మాట్లాడుతూ ప్రభుత్వం వీఆర్‌ఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వీఆర్‌ఏల సమస్యలపై ప్రస్తుతం జరుగు తున్న అసెంబ్లీ సమావేశాలలో చర్చ జరగాల్సిన అవసరముందని రమేశ్ స్పష్టం చేశారు.


తెలంగాణ ప్రభుత్వం
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

నిట్ నెం.27/2022-23/ABD/DB/NIT/602, తేది: 08.09.2022, దిగువ తెలుపబడిన విధంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (R&B), అసెంబ్లీ భవనముల విభాగము వారు ఈ క్రింద పేర్కొనబడిన పనులకు టెండర్లను ఆహ్వానించుచున్నారు. 1) హైదరాబాద్‌లోని కాచిగూడ, జియాగూడ మరియు గుడిమల్కాపూర్‌లో అక్టోబరు 2022లో నిర్వహించనున్న బతుకమ్మ పండుగ ఉత్సవాలకు వేదికలు, వాటర్‌ప్రూఫ్ గుడారాలు, సీటింగ్ మరియు ఇతర సౌకర్యాల కల్పన, ECV రూ.4,14,803/-, 2) హైదరాబాద్‌లోని చింతల్ బస్తీ, లంగర్‌హౌజ్ ప్రాంతాలలో 06.10.2022న నిర్వహించనున్న దసరా మరియు రావణ దహనం వేడుకలకు సెక్యూరిటీ మెష్‌తోసహా బారికేడ్ల ఏర్పాటు, ECV రూ.2,23,820/-, 3) హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ మరియు బతుకమ్మ ఘాట్లలో అక్టోబరు 2022లో నిర్వహించనున్న బతుకమ్మ ఉత్సవాలకు మెష్ గ్రిల్‌తోపాటుగా బ్యారికేటింగ్, వేదికలు, సీటింగ్ మరియు ఇతర సౌకర్యాల కల్పన ECV రూ.4,93,568/-, 4) ట్యాంక్‌బండ్ వద్ద 05.10.2022న నిర్వహించబడే దుర్గామాత విగ్రహాల నిమజ్జనం సందర్భంగా మెష్ గ్రిల్‌తోసహా బ్యారికేటింగ్, వేదికలు, ఫ్లవర్ కట్టడు మరియు ఇతర సౌకర్యాల కల్పన, ECV రూ.5,79,660/-. డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 08.09.2022న మ.2.30 గం.లు, డౌన్‌లోడ్ చివరి తేది: 17.09.2022న మ.2.00 గం.లు, బిడ్ తెరుచు తేది: 17.09.2022న మ.2.30 గం. తర్వాత. ...
DIPR.No.1540-PP/CL/Advt/1/2022-23 తేదీ: 08.09.2022

తెలంగాణ ప్రభుత్వం
మునిసిపల్ కౌన్సిల్, సిద్దిపేట కార్యాలయం (సిద్దిపేట జిల్లా)
'ఇ' ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
... సంబంధిత వెబ్‌సైట్ https://tender.telangana.gov.in ... 08457-222440, 9505507242 siddipetmunicipality@gmail.com
DIPR.No.6568-PP/CL/Advt/1/2022-23 తేదీ: 08.09.2022 సం/-. కమిషనర్, సిద్దిపేట మునిసిపాలిటీ.

hmda
హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి కార్యాలయం, 5వ అంతస్తు, స్వర్ణజయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్-500038.
ఇ-ప్రొక్యూర్‌మెంట్ సంక్షిప్త టెండర్ ప్రకటన
నిట్ నెం.HMDA/DEV/EE (Div-V)/03/2022-23 తేదీ: 08.09.2022
... https://tender.telangana.gov.in
DIPR No.6581-PP/CL/Advt/1/2022-23 తేదీ:08.09.2022 సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-V, HMDA.

తెలంగాణ ప్రభుత్వం
వైద్య మరియు ఆరోగ్య శాఖ
Rc.No.525/G1/SRRIT & CD/2022/ ఇ-టెండర్ నోటిఫికేషన్ తేది: 07.09.2022
...
DIPR.No.1538-DP/CL/Advt/1/2022-23 తేదీ: 08.09.2022 సం/-.సూపరింటెండెంట్, SRRIT & CD హైదరాబాద్.

తెలంగాణ ప్రభుత్వం
ఇ-ప్రొక్యూర్‌మెంటు టెండరు నోటీసు
కార్యనిర్వాహక ఇంజనీరు వారి కార్యాలయము, నీటిపారుదల విభాగము నెం.3, సిద్దిపేట.
... ఫోన్ నెం. 6281955023 ...
సం/-. కార్యనిర్వాహక ఇంజనీర్, నీటి పారుదల విభాగం నెం.3, సిద్దిపేట.
DIPR.No.6560-PP/CL/Advt/1/2022-23 తేదీ: 08.09.2022

తెలంగాణ ప్రభుత్వం
సదాశివపేట మునిసిపాలిటీ కార్యాలయము, జిల్లా సంగారెడ్డి, T.S.
నెం. E1/1026/2022-23 కొటేషన్ ప్రకటన తేది: 08.09.2022
... సెల్ నెం. 9849905718, 7331123024. ఇ-మెయిల్: mc sadasivpet@yahoo.com
సం/-. కమీషనర్, సదాశివపేట మునిసిపాలిటీ.
DIPR.No.6624-PP/CL/Advt/1/2022-23 తేదీ: 08.09.2022

తెలంగాణ ప్రభుత్వం
బడంగ్‌పేట్ మునిసిపల్ కార్పొరేషన్ వారి కార్యాలయము, రంగారెడ్డి జిల్లా
ఆసక్తి వ్యక్తీకరణ ప్రకటన
... ఇందులో స్టోన్, ఇసుక, నీరు, సిమెంటు మొ॥ అన్ని మెటీరియల్స్ మరియు అన్ని రకముల పన్నులు, ఛార్జీలు లేబర్ ఛార్జీలు, మిక్సింగ్ క్యూరింగ్ మొ॥ అన్నింటితో కూడిన మెట్లు మరియు ల్యాండింగ్ ఏర్పాటు చేయుట (ధర 1చ॥ మీటరునకు) (4) 60 మి.మీ. మందం గల సెమీపాలిష్ సైజు 22"x18" గ్రే/రెడ్ కలర్ స్టోన్. 4 ఎడ్జిల మెషీన్ కటింగ్. 12 మి.మీ. మందంగల CM (1:3) బెడ్ మరియు జాయింటింగ్ విత్ 10మిమీ. మందం మరియు 60మిమీ. లోతు గల మెట్ల రెయిజర్లు 15 సెం.మీల ఎత్తుతో గలవి వేయుట. ఇందులో అన్ని మెటీరియల్స్ అనగా స్టోన్, ఇసుక, నీరు, సిమెంటు మొ॥తో కూడి పన్నులు, ఛార్జీలు, లేబర్ ఛార్జీలు, మిక్సింగ్, క్యూరింగ్‌తో సహా అన్ని విధాలుగా పనిని పూర్తి చేయుట. (ధర 1చ॥ మీ॥కు) (5) పైన తెలుపబడిన ఐటమ్‌లకు ప్రఖ్యాతిగాంచిన సంస్థలు/కాంట్రాక్టర్లు/కంపెనీల నుండి సీల్డు కొటేషన్లు, ఆహ్వానింపబడుచున్నవి. దీనితో బడంగ్‌పేట మునిసిపల్ కార్పొరేషన్ పేరిట తీయబడిన రూ.500ల డిడిని జతచేయవలెను. (6) కొటేషన్ల దాఖలుకు ప్రారంభ తేది: 09.09.2022న ఉ.11.00గం.లు. (7) కొటేషన్ల దాఖలుకు చివరి తేది: 11.09.2022న మ.3.00గం.లు. (8) కొటేషన్లు తెరచుట: 11.09.2022న మ.3.30గం.లు. (9) మరిన్ని వివరములకు సంప్రదించగలరు: 9849597085.
సం/-. కమిషనర్, బడంగ్‌పేట మునిసిపల్ కార్యాలయము.
DIPR.No.6594-PP/CL/Advt/1/2022-23 తేదీ: 08.09.2022

ఈశాన్య రైల్వే
ఇ-వేలం కోరుతూ ప్రకటన

భారత రాష్ట్రపతి తరఫున సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, లక్నో వారు ఇ-వేలం పద్ధతి ద్వారా మెయిల్/ఎక్స్‌ప్రెస్ రైళ్ళ బయటకు కనబడే అన్ని కోచ్‌లపై (కిటికీ, లోగో, కోచ్ నం. గమ్యం బోర్డ్ తప్ప) 03 సంవత్సరాల కొరకు ప్రకటనల ఏజెన్సీల నుండి కోరుతున్నారు. వివరాలు ఈ క్రింది విధంగా:-

| క్ర. సం. | ఇ-వేలం ప్రకటన | రైలు నం. | మొత్తం రేక్‌లు | ఎక్కడ నుండి | ఎక్కడకు | మొత్తం కోచ్‌ల సంఖ్య | ఒక్కొక్క రేక్‌కు వినైల్ ర్యాపింగ్ యొక్క మొత్తం ఏరియా | వేలం ముగింపు తేదీ, సమయం |
|---|---|---|---|---|---|---|---|---|
| 01 | ADVT-EFF-131245-22-1 | 15011/15012 | 02 | లక్నో | చండీఘర్ | 28 | 1820.88 | 17.09.2022 తేదీన మ.14.00గం. వద్ద |
| 02 | ADVT-EFF-132368-22-1 | 12511/12512 12589/12590 12591/12592 | 04 | గోరఖ్‌పూర్ | త్రివేండ్రం/ సికింద్రాబాద్/ యస్వంత్‌పూర్ | 88 | 5722.78 | 17.09.2022 తేదీన మ.14.10గం. వద్ద |
| 03 | ADVT-EFF-132329-22-1 | 15027/15028 | 02 | గోరఖ్‌పూర్ | హతియా | 46 | 2991.45 | 17.09.2022 తేదీన మ.14.20గం. వద్ద |
| 04 | ADVT-EFF-131328-22-1 | 15021/15022 15029/15030 | 01 | గోరఖ్‌పూర్ | షాలిమార్/ పుణె | 22 | 1430.69 | 17.09.2022 తేదీన మ.14.30గం. వద్ద |
| 05 | ADVT-EFF-132042-22-1 | 12535/12536 12593/12594 | 01 | లక్నో | రాయిపూర్/ భోపాల్ | 12 | 780.37 | 17.09.2022 తేదీన మ.14.40గం. వద్ద |
| 06 | ADVT-EFF-129409-22-2 | 12533/12534 | 03 | లక్నో | ఛత్రపతి శివాజీ టెర్మినల్ | 66 | 1105.53 | 17.09.2022 తేదీన మ.14.50గం. వద్ద |
| 07 | ADVT-EFF-131321-22-1 | 15003/15004 12555/12556 | 04 | గోరఖ్‌పూర్ | కాన్పూర్ అన్వార్ గంజ్ | 88 | 5722.78 | 17.09.2022 తేదీన మ.15.00గం. వద్ద |
| 08 | ADVT-EFF-129405-22-2 | 12529/12530 15070/15069 | 02 | లక్నో/ బాద్‌షా నగర్ | పాటలీపుత్ర/ గోరఖ్‌పూర్ | 40 | 2601.26 | 17.09.2022 తేదీన మ.15.10గం. వద్ద |
| 09 | ADVT-EFF-131911-22-1 | 15054/15053 15083/15084 | 04 | లక్నో | ఛాప్రా/ ఫర్రూఖాబాద్ | 96 | 1430.69 | 17.09.2022 తేదీన మ.15.20గం. వద్ద |
| 10 | ADVT-EFF-131324-22-1 | 15023/15024 | 01 | గోరఖ్‌పూర్ | యశ్వంత్‌పూర్ | 22 | 1430.69 | 17.09.2022 తేదీన మ.15.30గం. వద్ద |
| 11 | ADVT-EFF-131320-22-1 | 22537/22531 15017/15018 | 07 | గోరఖ్‌పూర్ | ముంబాయి | 154 | 10014.86 | 17.09.2022 తేదీన మ.15.40గం. వద్ద |
| 12 | ADVT-EFF-131316-22-1 | 15048/15047 15050/15049 15052/15051 15009/15010 | 04 | గోరఖ్‌పూర్ | కోల్‌కతా/ మైలాని | 92 | 5982.90 | 17.09.2022 తేదీన మ.15.50గం. వద్ద |
| 13 | ADVT-EFF-131267-22-1 | 15025/15026 15057/15058 | 02 | గోరఖ్‌పూర్ | ఆనంద్ విహార్ | 42 | 2731.32 | 17.09.2022 తేదీన మ.16.00గం. వద్ద |

| | |
|---|---|
| ఇ-వేలం కాంట్రాక్ట్ కాలం - | 03 సంవత్సరాలు |
| వెబ్‌సైట్ చిరునామా - | www.ireps.gov.in ఇ- వేలం ప్రమాణ నమూనా |
| క్ర.సం. నం.01 నుండి 13కు, వేలం ప్రారంభ తేదీ, సమయం ( అన్ని లాట్స్): | తేదీ:17.09.2022 మ.12.00గం. వద్ద |

CPRO/ వాణిజ్య-147 డివిజనల్ రైల్వే మేనేజరు (Comml), లక్నో
ఎటువంటి ప్రయాణ సౌకర్యానికైనా మొబైల్ నం.09794845955పై SMS ఫిర్యాదు చేయండి
ఎన్నడూ పై కప్పుపైనా, ఫుట్ బోర్డుల పైనా ప్రయాణం చేయవద్దు

వార్త, హైదరాబాద్, శుక్రవారం 9 సెప్టెంబరు 2022

# రైతు రుణాలను ఎందుకు రద్దు చేయడం లేదు?

- పారిశ్రామికవేత్తలకు రూ.12లక్షల కోట్లు రుణాలను రద్దు చేసిన కేంద్రం!
- అమలుకాని రుణమాఫీతో కొత్త రుణాలు ఇవ్వని బ్యాంకర్లు: సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** అంబానీ, ఆదానీ వంటి బహుళజాతి కంపెనీల పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు బ్యాంకుల నుంచి తీసుకున్న రూ.12 లక్షల కోట్ల రుణాలను ఎన్పీఏ కింద రద్దుచేసిన కేంద్ర ప్రభుత్వం రైతులు తీసుకున్న రుణాలను రద్దు చేసేం దుకు ఎందుకు వెనకాడుతుందని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో రైతు రుణమాఫీ అమలు చేయకపోవడం వల్ల బ్యాంకర్లు రైతు లకు కొత్తరుణాలు ఇవ్వడం లేదన్నారు. దీంతో రైతులు పెట్టుబడి సాయం కోసం ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లి అప్పులు చేయాల్సిన కర్మ ఏర్పడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రుణ మాఫీ డబ్బులను బ్యాంకర్లకు చెల్లించకపోవడంతో రైతులు తీసుకున్న రుణా లను ఎన్పీఏ కింద బ్యాంకర్లు డిక్లేర్‌చేసి కొత్త రుణాలు ఇవ్వడం లేదన్నారు. పారిశ్రామికవేత్తలు తీసుకున్న రుణాలకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. కానీ రైతుల రుణాలను రద్దు చేయలేదని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి రైతు ప్రభుత్వమా?



కార్పొరేట్ల ప్రభుత్వమా? దీనిని బట్టి ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. తెలం గాణ రాష్ట్ర పర్యటనకు వచ్చి వెళ్లిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్ రైతు రుణమాఫీ గురించి చొరవ చూపితే బాగుండేదన్నారు. పెండింగ్ ఫామ్‌లోన్స్ గురించి బ్యాంకర్లతో సమావేశం ఏర్పాటు చేసి సమీక్ష నిర్వహించి రుణాలు ఇప్పించి ఉంటే రైతులకు మేలు జరిగి ఉండేదన్నారు. కానీ కేంద్రమంత్రి పర్యటన ఉపన్యా సాలకు పరిమితంకావడం విచారకరం అన్నారు. రాష్ట్రం లో ఖరీఫ్ పంట రుణాల లక్ష్యం రూ.40,700 కోట్లు కాగా, బ్యాంకర్లు రూ.140,18కోట్లు మాత్ర మే పంపిణీ చేసినట్లు తెలుస్తుందన్నారు. 34.13 శాతం మాత్రమే బ్యాంకర్లు ఈ ఖరీఫ్ సీజన్‌లో రుణాలను పంపిణీ చేశారని మిగితా రుణ లక్ష్యాన్ని విస్మరించా రన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభానికి ముందుకు ముఖ్య మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి స్టేట్ లెవల్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసి సమీక్షించి నప్రయార్టీ సెక్టార్ లెండింద్ కింది వ్యవసాయానికి ఇవ్వాల్సిన ప్రాధాన్యతల గురించి చర్చించాలన్నారు.

# నీట్-2022లో ఆలిండియా ఫస్ట్ ర్యాంక్‌తో నారాయణ ఆల్‌టైమ్ రికార్డ్

- ఆలిండియా 10లోపు 6, 100లోపు 29.. 1000 లోపు 324 ర్యాంకులు సొంతం

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** వైద్యవిద్య ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్-2022 ఓపెన్ కేటగిరీలో నారాయణ విద్యార్థి తనిష్క ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ సాధించి సంచలనం సృష్టించింది. ఆలిండియా మొదటి ర్యాంక్‌తోపాటు ఆలిండియా అన్ని కేటగిరీల్లో1, 1, 1, 2, 2, 9 వంటి 10లోపు 6 టాప్ ర్యాంకులతో చరిత్ర సృష్టించింది నారాయణ. ఇప్పటి వరకు అందిన సమాచారం ప్రకారం ఆలిండియా 1, 1, 1, 2, 2, 9, 16, 16, 18, 22, 24, 27, 31, 32, 36, 37, 38, 44, 51, 53, 62, 62, 73, 75, 75, 89, 91, 98, 100 వంటి 100 లోపు 29 ర్యాంకులు అలాగే 1000 లోపు 324 ర్యాంకులు సాధింపజేసి సరికొత్త రికార్డు నెలకొల్పి ఆలిండియా అగ్రగామిగా నిలిచిందని నారాయణ విద్యా సంస్థల డైరక్టర్ పి శరణి నారాయణ, డాక్టర్ పి సింధూర నారాయణ పేర్కొన్నారు. విశిష్టమైన ప్రణాళికతో రూపొందించిన స్టార్ సీవో బ్యాచ్, ఎన్-40 ప్రోగ్రామ్‌ల ద్వారా మాత్రమే టాప్ ర్యాంకుల సాధన నిరంత రాయంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. సీబీఎస్‌సీ సిలబస్ ఆధారంగా చేసుకొని నిర్వహించబడుతున్న నీట్ పరీక్ష కోసం అత్యంత వినూత్న విద్యా ప్రనాళిక వల్లనే ఈ టాప్ ర్యాంకులు సాధించగలిగామని నారాయణ విద్యా సంస్థల డైరక్టర్స్ తెలిపారు. సీబీఎస్ఈ బయాలజీలో తెలుగు విద్యార్థులు ఎటువంటి అసౌకర్యానికి లోనుకాకుండా, ఫిజిక్స్ మరియు కెమిస్ట్రీలలో సీబీఎస్ఈ వారు తయారు చేసే ప్రశ్నాపత్రాలకు అనుగుణంగా అకడమిక్ ప్రోగ్రామ్‌ను తయారు చేసి కాన్సెప్ట్స్ బేస్డ్ విద్యావిధానాన్ని పరిగణనలోకి తీసుకోవడం వల్లనే అత్యధిక సంఖ్యలో టాప్ ర్యాంకులు సాధింగలిగామని ఈ సందర్భంగా చెప్పారు. ఈ సందర్భంగా జాతీయస్థాయిలో మొట్టమొదటిసారిగా మూడుసార్లు ఎపిపిఎంటీ ఆలిండియా మొదటి ర్యాంక్ సాధించిన ఘనత ఒక్క



నారాయణ విద్యా సంస్థదే అని గుర్తు చేశారు. మెడికల్ ఎంట్రన్స్‌లో నారాయణ విద్యా సంస్థకు తప్ప ఇలాంటి రికార్డు మరెవ్వరికీ లేదన్నారు. ఇంతటి ఘన విజయాలను సాధించడానికి కారణాలను విశ్లేషిస్తూ ప్రణాళికకు అనుగుణంగా రూపుదిద్దన మైక్రోషెడ్యూల్స్, ఎక్స్‌పర్ట్స్ చే రూపొందించిన స్టడీమెటిరియల్, అనుభవజ్ఞులైన అధ్యాపకులచే బోధన, రోజువారి టెస్ట్‌లు, వాటిపై సమగ్ర విశ్లేషణతో బలహీనతలను అధిగమిస్తూ ఆత్మవిశ్వాసంతో ముందుకు దూసుకుపోయేలా ప్రతి విద్యార్థిని తయారు చేస్తున్నట్టు సింధూర నారాయణ తెలిపారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు అధ్యాపక బృందానికి నారాయణ విద్యా సంస్థల డైరక్టర్ పి శరణి నారాయణ అభినందనలు తెలియజేశారు.



# నీట్‌లో శ్రీచైతన్య టాపర్

ఆలిండియా 2, 3 ర్యాంకులు సొంతం

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** ప్రతిష్టాత్మకమైన నీట్-2022 ఫలితాల్లో శ్రీచైతన్య తెలుగు వారి కీర్తి పతాకాన్ని జాతీయ వేదికపై రెపరెపలాడించింది. ఎప్పటిలాగే ఈ సంవత్సరం కూడా తన ఆధిపత్యాన్ని చలాయిస్తూ టాప్ ర్యాంకుల్లోనూ టోటల్ ర్యాంకుల్లోనూ తిరుగులేని అగ్రస్థానంతో దూసుకెళ్తింది. శ్రీచైతన్య విద్యార్థులు ఆలిండియా 2వ ర్యాంక్ జాదవ్ వరద్ వైభవ్, 3వ ర్యాంక్‌ను గుల్ల హర్షవర్థన్ నాయుడుతోపాటు ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 5వ ర్యాంక్ ఎర్రబెల్లి సిద్ధార్థ రావు, 7వ ర్యాంక్ అర్పిత్ నారంగ్, 8వ ర్యాంక్ క్రిష్ణ ఎస్ ఆర్ సాధించి శ్రీచైతన్యకు సాటిలేదని నిరూపించారు. ఓపెన్ కేటగిరీలో టాప్-100లోపు 17 ర్యాంకులు, ఆల్ కేటగిరీల్లో 1, 2, 3, 3, 3, 5, 5, 5, 6, 6, 7, 8, 8, 10 టాప్-10 లోపు 14 ర్యాంకులు, 100 లోపు 69 ర్యాంకులు ఒక్క శ్రీచైతన్య విద్యార్థులవే. ఈసారి జాతీయ మెడికల్ కాలేజీల్లో మొదటి వరుసతోపాటు మొత్తం సీట్లలోనూ అత్యధిక శాతం వాటా శ్రీచైతన్యదే. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యా సంస్థల అకడమిక్ డైరక్టర్ ఇన్ఫినిటీ లెర్న్ ఫౌండర్- డైరక్టర్ సుష్మ మాట్లాడుతూ దేశంలో నిష్ణాతులైన టాప్ ఫ్యాకల్టీతో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో నాణ్యమైన శిక్షణను అందిస్తూ.. అనితరసాధ్యమైన ప్రోగ్రామ్‌లు, మైక్రోషెడ్యూల్స్, ఇంటర్నల్ ఎగ్జామ్స్, ర్యాంకింగ్ సిస్టమ్స్‌తో ఇంతటి అద్భుతమైన ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు.

అందువల్లే నీట్ ప్రవేశాల కోసం దేశ వ్యాప్తంగా విద్యార్థులు శ్రీచైతన్యనే కోరుకుంటున్నారని వివరించారు. ఇంతటి ఘన విజయం సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి శ్రీచైతన్య విద్యా సంస్థల అధినేత డాక్టర్ బీఎస్ రావు అభినందనలు తెలియజేశారు.

# అద్దె బస్సుల టెండర్లను తక్షణమే రద్దు చేయాలి

ఆర్టీసి జెఎసి చైర్మన్ రాజిరెడ్డి డిమాండ్

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** టిఎస్‌ఆర్టీసీలో ఈనెల 22న నిర్వహించనున్న అద్దె బస్సుల టెండర్లను రద్దు చేయాలని ఆర్టీసి జెఎసి చైర్మన్ కె.రాజిరెడ్డి డిమాండ్ చేశారు. ఆర్టీసీ ప్రైవేటీకరణపై వెంటనే రాజకీయ పార్టీలు, ట్రేడ్ యూనియన్లు, ప్రజా సంఘాలు, నిరుద్యోగ సంఘాలు స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రాజిరెడ్డి గురువారం ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు ఆర్టీసీలో మొత్తం 10334 బస్సులు ఉండగా, అందులో ఆర్టీసికి 9042, అద్దె బస్సులు 1292 ఉండేవన్నారు. కానీ ఇప్పుడు ఆర్టీసీలో మొత్తం బస్సులు సుమారు 9500 ఉండగా, అందులో ఆర్టీసి బస్సులు 6400, అద్దె బస్సులు సుమారు 3100 ఉన్నాయనీ, అంటే ఇప్పటికే 32 శాతానికి పైగా అద్దె బస్సులు ఉన్నాయని పేర్కొన్నారు. కాగా, తాజాగా విడుదల చేసిన అద్దె బస్సుల నోటిఫికేషన్‌లో కొత్తగా 954 అద్దె బస్సుల ప్రతిపాదన పెట్టారని పేర్కొన్నారు. వీటిలో మహబూబ్‌నగర్ 93, మెదక్ 48, నల్లగొండ 49, రంగారెడ్డి 75, ఆదిలాబాద్ 89, ఖమ్మం 27, కరీంనగర్ 14, నిజామాబాద్ 53, వరంగల్ 30, హైదరాబాద్ సిటీ 251, సికిందరాబాద్ సిటీ 225 మొత్తం 954గా చెప్పారు. ఈ నెల 22న నిర్వహించనున్న అద్దె బస్సులకు సంబంధించిన టెండర్ల ద్వారా 43 శాతం అద్దె బస్సులను తీసుకుంటారు. మరోవైపు, స్లీపర్ బస్సులు సుమారు 108 తీసుకోవడం జరిగిందనీ, అలాగే, ఎలక్ట్రికల్ బస్సులు 300 తీసుకోవడానికి ప్రతిపాదించారనీ, మొత్తం కలుపుకుంటే 45 శాతం దాటుతుందని వివరిం చారు. ఈ విధానాన్ని ఆర్టీసి జెఎసి తీవ్రంగా ఖండిస్తోందనీ, సంస్థ మనుగడను దృష్టిలో ఉంచుకుని టీఎస్ ఆర్టీసిలో ఈనెల 22న నిర్వహించనున్న అద్దె బస్సుల టెండర్లను వెంటనే రద్దు చేయాలని రాజిరెడ్డి డిమాండ్ చేశారు.

# పురోగతి దిశగా టిఎస్‌ఆర్టీసి

**గత యేడాదితో పోలిస్తే రూ.515.95 కోట్లు తగ్గిన నష్టాలు**

**భారీగా పెరుగుతున్న కార్గో, పార్సిల్ ఆదాయం**

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** ఎన్నో యేళ్లుగా నష్టాలబాటలో నడుస్తున్న టిఎస్‌ఆర్టీసీ క్రమంగా పురోగతి దిశగా సాగుతున్నది. ఇటీవలి కాలంలో సంస్థ ప్రవేశ పెడుతున్న వినూత్న పథకాలు ప్రయాణికులను ఆకర్శించడమే కాకుండా భారీగా ఆదాయాన్ని కూడా తెచ్చి పెడుతున్నాయి. టీఎస్ ఆర్టీసీ చైర్మన్,ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్థన్, ఎండి విసి సజ్జన్నార్ సంస్థ నష్టాల బాట నుంచి గట్టెక్కడానికి తీసుకుంటున్న రూపొందిస్తున్న పటిష్ట కార్యాచరణ ప్రణాళిక సత్ఫలితాలను ఇస్తున్న కారణంగా నష్టాలను తగ్గించు కోగలు గుతున్నది. కలసి పనిచేద్దాం మనమందరం అనే కాన్సెప్ట్ ద్వారా సిబ్బంది, అధికారులు సంస్థ అభ్యున్నతి కోసం పాటుపడుతున్నారు.

కాగా, టీఎస్ ఆర్టీసీ గత సంవత్సరం రూ.864.07కోట్ల నష్టం చవిచూసింది. సంస్థను నష్టాల బాట నుంచి గట్టెక్కించడానికి చేస్తున్న ఫలితంగా గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుత సంవత్సరం నష్టాలు రూ.348.12 కోట్లుగా నమోదయ్యాయి. అంటే ఒక్క ఏడాదిలోనే టీఎస్ ఆర్టీసి రూ.515.95 కోట్ల వరకు నష్టాలను తగ్గించుకోగలిగింది. సంస్థ నష్టాలను తగ్గించుకోవడానికి కార్గో, పార్శిల్ సేవలపై సైతం దృష్టి సారించింది. ప్రయాణికులకు రవాణా సౌకర్యాలు అందించడంతో పాటు పార్సిల్ సేవలను అందించడం ద్వారా కూడా ఆదాయం సమకూర్చుకోవాలన్న లక్ష్యంలో కార్గో, పార్శిల్ సేవలను రాష్ట్రంలోని అన్ని డిపోలకు విస్తరించింది. కార్గో, పార్శిల్ ద్వారా 2021 సంవత్సరంతో పోలిస్తే 2022లో గత జూలై మాసం వరకు సంస్థ రూ.11.02 కోట్ల నికర లాభాన్ని ఆర్జించగలిగింది. మరోవైపు, సిబ్బందిలో వృత్తి నైపుణ్యం పెంపు, ప్రయాణికులకు సంతృప్తి కరమైన సేవలు, సానుకూల వైఖరి, స్వీయ ప్రేరణ, ప్రయాణికుల అంచనాలు, వారి నమ్మకాన్ని చూరగొనడం, ఒత్తిడి నిర్వహణ, సంస్థ నష్టాలను తగ్గించడం, రాబడిని పెంచడం వంటి అంశాలపై ఒక గొప్ప మార్పుకు ఇదే శ్రీకారం పేరిట శిక్షణా తరగతులను సంస్థ ప్రారంభించింది. ఈ శిక్షణా తరగతులు రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోలు, యూనిట్లలో సోమవారం ప్రారంభమై విజయవంతంగా కొనసాగుతున్నాయి. వృత్తి నైపుణ్యం పెంపునకు ఈ శిక్షణ ఎంతో ముఖ్యమైన సాధనంగా ఉపయోగపడుతోందనీ సిబ్బంది, అధికారులు అభిప్రాయ పడుతున్నారు.

# జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్‌పై దాడి

కిమ్స్ ఆసుపత్రికి తరలింపు.. దర్యాప్తు చేపట్టిన పోలీసులు

**వికారాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ ఎండి. హఫీజ్‌పై పథకం ప్రకారం దాడి చేశారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని ఎన్నెపల్లి శివారు లో ఉన్న శ్మశాన వాటిక స్థలం కబ్జాకు గురైందున్న ఆరోపణల మేరకు.. జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ ఎండి.హఫీజ్, రెవెన్యూ అధికారులతో కలిసి శ్మాశానవాటిక స్థలంలో గురువారం సర్వే నిర్వహి స్తున్నారు. శ్మశానవాటికకు చుట్టుపక్కల ఉన్న పట్టా దారు లు అయిన అఫ్జల్‌ఖాన్, మరికొంతమందికి సర్వే నోటీసులు సైతం జారీ చేశారు. అఫ్జల్‌ఖాన్ మాత్రం సర్వే నోటీసులు తీసుకోలేరు. హఫీజ్, రెవెన్యూ అధికా రుల సహాయంతో గురువారం సర్వే నిర్వహిస్తుండగా, అఫ్జల్‌ఖాన్, అతని అనుచరులు ముకుమ్మ డిగా వచ్చి రాడ్‌లతో హఫీజ్ తలపై కొట్టారు. దీంతో హఫీజ్ ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. అక్కడే ఉన్న హఫీజ్ బంధువులు ఆపే ప్రయత్నం చేయగా, అక్కడి నుంచి అఫ్జల్‌ఖాన్, అతని అనుచరులు పరారయ్యారు. గాయాలపాలైన ఎండి హఫీజ్‌ను చికిత్స నిమిత్తం వికారాబాద్ ప్రభుత్వా సుపత్రికి తరలించగా, ఇక్కడి వైద్యులు ప్రాథమిక చికిత్స చేసి, మెరుగైన చికిత్స కోసం నగరంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న స్థానిక సీఐ టంగుటూరు శ్రీను సంఘ టనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. సంఘటన స్థలంలో లభించిన ఆయుధాలను స్వాధీ నం చేసుకున్నారు. ఈ మేరకు నింధితులపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీను తెలిపారు. నింధితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ హఫీజ్ బంధులు ఎన్నెపల్లి చౌరస్తాలో ఆందోళన చేశారు. నింధితులను వెంటనే అరెస్టు చేసి శిక్ష పడేలా చూస్తామని పోలీసులు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ ఎండి.హఫీజ్

# వానాకాలం సాగులో రాష్ట్రంలోనే మహబూబాబాద్ టాప్

100 శాతం దాటిన 24 జిల్లాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** ప్రస్తుత వానాకాలం సాగులో 139 శాతంతో రాష్ట్రంలోనే అత్యధికంగా మహబూబాబాద్ జిల్లా టాప్‌లో ఉంది. అత్యల్పంగా 77 శాతంతో రంగారెడ్డి నమోదైంది. రాష్ట్ర వ్యాప్తంగా హైదరాబాద్ మినహా మిగిలిన 32 జిల్లాల్లో 24 జిల్లాల్లో 100 శాతం మించి పంటలు సాగయ్యాయి. ఈ సీజనులో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పంటలూ కలిపి మొత్తం 1.53 కోట్ల ఎకరాల విస్తీర్ణంలో సాగు చేయాలని వ్యవసాయ శాఖ నిర్ణయించింది. ఇందులో 11.34 లక్షల ఎకరాలు ఉద్యాన పంటలకు నిర్దేశించగా, మిగిలిన 1.42 కోట్ల ఎకరాల విస్తీర్ణంలో వివిధ పంటలను సాగు చేయాలని అంచనా వేసింది. ఇందులో ఇప్పటి వరకూ 1,32,84,952 ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి. ఇందులో అత్యధికంగా వరి పంట 148 శాతం మేర 62,12,706 ఎకరాల్లో నాట్లు పడ్డాయి. ఇక ప్రధాన వాణిజ్య పంట పత్తి 99 శాతం మేర 49,58,462 ఎకరాల్లో సాగైంది. కాగా రాష్ట్రంలోని మహబూబాబాద్ జిల్లాలో సాధారణ సాగు విస్తీర్ణం 3,05,249 ఎకరాలు కాగా, దాన్ని మించి 139 శాతం మేర 4,22,814 ఎకరాల్లో సాగు చేశారు. అలాగే రాష్ట్రంలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, కారామరెడ్డి, కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, సిరిసిల్ల, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట్, వరంగల్, హన్మకొండ, భూపాలపల్లి, జనగామ, కొత్తగూడెం, వికారాబాద్, మహబూబ్‌నగర్, నారాయణ్‌పేట్, నల్లగొండ, సూర్యాపేట్, భువనగిరి జిల్లాల్లో 100 శాతం దాటి 139 శాతం వరకూ వివిధ పంటలు సాగు చేశారు.

# హాస్టళ్లలో వసతుల కల్పనలో ప్రభుత్వం విఫలం

కాంగ్రెస్ సీనియర్ నేత వి.హానుమంతరావు

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా హాస్టళ్లలో వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు మండిపడ్డారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా విహెచ్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేరుకే ఎస్సీ, ఎస్టీ, బిసి గురుకుల హాస్టళ్లు ఉన్నాయన్నారు. హాస్టళ్లలో వసతులు కల్పించడంలో ప్రభుత్వం దారుణంగా విఫలమైందన్నారు. విషపు ఆహారం తిని పిల్లలు అనారోగ్యం పాలవుతున్నారన్నారు. సరైన ఆహారం లేదు, హాస్టల్ రూంలలో ఎలుకలు తిరుగుతున్నాయన్నారు. గవర్నర్ కూడా ప్రభుత్వం తీరుపై అసహనం వ్యక్తం చేశారన్నారు. గవర్నర్ ఇంత బాహాటంగా చెబుతున్నా ప్రభుత్వం స్పందించదా అన్నారు. ప్రజాదర్భార్ పేరుతో గవర్నర్ ప్రజలను కలుస్తుందన్నారు. కానీ కెసిఆర్ ఎవరిని కలవరు అన్నారు. గవర్నర్ వ్యాఖ్యలలో నిరాశ, నిస్పృహ కనిపిస్తుందన్నారు. ఉత్తరాలు రాస్తే పనికాదన్నారు. కొన్ని విషయాలు నేను బయటకు చెప్పలేకపోతున్నా అని గవర్నర్ అంటుందన్నారు. బయటకు చెప్పకపోతే ప్రజలకు ఎలా తెలుస్తుందన్నారు. కెసిఆర్‌ను జైలులో పెడతామని అమిత్ షా పదేపదే మా చెవులు చిల్లులు పడేలా చెప్తున్నారని, కానీ ఎందుకు జైళ్లో పెట్టడం లేదన్నారు. కెసిఆర్ అవినీతి రిపోర్టును గవర్నర్ అమిత్‌షాకు ఇవ్వోచ్చు కదా అన్నారు. ప్రభుత్వం ఇదే విధంగా వ్యవహరిస్తే హాస్టల్ ముందు ధర్నా చేస్తామన్నారు. బిచ్చగాళ్ల ప్రభుత్వంలా మారిపోయిందన్నారు. పంజగుట్టలో ఉన్న అంబేడ్కర్ విగ్రహం తొలగించి మూడు సంవత్సరాలు అవుతుందన్నారు. తిరిగి మళ్లీ అక్కడ విగ్రహం పెట్టాలని అన్ని పార్టీల ఎంపిలకు, ఎమ్మెల్యేలకు లేఖలు రాస్తున్నామన్నారు. కొత్త పార్లమెంటు భవనానికి అంబేడ్కర్ పేరు పెట్టాలన్నారు.

# నరకానికి ఆనవాళ్లుగా మారిన హాస్టళ్లు

ట్విట్టర్‌లో పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** పేదబిడ్డలకు వసతిగృహాలు నరకానిక ఆనవాళ్లుగా మారాయని, హాస్టళ్లలో చావు డబ్బులు మోగుతున్నాయని పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా దేశానికే తెలంగాణ ఆదర్శమని కెసిఆర్ డప్పు కొట్టుకుంటున్నారన్నారు. ముఖ్యమంత్రి మీకు మానవత్వం ఉందా? ఉంటే చలించడం లేదు ఎందుకున్నారు.

# బిజెపిలోకి దివ్యవాణి.. ఎమ్మెల్యే ఈటలతో భేటీ

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** మాజీ టిడిపి నేత, సినీనటి దివ్య వాణి బిజెపిలో చేరనున్నట్లు తెలిసింది. ఈ మేరకు బిజెపి జాయినింగ్ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్‌ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసా రు. శామీర్‌పేటలోని ఈటల రాజేందర్ నివాసంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పార్టీలో చేరికకు సంబంధించి పలు అంశాలపై చర్చించినట్లు సమాచారం.

# రాష్ట్రంలో పరాకాష్టకు అవినీతి

శాంతిభద్రతలు క్షీణించాయి.. కుంటుపడిన అభివృద్ధి

పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో సరైన విధంగా పాలన జరగడం లేదని గవర్నర్ కామెంట్స్ చేశారన్నారు. రాజ్యాంగం ప్రకారం ఎన్నో అధికారాలు ఉన్న వ్యక్తి అసహనం వ్యక్తం చేయడం ఏమిటన్నారు. రాష్ట్రంలో అవినీతి, విచ్చలవిడితనం పెరిగి పోయిందన్నారు. గత గవర్నర్ నరసింహన్ కాళ్లు మొక్కి అధికారలు అన్ని నామ మాత్రంగా ఉండేదన్నారు. స్వయాన గవర్నర్ సరైన ప్రోటోకాల్ ఇవ్వడం లేదని, గౌరవం ఇవ్వడం లేదని ఎన్నో సార్లు చెప్పారన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షిణించాయన్నారు. కేంద్రం వెళ్లి వచ్చాక ఇందుకు సర్దుకు పోతున్నారన్నారు. గవర్నర్‌కే అవమానాలు కలుగుతుంటే ప్రజల పరిస్థితి అర్థం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం మధ్య లోపాయికారి ఒప్పందాలు ఉన్నాయన్నారు. రెండు పార్టీలు వేరేకాదు అన్నారు. గవర్నర్‌కు అవమానం కలుగుతుంటే కేంద్రం ఎందుకు స్పందించడం లేదన్నారు. ఇది చూస్తే పూర్తిగా అర్థమవుతుందన్నారు. కెసిఆర్, అమిత్ షా, మోడీ అంతా ఒక్కటే అన్నారు. గవర్నర్ ఆవేదన వ్యక్తం చేయడం బాధాకరం అన్నారు. తెలంగాణలో రాహుల్‌గాంధీ పాదయాత్రకు సంఘీ భావంగా అన్ని నియోజకవర్గకేంద్రాల్లో పాదయాత్రకు ఆదేశాలు ఇచ్చామని, కులాలకు, మతాలకు అతీతంగా రాహుల్‌గాంధీ పాదయాత్ర సాగుతుందన్నారు.

# తెలంగాణలో గ్రామపంచాయతీల పనితీరు భేష్

- రాష్ట్రానికి అసోం ప్రతినిధుల బృందం

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గ్రామ పంచాయతీల పనితీరు భేష్‌గా ఉందని అసోం రాష్ట్రానికి చెందిన పలువురు స్థానిక, మండల, జిల్లా ప్రతినిధులు తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా గ్రామ పంచాతీలలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూడటం సంతోషంగా ఉందన్నారు. జాతీయ గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ కోర్స్ డైరక్టర్ డా.ఎం. రవిబాబు నేతృత్వంలో గురువారం అసోం రాష్ట్రానికి చెందిన సుమారు 30 మంది ప్రజాప్రతినిధుల బృందం రంగారెడి జిల్లా కడ్తాల్ గ్రామపంచాయతీని సందర్శించారు. గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన రైతు వేదిక, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠదామాలు, అంతర్గత రోడ్లు, ఎల్ఈడి లైట్ల వ్యవస్థ, ఇతర అభివృద్ధి పనులను పరిశీలించారు. గ్రామ సర్పంచ్ కార్యాలయం సర్పంచ్ గూడూరు లక్ష్మి నరసింహారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసి సమావేశంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి గురించి వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ పరిధిలోఇ మహిళా సమైక్య సంఘాల పనితీరు వారికి లభిస్తున్న పథకాల గురించి అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ రాజేశ్వరితో చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుంచి అమలవుతున్న సంక్షేమ పథకాలు, కెసిఆర్ కిట్, ఉచిత విద్యుత్, రైతు బంధు, రైతు భీమా, ఫించన్లు తదితర వాటి గురించి వివరించారు. ఈ సందర్భంగా సుఖ్ దేవ్ శర్మ-మార్గరిటీ అంచోలిక్ పంచాయతీ, జ్యోతి కుమార్-బెజరా అంచలోక్ పంచాయతీ ప్రసిడెంట్‌లు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మరెక్కడ లేవన్నారు. దీనివల్ల నిరుపేదలు లబ్ధిపొందు తున్నార న్నారు. కడ్తాల్ గ్రామపంచాతీ సర్పంచ్, పాలకమండలి అభివృద్ధి పథంలో దూసుకు పోతుందంటూ వారు ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా పంచాయతీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు, ఇతర గ్రామపంచాతీలకు మోడల్‌గా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో అస్సాం ప్రజాప్రతినిధులు కామాఖ్య ప్రసాద్‌బాబు, చిత్రలేఖ, దురస్, సోన, స్థానిక ప్రజాప్రతినిధులు ఉప సర్పంచ్ రామకృష్ణ వార్డు సభ్యులు మల్లయ్య, బిక్షపతి, మహేష్, మమత, దీపికారెడ్డి, నాయకులు రామచంద్రయ్య, అశోక్ శ్రీను, వెంకటయ్య, నాగార్జున, సురేష్, మహేష్, కార్యదర్శి ప్రసాద్ పాల్గొన్నారు.



# సిబిఐ కేసుల తర్వాతే ఇడి కేసుల విచారణ

### తెలంగాణ హైకోర్టులో ఎపి సిఎం జగన్‌కు ఊరట

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 8:** వైసీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గురువారం భారీ ఊరట లభించింది. జగన్‌పై నమోదైన సిబిఐ, ఈడీ కేసుల్లో తొలుత సిబిఐ కేసులపైనే విచారణ జరపాలని, ఆ తర్వాతే ఈడీ కేసులపై విచారణ సాగించాలని తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారన్న ఆరోపణలకు సంబంధించి జగన్‌పై తొలుత సిబిఐ కేసులు నమోదు చేయగా.... ఆ కేసుల ఆధారంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) కూడా కేసులు నమోదు చేసింది. ఆ కేసుల్లో ఇప్పటికే చార్జిషీట్లు దాఖలు కాగా, ఈ కేసులపై తుది విచారణలు నాంపల్లి కోర్టులో మొదలు కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో తొలుత సిబిఐ కేసులపై విచారణ సాగాలని, ఆ తర్వాత ఈడీ కేసులపై విచారణ సాగాలని జగన్ సహా ఈ కేసులో నిందితులుగా ఉన్న వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి, జగతి పబ్లికేషన్స్, భారతి సిమెంట్స్ పిటీషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్లపై విచారణ చేపట్టిన నాంపల్లిలోని సిబిఐ ప్రత్యేక కోర్టు సిబిఐ కేసుల కంటే ముందుగా ఈడీ కేసులపైనే విచారణ చేపట్టనున్నట్లు తీర్పు చెప్పింది. ఈ తీర్పును విజయసాయిరెడ్డి, జగతి పబ్లికేషన్స్, భారతి సిమెంట్స్ తెలంగాణ హైకోర్టులో సవాల్ చేశాయి. ఈ పిటీషన్లపై ఇప్పటికే విచారణ ముగించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ గురువారం కీలక తీర్పును వెలువరించారు. ఈ వ్యవహారంలో సిబిఐ ప్రత్యేక కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టు కొట్టివేసింది. అంతేకాకుండా ఈడీ కేసుల కంటే ముందుగా సిబిఐ కేసులపైనే విచారణ చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది. ఒకవేళ రెండు దర్యాప్తు సంస్థలు నమోదు చేసిన కేసులపై ఒకేసారి విచారణ జరిగితే.... తొలుత సిబిఐ కేసుల్లో తీర్పు వెలువరించిన తర్వాతే ఈడీ కేసుల్లో తీర్పు వెలువరించాలని సూచించింది. సిబిఐ కేసులు కొట్టివేతకు గురైతే...ఈడీ కేసులే ఉండబోవని కూడా హైకోర్టు అభిప్రాయపడింది.

# విద్యుత్ కొరత కట్టడికి అణువిద్యుత్ కేంద్రాలు

- పవన విద్యుదుత్పత్తికి అత్యధిక నిధులు
- ప్రధానిగా రెండోరోజు లిజ్‌ట్రస్ నిర్ణయాలు



**లండన్, సెప్టెంబరు 8:** బ్రిటన్ కొత్తప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన లిజ్‌ట్రస్ ముందు ఇంధనభారం తగ్గించేందుకుకృషిచేస్తున్నారు. ఇంధన సరఫరాలో లోపం లేకుండా సాధ్యమైనంతగా ఎక్కువ విద్యుత్ ఉత్పత్తి పవన విద్యుత్‌ను కూడాప్రోత్సహించడంతోపాటు అణువిద్యుత్‌కేంద్రాల నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నారు. దేశీయంగా విద్యుత్‌ధరలను నియంత్రించాలని నిర్ణయించారు. ఇళ్లకు, వ్యాపార సంస్థలకు కూడా తగ్గిచడంవల్ల జీవన వ్యయం సంక్షోభం లేకుండా ఉంటుందని ప్రధాని చెపుతున్నారు. రెండేళ్లపాటు విద్యుత్‌ధరల హామీ అంటే సగటున ఒక్కొక్క కుటుంబం బిల్లులు 2500 పౌండ్లకు మించి ఉండకూడదని చెప్పారు. డాలర్లలోచూస్తే ఏడాదికి 2872 డాలర్లు మించకూడదని నిర్ణయించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం 3500 పౌండ్లు అంటే డాలర్లలో నాలుగువేల డాలర్లకుపెరిగాయి. అక్టోబరులో అయితే గత ఏడాది ఇదేనెలలో ఉన్న విద్యుత్ బిల్లులకు రెట్టింపు అయ్యాయి. ఉక్రెయిన్ రష్యా యుద్ధం కారణంగా బిల్లులు ఆకాశాన్ని చేరుతున్నట్లుబ్రిటన్‌పౌరులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. దీనికితోడు కొవిడ్19, బ్రెగ్జిట్ అనంతరపరిణామాలు కూడా కొంతకారణం అయ్యాయి. సంక్షోభానికి మూల కారణాలను అన్వేషించి అన్నింటిని అధిగమించేందుకు కృషిచేస్తున్నట్లు ప్రధాని లిజ్‌ట్రస్ వెల్లడించారు. వ్యాపార వాణిజ్యసంస్థలు, ప్రభుత్వ సంస్థలు ఆసుపత్రులు, పాఠశాలలకు కూడా ఈ మద్దతు లభిస్తుందని, ఆరునెలలనుంచి రెండేళ్లకు మించకుండా తోడ్పాటు ఉంటుందని చెప్పారు. ఈకోత విధించడంవల్ల బ్రిటన్‌లో ద్రవ్యోల్బణం పెరుగుదలతగ్గుతుందని, నాలుగునుంచి ఐదు పర్సంటేజి పాయింట్లు తగ్గించగలమని ఆమె చెప్పారు. ప్రస్తుతం జులైలో ద్రవ్యోల్బణం 10.1శాతంగా ఉంది. ఈ ఏడాదిచివరినాటికి 13శాతానికి చేరుతుందన్న ఆందోళనలు లేకపోలేదు. ధరల నియంత్రణ వల్ల ఇపుడు 116 బిలియన్ డాలర్లకు భ్రుత్వ భారం పెరుగుతుందని అన్నారు. అలాగే చమురుకంపెనీల లాభాలపై విండ్‌ఫాల్ ట్యాక్స్ విధించడానికి లిజ్‌ట్రస్ వ్యతిరేకించారు. ట్రెజరీ నిధులనుంచే ఈ భారం భరిస్తామన్నారు. అంతేకాకుండా ఇంధన కొరత లేకుండాచూసేందుకుగాను ఉత్తర సముద్రంలో మరింతగా చమురు గ్యాస్ అన్వేషణను ప్రోత్సమించాలనినిర్ణయించారు. ఇటీవలికాలంలో పవన విద్యుత్‌కు ఎక్కువ నిధులు కేటాయించిన బ్రిటన్ మరింతగా అణువిద్యుత్‌కేంద్రాలునిర్మించడంద్వారా ఈ కొరతను అధిగమించవచ్చని భావిస్తున్నారు. ఉక్రెయిన్‌పై రష్యా దాడిని ప్రారంభించినప్పటినుంచి బ్రిటన్ రాజకీయ నిర్ణయాలకారణంగా ఇంధన సరఫరాకు కొరత ఏర్పడింది. చైక సహజవాయు సరఫరాను కూడా బ్రిటన్‌కు రష్యా నిలిపివేసింది. కేవలం రష్యాగ్యాస్, చమురుపైనే ఈ దేశంలో ఏళ్లతరబడి ఫ్యాక్టరీలు, విద్యుత్ నడిచింది. అయితే సహజవాయువును ఎక్కువగా నార్వేనుంచి కొనుగోలుచేస్తోంది. రష్యానుంచి సరఫరా కూడా తగ్గడంతో ఇటీవలికాలంలోబ్రిటన్‌లో విద్యుత్‌కరొత భారీగా ఏర్పడింది.

## రాష్ట్రాలు పన్నులు తగ్గించకపోవడం వల్లే

# ఆ రాష్ట్రాల్లో అధిక ద్రవ్యోల్బణం

### కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** ధరల పెరుగుదలకు కేంద్రమే కారణం అనడం సహేతుకం కాదని, ఇప్ప టికీ కొన్ని రాష్ట్రాలు పెట్రోడీజిల్‌లపై పన్నులు తగ్గించలేదని, ఈకారణంగా ఆరాష్ట్రాల్లో జాతీయ సగటుకంటే ఎక్కువ ద్రవ్యోల్బణం నమోదవు తున్నదని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. అందువల్లనే కేంద్ర రాష్ట్రాలు పరస్పర సహకారంతో ధరల పెరుగుదలను నియంత్రించాల్సిన అవసరం ఉందని సూచించారు. కేంద్రం పెట్రోలుపై పన్నులను రెండు సందర్భాల్లో తగ్గించిందని, అంతర్జాతీయంగా ధరలు పెరుగుతున్నా కేంద్రం పెట్రోడీజిల్‌పై ధరలు తగ్గించిందన్నారు. అయితే ఇప్పటికి ఎక్కువ రాష్ట్రాలు తమతమ పరిధిలో ఎలాంటి ఉపశమనం కల్పించలేదని, అందువల్లనే ఆ రాష్ట్రాల్లో ద్రవ్యోల్బణంపెరుగుతోందన్నారు. ద్రవ్యోల్బణం రాష్ట్రాలవారీగా ఎంతో తేడా చూపిస్తోందని, ఇందుకు అనేకకారణాలున్నాయన్నారు. ముఖ్యంగా అయితే అక్కడ పన్నులు తగ్గించకపోవడంవల్లనే ద్రవ్యోల్బణభారం పెరుగుతున్న దన్నారు. అందువల్లనే ఆహారసంబంధిత ఉత్పత్తులు, ఆహారధాన్యాల కదలికలకు ఎక్కువ వెచ్చించాల్సి వస్తోందన్నారు. కీలకద్రవ్యోల్బణం జనవరి నుంచి 6.8శాతంగా ఉందని, 14 రాష్ట్రాలు, మూడు కేంద్రపాలితప్రాంతాల్లో జాతీయ సగటుకంటే ఎక్కువ ద్రవ్యోల్బణం నమోదుచేసాయన్నారు. జమ్ముకాశ్మీర్ రాష్ట్రంకూడా వీటిలో ఉందన్నారు. ఎక్కువరాష్ట్రాల్లో ఏడుశాతంకంటే ఎక్కువ ఉందని మంత్రి వివరించారు.

# కేంద్ర హోంమంత్రి ముంబయి పర్యటనలో భద్రతాలోపం

- అనుమానాస్పదవ్యక్తిని అరెస్టు చేసిన పోలీసులు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** కేంద్ర హోంమంత్రి పర్యటనలో భద్రతా లోపం వెలుగు చూసింది. ఈ వారం మొదట్లో మహారాష్ట్ర రాజధాని ముంబయికి వచ్చిన కేంద్రమంత్రి అమిత్ షా పర్యటనలో భద్రతా వైఫల్యం బయటపడిందని పోలీసులు వెల్లడించారు. హోంశాఖ అధికారినని చెప్పుకొంటూ అమిత్‌షా వెంటే తిరిగిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు చెప్పారు. ఈ వారం కేంద్ర హోం మంత్రి రెండు రోజుల పాటు ముంబయి పర్యటనకు వెళ్లారు. అక్కడ బిజెపి నేతలతో సమావేశమై పార్టీ తదుపరి కార్యాచరణపై చర్చించారు. ఆ పర్యటన ముగిసింది. అయితే ఈ పర్యటనలో ఓ భద్రతా వైఫల్యాన్ని గుర్తించారు. ఓ వ్యక్తి హోం మంత్రిత్వశాఖ ఐడి కార్డు ధరించి భద్రతా బృందంలో కనిపించాడు. కొన్ని గంటలపాటు అమిత్‌షాకు దగ్గర్లోనే చక్కర్లు కొట్టాడు. అయితే అతడి తీరు అనుమానాస్పదంగా ఉండటంతో అధికారులు వెంటనే ముంబయి పోలీసులకు సమాచారం అందించారు. అతడి పేరు హేమంత్ పవార్. భద్రతా సిబ్బంది బృందంలో ఆ పేరు లేదని పోలీసుల విచారణలో వెల్లడయింది. ప్రస్తుతం ఆ వ్యక్తిని అరెస్టు చేసి, అయిదు రోజులపాటు కస్టడీకి తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ఎంపి అనుచరుడినని అతడు చెప్పుకొన్నట్లు తెలిపారు. అయితే అతడు ఏ ఎంపి పేరు చెప్పి అక్కడికి వెళ్లాడనే వివరాలు తెలియరాలేదు. కొద్ది నెలల క్రితం ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని మహారాష్ట్ర ప్రభుత్వం కూలిపోయి శివసేన అసమ్మతి నేత ఏక్‌నాథ్ షిండే అధికారాన్ని చేపట్టారు. ఈ ప్రభుత్వ మార్పిడి నేపథ్యంలో మొదటిసారి అమిత్ షా ముంబయిలో పర్యటించారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 6,381..

# మృతులు 19 మంది

### దేశంలో మొత్తం బాధితులు 4,44,76,056

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 8:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 6381 కేసులు నమోదయ్యాయి. 19మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,44,76,056కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,39,00,204మంది కోలుకోగా 47,763మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,090కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.71 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,07,366కి చేరగా, 79,52,049మంది వరకు కోలుకున్నారు. 1,48,274మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,65,407కి చేరింది. అందులో 66,83,863 మంది కోలుకున్నారు. 70,885మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,56,428కి చేరింది. అందులో 40,11,449 మంది కోలుకున్నారు. 40,253మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,71,924కి చేరింది. అందులో 35,28,941 మంది కోలుకున్నారు. 38,038మంది మరణించారు.

# గవర్నర్ తమిళిసై వ్యాఖ్యలపై కవిత మండిపాటు

### తెలంగాణ మంత్రుల ఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 8:** తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ రాజ్‌భవన్‌ను రాజకీయ వేదికగా మార్చారని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. గవర్నర్ వ్యాఖ్యలపై స్పందిస్తూ ఆమె ట్వీటర్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వాన్ని, సిఎం కెసిఆర్‌ను అపఖ్యాతి పాల్జేసేందుకు గవర్నర్ ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. తప్పుడు ప్రచారంతో తెలంగాణ ప్రజల మన్ననలు పొందుదామనుకున్న బిజెపి... గవర్నర్ ద్వారా ఇలాంటి ప్రకటనలు చేయిస్తోందని కవిత ఆరోపించారు. తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ వ్యాఖ్యలపై తెలంగాణ మంత్రులు మండిపడుతున్నారు. గవర్నర్ పరిధి దాటి ప్రవర్తిస్తున్నారని మంత్రి సత్యవతి రాథోడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎం రాజ్‌భవన్‌కు ఎప్పుడు రావాలనేది ఆయన ఇష్టం అని మంత్రి తెలిపారు. గవర్నర్ బిజెపి ప్రతినిధిగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. గవర్నర్ రాజకీయాలు మాని, తన పని తాను చేసుకోవాలని హితవు పలికారు. గవర్నర్ వ్యాఖ్యలపై మంత్రి జగదీష్‌రెడ్డి మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎంపై ఆరోపణలు చేయడం గవర్నర్‌కు ఫ్యాషన్‌గా మారిందని ధ్వజమెత్తారు. నిత్యం వార్తల్లో ఉండేందుకు గవర్నర్ ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. బిజెపికి లబ్ది చేకూర్చేందుకు గవర్నర్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గవర్నర్ తమిళిసై డైరెక్షన్‌లో పనిచేస్తున్నారని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు విమర్శించారు. గవర్నర్‌గా ఆమె చేష్టలు ప్రజలను బాధపెడుతున్నాయని అన్నారు. హుందాగా ప్రవర్తించాలని గవర్నర్‌ను కోరుతున్నట్లు తెలిపారు. తమిళిసై రాష్ట్రంలో బిజెపి కార్యకర్తలా వ్యవహరిస్తూ, ఆ పార్టీ నాయకులతో సమావేశాలు, చర్చలు జరుపుతున్నారని మండిపడ్డారు. గవర్నర్ వ్యవస్థను కించపరుస్తుండటం వల్లనే తమిళిసైకి తగిన గౌరవం దక్కడం లేదని అన్నారు.

# బ్రిటన్ క్వీన్ ఎలిజబెత్ ఇకలేరు

≫ క్రటించింది. 1952లో ఎలిజబెత్‌రాణి సింహాసనం అధిష్టించారు. అప్పటినుంచి ఆమె పాలనలో ఎంతో సామాజిక మార్పులనుసైతం తీసుకువచ్చారు. ఇపుడు ఆమె మరణంతో ఆమె పెద్దకుమారుడు, మాజి వేల్స్ యువరాజు కింగ్ ఛార్లెస్‌గా సింహాసనంపైకి వస్తారు. బ్రిటన్‌దేశ రాజుగానే కాకుండా 14 కామన్వెల్త్‌దేశాలకు సైతం పాలకుడిగా ఆయన వ్యవహరిస్తారు. ముందురోజునుంచే ఎలిజబెత్‌రాణి ఆరోగ్యం క్షీణించిందని, ప్రస్తుతం ఆమెను వైద్యపర్యవేక్షణలోనే కొనసాగించాలని బకింగ్‌హాంప్యాలెస్ వైద్యనిపుణులు సూచించారు. అందువల్లనే ముందురోజు ఆమె బ్రిటన్‌మ ంత్రులతో నిర్వహించాల్సిన సమావేశానికి విడియో కాన్ఫరెన్స్‌ద్వారా పాల్గొనాలని భావించినా వైద్యులసూచనమేరకు నిలిచిపోయారు. ప్రస్తుతం ఆమె నడవడం, లేచి నిలబడటం కూడా కష్టంగానే ఉన్నందున వైద్యులపర్యవేక్షణ తప్పదని కూడా సూచించడంతో ఆమె కుటుంబసభ్యులు మొత్తం స్కాట్‌ల్యాండ్‌లోని బల్మోరల్ క్యాజిల్‌కు చేరుకున్నారు. ప్రిన్స్ విలియమ్, ప్రిన్స్ ఆండ్రూ, ప్రిన్స్ ఎడ్వర్డ్ ఆయన భార్య సోఫీ తదితర మొత్తం కుటుంబసభ్యులు బల్మోరల్ క్యాజిల్‌కు చేరుకున్నారు. సాయంత్రం నాలుగు గంటలకే రాయల్ కుటుంబసభ్యులను తీసుకువస్తున్న విమానం అబెర్డీన్ ఎయిర్‌పోర్టుకు చేరుకుంది. గంట తర్వాత మొత్తం అందరూ ఎలిజబెత్ నివసిస్తున్న ఎస్టేట్‌కు చేరుకున్నారు. ప్రిన్స్ హ్యారీ కూడా తన అధికారిక కార్యక్రమాలన్నింటినీ రద్దుచేసుకుని స్కాట్‌లాండ్‌కు వేరుగా వచ్చిచేరారు.

2015లోనే ఎలిజబెత్‌రాణి తన ముత్తవ్వ విక్టోరియా రాణికంటే సుదీర్ఘకాలం కొనసాగిన బ్రిటన్‌చక్రవర్తిగా రికార్డుసాధించారు. ఈ ఏడాది ఆమె ప్రపంచంలోనే సుదీర్ఘకాలం కొనసాగిన రెండవ చక్రవర్తిగా కొనసాగారు. ఈఏడాదిలోనే ఎలిజబెత్‌రాణి వజ్రోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈవేడుకల్లోకూడా ఆమె ప్యాలెస్ బాల్కనీనుంచి మాత్రమే కనిపించారు. ఆమె హయాంలో కొన్ని అతిపెద్ద రాయల్‌కుంభకోణాలు కూడా ఆమె ఎదుర్కొన్నారు. ఛార్లెస్ దయానాల విడాకులు, తన రెండోకుమారుడు ప్రిన్స్ ఆండ్రూ జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో సంబంధాలు, రాణివాసం నుంచి ప్రిన్స్ హ్యారీ, మేఘన్ మార్కెల్‌లు నిష్క్రమించడం వంటి సంఘటనలు ఆమెను బాధించాయి.

అప్పటి యుఎస్ అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెన్నెడీ హత్యనుంచి చంద్రగ్రహంపైకి వ్యోమగాముల పయనం, బెర్లిన్‌వాల కూల్చివేత, కొవిడ్‌మహమ్మారి వంటి వాటిని అన్నింటినీ ఆమె చవిచూసారు. బ్రిటన్ మహారాణిగా ఆమె 14 మంది ప్రధానమంత్రులను చూసారు. విన్‌స్టన్ చర్చిల్‌నుంచి నేటి లిజ్‌ట్రస్‌వరకూ ఎలిజబెత్‌రాణి హయాంలోప్రధానులుగా పనిచేసినవారే. ఆమె భర్త ప్రిన్స్ ఫిలిప్ 2021 ఏప్రిల్ 21వ తేదీ 73 వ ఏట కన్నుమూసారు. బ్రిటన్‌కొత్తప్రధాని లిజ్‌ట్రస్ ఆమె కేబినెట్ మంత్రుల ముందురోజే ఎలిజబెత్‌రాణిని కలుసుకున్నారు. గురువారం ఆమె మరణించారని తెలిసి లిజ్‌ట్రస్ ప్రగాఢ సంతాపం వ్యక్తంచేసారు.

# నిరుపేదల సంతృప్తి జీవనమే జగన్ సంక్షేమం

### ఎపి పౌరసరఫరాల మంత్రి వెంకటనాగేశ్వరరావు

**నరసాపురం - ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రతి పేదవాడు పెదాలపై చిరునవ్వుతో సుఖప్రదమైన జీవితాన్ని గడుపుతూ సంతృప్తిగా ఉండాలనేదే జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని అనేక సంక్షేమ కార్యక్రమాల అమలుకు ప్రధాన ఉద్దేశ్యమదేనని రాష్ట్ర పౌరసరఫరాల శాఖామంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు అన్నారు. గురువారం నరసాపురం మండలం, లింగనబోయినచర్ల గ్రామంలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. తొలుత గడపగడపకు కార్యక్రమంలో పాల్గొని మంత్రి పలు వాడల్లో ప్రజలతో మాట్లాడారు. ఏళ్ల తరబడి నెలకొన్న సమస్యలను సచివాలయ వ్యవస్థ ద్వారానూ వాలంటీర్స్ వ్యవస్థ ద్వారానూ ముఖ్యమంత్రి ఈ మూడేళ్లల్లో లక్షలాది సమస్యలను పరిష్కరించడం జరిగిందని గ్రామంలో గానీ పట్టణంలో గానీ ఏ ఒక్కరు కూడా ఇవాళ ఆఫీసుల చుట్టూ తిరిగే పనిలేకుండా పైసా లంచం ఇవ్వకుండా న్యాయంగా అతనికి అందాల్సిన సంక్షమాన్ని అందుకో గలుగుతున్నారంటే అందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విధానాలు అమలు చేస్తున్న పథకాలే కారణమన్నారు. గ్రామంలో రూ.22 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని రూ.32 లక్షలతో నిర్మించిన పశువైద్య డిస్పెన్సరీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. జెజెఎం నిధులు రూ.90 లక్షలతో ఇంటింటికి కుళాయి పైప్ లైన్ పనులకు ఆయన భూమిపూజ చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు, జిల్లాపరిషత్ చైర్మన్ కవురు శ్రీనివాస్, నరసాపురం చైర్‌పర్సన్ బర్రె వెంకటరమణ, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# నేను ఎవరినీ లెక్కచేయను

≫ గిరిజన ప్రజల ఆరాధ్య దైవం సమ్మక్క, సారలమ్మ దగ్గరకు చేరానని గవర్నర్ తమిళిసై తెలిపారు.

రాష్ట్రంలో ఉన్న అనేక గిరిజన ప్రాంతాలను విజిట్ చేసి సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నం చేసినట్లు చెప్పారు. పౌష్టికాహారం లోపంతో బాధపడుతున్న పిల్లల పట్ల బాధ్యతగా పనిచేశామన్నారు. యూనివర్సిటీలను సందర్శించిర విద్యార్థుల ఇబ్బందులపై సిఎంకు లేఖ రాశామని చెప్పారు. వరద ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలను సందర్శించి ప్రభుత్వానికి వివరాలు అందించినట్లు గవర్నర్ తమిళిసై పేర్కొన్నారు. ప్రభుత్వం గౌరవం ఇవ్వకపోయినా తాను పనిచేస్తానన్నారు. రాష్ట్రంలో పేదల కోసం పనిచేస్తూనే ఉంటాను, మేడారం వెళ్లేందుకు హెలికాప్టర్ అడిగితే ఇవ్వలేదు. కనీసం సరైన సమాచారం కూడా ప్రభుత్వం ఇవ్వలేదు, గవర్నర్ ప్రోటోకాల్‌ను తుంగలో తొక్కారని, రాజ్‌భవన్‌పై వివక్ష చూపుతున్నారని, సమస్యలు ఉంటే నాతో మాట్లాడొచ్చని పేర్కొన్నారు. ఎట్‌హోమ్‌కు వస్తానని సిఎం రాకపోవడం కరెక్టేనా? వాస్తవాలు ప్రజలకు తెలియాలని చెబుతున్నానన్నారు. రిపబ్లిక్ డేకు జెండా ఎగరవేసే అవకాశం కల్పించలేదన్నారు. ప్రతిష్ఠాత్మకమని ప్రభుత్వం ప్రకటించుకునే పెద్దాసుపత్రి డైరెక్టరే చికిత్స కోసం ప్రైవేటు ఆసుపత్రికి పరుగులు తీయడం ఏమిటని గవర్నర్ తమిళిసై అన్నారు. నిమ్స్ డైరెక్టర్ కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకుంటే, ప్రభుత్వ ఆసుపత్రులు ఎంత అధ్వాన్న పరిస్థితుల్లో ఉన్నాయో అర్థమవుతోందని ఆమె వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్ర సమస్యలు పరిష్కరించుకునేందుకు సిఎం కెసిఆర్ అన్ని అవకాశాలను వదులుకుంటున్నారని ఆమె ఆరోపించారు. కేంద్రం వివక్ష చూపుతోందని పదే పదే చెబుతున్న కెసిఆర్ దక్షిణాది రాష్ట్రాల సిఎంల సమావేశానికి ఎందుకు వెళ్లలేదన్నారు. సమస్యలను ఎందుకు ప్రస్తావించలేదని ప్రశ్నించారు. కేంద్రంతో బ్లేమ్ గేమ్ ఆడటం మంచిది కాదని స్పష్టం చేశారు. ఆసుపత్రులు, హాస్టళ్లలోని నెలకొని ఉన్న సమస్యల గురించి మాట్లాడితే ట్రోల్ చేస్తున్నారని, అది కరెక్ట్ కాదని అన్నారు. తనకు వ్యక్తిగతంగా ఎలాంటి గౌరవం ఇవ్వకున్నా పర్వాలేదన్న గవర్నర్ ... కనీసం గవర్నర్ పదవికైనా గౌరవం ఇవ్వాలని కోరారు. తాను ఏం మాట్లాడినా రాజకీయం అంటున్నారని, రాజకీయం లేనిది ఎక్కడో చెప్పాలని ప్రశ్నించారు. రాజ్‌భవన్ ఏమైనా అంటరాని స్థలమా అని గవర్నర్ తమిళిసై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి సమస్యపై సిఎంకు లేఖలు రాస్తూనే ఉన్నానని చెప్పారు. నిద్రపోతున్నట్లు నటించేవాళ్లను ఏం చేయలేమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నతమైన గవర్నర్ పదవిని గౌరవించడం లేదని, ఎన్ని అడ్డంకులు వచ్చినా నిర్మలమైన మనసుతో ముందుకు సాగుతానని ఆమె స్పష్టం చేశారు. రాజ్‌భవన్‌లో రాజ్యాంగ పదవుల్లో ఉన్న వారి ఫోటోలు ఉంచాలని... ఫోటో లేకపోవడం వల్లే రాజ్‌భవన్‌కు రావడం లేదంటే రేపే రాజ్‌భవన్‌లో పెట్టిస్తానని చెప్పారు. కోవిడ్ సమయంలో ప్రజలను ఆదుకున్నామని, ఆదివాసీల కోసం 6 గ్రామాలను దత్తత తీసుకున్నామని, గిరిజనుల ఆర్థిక పరిపుష్టి కోసం కోడి పల్లలను పంపిణీ చేశామన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో రెడ్‌క్రాస్ ద్వారా సేవ చేశామని, పేద విద్యార్థులకు ల్యాప్‌ట్యాప్‌లు అందజేశామన్నారు. శాసనసభలోనూ గవర్నర్ ప్రసంగాన్ని పక్కన పెట్టారని ఆమె గుర్తు చేశారు. గవర్నర్ ప్రతి అంశాన్ని ఒప్పుకోవాలనో, అన్నింటినీ పక్కన పెట్టాలనో అనుకోకూడదని, రాజ్యాంగపరంగా సమస్యలు రాకుండా చూసుకోవాల్సి ఉంటుందన్నారు. రాజ్‌భవన్‌ను అవమానించడం, గవర్నర్ పట్ల ప్రోటోకాల్ ఉల్లంఘన తదితర అంశాలు తెలంగాణ చరిత్ర పేజీలో నిలిచిపోతాయన్నారు. తాను చేపట్టిన కార్యక్రమాల్లో ఎలాంటి రాజకీయం వ్యక్తిగత ఉద్దేశాలు లేని, గౌరవం ఇచ్చినా ఇవ్వకపోయినా నా విధులు నిర్వర్తిసానని, నా జీవతం ప్రజల కోసమేనని చెప్పారు.

# కుండపోత

≫ చేసుకుని, ఆస్తి నష్టంతో పాటు ప్రాణ నష్టం కూడా జరిగింది. సెప్టెంబర్ గండం గుర్తుకు రావడంతో నగర ప్రజల్లో వణుకు మొదలైంది. ఈ నేపథ్యంలో నగరంలో వర్షాల బీభత్సం నుంచి ప్రజలను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం హై అలర్ట్‌ను ప్రకటించింది. ఈమేరకు జిహెచ్‌ఎంసీ నగంరలో 19,20 డిజాస్టర్ మేనేజ్‌మెంట్ల రంగంలోకి దింపింది. నగర ప్రజలను జిహెచ్‌ఎంసీ అప్రమత్తం చేసింది. భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ప్రజలు బయటకు రావద్దని జిహెచ్‌ఎంసీ హెచ్చరించింది. పలు చోట్ల ట్రాఫిక్ జామ్ అయింది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్‌లోనూ ఈదురు గాలులతో కూడిన వాన కురిసింది. గురవారం మధ్యాహ్నం నుంచి ఏదోక సమయంలో నగరంలో వర్షం కురిసన నేపథ్యంలో చాలచోట్ల రోడ్లన్నీ జలమయమయ్యాయి. దీంతో రంగంలోకి దగిన జిహెచ్‌ఎంసీ సిబ్బంది చాలా చోట్ల నిలిచిపోయిన నీటిని తరలించే పనిలో పడ్డారు. ట్రాఫిక్ జామ్ కాకుండా ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తం అయ్యారు. గణేషుడి విగ్రహాల నిమజ్జనం దరిమిలా... వర్షాలకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందునా అప్రమత్తంగా ఉండాలని అధికారులు ప్రజలకు సూచించారు. హైదరాబాద్‌లో గురువారం రాత్రి లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. డ్రైనేజీలు పొంగి పొర్లాయి. రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. బస్తీలు, కాలనీలో వర్షపు నీరు పారుతోంది. పలుచోట్ల ఇళ్లలోకి నీరు చేరింది. మరికొన్ని చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. రోడ్లపై వర్షపు నీరు ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మరోవైపు నగరంలో గణేష్ నిమజ్జనాలకు అంతరాయం కలుగుతోంది. కొన్ని చోట్ల వర్షంలోనే గణేశ్ విగ్రహాలకు శోభాయాత్ర నిర్వహిస్తున్నారు. కొన్ని చోట్ల రోడ్లపై వృక్షాలు పడిపోవడంతో జిహెచ్‌ఎంసీ సిబ్బంది వాటిని తొలగించింది. అత్యవసరమైతే తప్ప ప్రజలు ఎవరూ బయటకు రావొద్దని అధికారులు సూచించారు.


# 65 లక్షలు దాటేసిన వైరస్ మృతులు



### ప్రపంచంలో 61.22 కోట్లకు పెరిగిన కరోనా కేసులు

**జెనీవా, సెప్టెంబరు 8:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లోనే 3.32 లక్షలకేసులు వెలుగులోకి వచ్చాయి. ప్రతి పదిలక్షల జనాభాలో 78,540 మందికి వైరస్‌సోకుతుంటే వారిలో 835.2 మంది చనిపోతున్నారు. ప్రపంచదేశాల్లో గురువారం నాటికి 61.22 కోట్లమందికి వైరస్‌సోకి 65.10 లక్షలమంది చనిపోయారు. మరో 41,903 మందిపరిస్థితి ఆందోళనగామారింది. రికవరీలు 58.99 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.57 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22.28 కోట్లకేసులు వెలుగులోకిరాగా వాటిలో 19.07 లక్షలమరణాలున్నట్లు తేలింది. మరో 9052 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.69 కోట్లకుపైగా నమోదుకాగా మరో 40.35 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 11.49 కోట్లకుపైగా కేసులు నమోదుకాగా వారిలో 15.27 లక్షలమంది చనిపోయారు. మరో 9072 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. రికవరీలు 10.89 కోట్లకుపైగానమోదుకాగా మరో 45.28 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 18.57 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 14.71 లక్షలమంది చనిపోయారు. మరో 12,215 మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 17.83 కోట్లకుపైగా నమోదుకాగా మరో 59.45 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.38 కోట్లమందికికరోనాసోకి 13.26 లక్షలమంది చనిపోయారు. మరో 10,418 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 6.18 కోట్లకుపైగానమోదుకాగా మరో 6.09 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లమందికి కరోనాసోకి వారిలో 2.57 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.15 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే ఇప్పటివరకూ 1.22 కోట్లమందికికరోనాసోకి 19,881 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.68 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోని ఐసియుల్లోనే కొనసాగుతూ వైరస్‌తో సతమతం అవుతున్నారు.

# అఫ్ఘాన్‌పై భారత్ ఘనవిజయం

## చివరిమ్యాచ్ విక్టరీతో ఆసియాకప్‌లో ముగిసిన భారత్ ప్రస్థానం

### 101 పరుగుల తేడాతో అఫ్ఘానిస్థాన్‌పై విజయం

### సుదీర్ఘవిరామం తర్వాత విరాట్‌కోహ్లి విశ్వరూపం: సెంచరీ నమోదు

**దుబాయి:** ఆసియాకప్‌నుంచి భారత్ చివరి మ్యాచ్ విజయంతో తన ప్రస్థానం ముగించింది. సూపర్‌ఫోర్‌లో ఎదురైన వరుసపరాజయాలకు అఫ్ఘనిస్థాన్‌పై సాధించిన విజయంతో చెక్‌పెట్టింది. సూపర్‌ఫోర్ మ్యాచ్‌లో గురువారం టీమిండియా 101 పరుగుల తేడాతో ఒకరకంగా చెప్పాలంటే ఓదార్పు విజయం నమోదుచేసింది. భువనేశ్వర్‌కుమార్‌కేవలం నాలుగు పరుగులు మాత్రమే ఇచ్చి ఐదు వికెట్లు తీసాడు. దాంతో అఫ్ఘనిస్తాన్ 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లకు 1011 పరుగులుమాత్రమేచేసింది. ఇబ్రహీం జద్రాన్ 64 పరుగులతో నాటౌట్‌గానిలిచి పర్వాలేదనిపించాడు. అర్ష్‌దీప్‌సింగ్, అశ్విన్, దీపక్‌హుడా తలా ఒక వికెట్‌తీసారు. ఈ మ్యాచ్‌లో విజయం సాధించిన భారత్ సూపర్‌ఫోర్‌ను మూడోస్థానంతో ముగించింది. చెలరేగిన భువీ భారీ లక్ష్యంతోబరిలోకి దిగిన అఫ్ఘనిస్థాన్‌ను బెంబేలెత్తించాడు. బంతిని రెండువైపులా స్వింగ్‌చేస్తూ ఓపెనర్లు జజాయ్, గుర్బాజ్, కరీంజనత్, నజీబుల్‌జద్రాన్, ఒమర్జాయ్‌లనను పెవిలియన్‌కు చేర్చాడు. తన టి20 కెరీర్‌లో అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలు రికార్డుచేసాడు. ఇబ్రహీం మినహా మగిలిన ప్లేయర్లు విఫలం కావడంతో అఫ్ఘన్ లక్ష్యనికి చాలాదూరంగా నిలిచిపోయింది. అంతకుముందు బ్యాటింగ్‌లో ఏకంగా 1020 రోజుల సుదీర్ఘ విరామం తర్వాత విరాట్‌కోహ్లి మళ్లీ సెంచరీ అందుకున్నాడు. కోహ్లి 61 బంతుల్లో 122పరుగులుచేసి తన ఫామ్‌ను మరోసారి నిరూపించాడు. 12ఫోర్లు ఆరుసిక్సర్లను తనఖాతాలో వేసుకుని ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. టాస్‌ఓడి తొలుత బ్యాటింగ్‌చేసిన భారత్ 20 ఓవర్లలో రెండు వికెట్లకు 212 పరుగులుచేసింది. కెఎల్‌రాహుల్ 62 పరుగులచేసి అర్థసెంచరీతోరాణించాడు. కీలకమైన టాస్‌ను భారత్‌మరోసారి ఓడింది. అయితే రోహిత్, చాహల్, హార్థిక్‌లకు విశ్రాంతి ఇచ్చిన టీమిండియా వారిస్థానాల్లో దినేశ్‌కార్తీక్, అక్షర్‌పటేల్, దీపక్‌చాహర్‌లకు చోటిచ్చింది. ఓపెనర్‌గా బరిలోకి దిగిన కోహ్లి కెఎల్‌రాహుల్‌తోకలిసి జట్టును ముందుకు నడిపాడు. ఇద్దరు అదిరిపోయే షాట్లతో రెచ్చిపోయారు. మధ్యలో కోహ్లి ఇచ్చిన క్యాచ్‌ను బౌండరీ దగ్గర అఫ్ఘనిస్థాన్ ప్లేయర్ మిస్‌చేయడంతో ఊపిరిపీల్చుకున్న కోహ్లి ఆ తర్వాత మరింత దూకుడుగా ఆడాడు. వీరిద్దరూ తొలివికెట్‌కు 119 పరుగులుజోడించారు. తర్వాత రాహుల్‌పెవిలియన్‌కు చేరాడు. తొలి బంతినే సిక్సర్‌బాదిన సూర్యకుమార్ యాదవ్ తర్వాత బంతికే పెవిలియన్‌బాటట్టాడు. ఇక ఇక్కడినుంచి కోహ్లి తన బ్యాట్‌వేగం పెంచాడు. దొరికిన బంతిని క్లీన్ హిట్స్‌తో బౌండరీలు దాటించాడు. చూస్తుండగానే 80 మార్క్‌ను దాటుతూ 90ల్లోకిచేరిన కోహ్లి 94 పరుగులవద్ద ఉండగా భారీ సిక్సర్‌బాదిసెంచరీనిపూర్తిచేసాడు. చివరిసారిగా కోహ్లి 2019 నవంబరు 23న బంగ్లాదేశ్‌పై సెంచరీచేసాడు. సరిగ్గా 1020 రోజులతర్వాతమళ్లీ కోహ్లిసెంచరీని నమోదుచేయడంతో ఫాన్స్ సంతోషానికి అవధుల్లేవు. టి20ల్లో కోహ్లికి ఇదే తొలిసెంచరీ కావడం విశేషం.



## టి20 ప్రపంచకప్‌కు వార్మప్ మ్యాచ్‌లు

### బ్రిస్బేన్, మెల్‌బోర్న్ స్టేడియాల్లో జట్లు పోటీ

**ముంబై:** టి20 ప్రపంచకప్ 2022కి జట్లమధ్య వార్మప్‌మ్యాచ్‌ల షెడ్యూలును అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ గురువారం వెల్లడించింది. భారత్ టి20 ప్రపంచకప్‌లో ప్రారంభ మ్యాచ్‌కు ముందు వార్మప్ మ్యాచ్‌లలో న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలతో తలపడుతుంది. అక్టోబరు 23న మెల్‌బోర్న్ క్రికెట్‌గ్రౌండ్‌లో పాక్‌తో తొలి టి20 మ్యాచ్ భారత్ ఆడుతుంది. అంతకంటే ముందు భారత్ రెండు వార్మప్‌మ్యాచ్‌లను బ్రిస్బేన్‌లోని గబ్బాలోఆడుతుంది. అక్టోబరు 17న ఆస్ట్రేలియా, 19న న్యూజిలాండ్‌లతో వార్మప్ మ్యాచ్‌లలో అమీతుమీతేల్చుకోనుంది. అక్టోబరు 10నుంచే వార్మప్ మ్యాచ్‌లు ప్రారంభం అవుతున్నాయి. గ్రూప్‌స్టేజ్ తొలుత వార్మప్ మ్యాచ్‌లు ఆడతాయి. కాగా ఇప్పటికే సూపర్12లోకి ప్రవేశించిన 8 జట్లు తమ వార్మప్‌మ్యాచ్‌లను అక్టోబరు 17నుంచి 19వరకూఆడతాయి. ఇక సూపర్12కు అర్హత సాధించేందుకు రెండుగ్రూపుల్లో ఎనిమిది జట్లు పోటీపడతాయి. టి20 ప్రపంచకప్‌కు ముందు బ్రిస్బేన్, మెల్‌బోర్న్‌మాత్రమే వార్మప్ మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇస్తున్నాయి. టి20 ప్రపంచకప్‌లో మొత్తం 16 జట్లు పోటీపడతాయి. నమీబియా, నెదర్లాండ్స్, శ్రీలంక యుఎఇ, ఐర్లాండ్ స్కాట్లాండ్ వెస్టిండీస్, జింబాబ్వేలను రెండుగ్రూపులుగా విభజించారు. ఒక్కోగ్రూపునుంచి తొలిరెండుస్థానాల్లో నిలిచిన రెండుజట్లు సూపర్ 12రౌండ్‌కు వస్తాయి. ఇక సూపర్12లో అఫ్ఘనిస్తాన్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్, భారత్, పాకిస్థాన్, దక్షిణాఫ్రికాలతోపాటు క్వాలిఫయర్ రౌండ్‌లోగెలిచిన మరో నాలుగుజట్లు ఉంటాయి. మొత్తం12 జట్లను రెండుగ్రూపులుగా విభజించారు. ప్రతిగ్రూప్‌లో ఒక్కోజట్టు ఐదు మ్యాచ్‌లు ఆడుతుంది. అందులో టాప్2పొజిషన్‌లో ఉన్న రెండుజట్లు టి20 ప్రపంచకప్ 2022 సెమీఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. సెమీఫైనల్‌లోగెలిచినజట్లు ఫైనల్‌లో తలపడతాయి. ఫైనల్‌లో గెలిచినజట్టు విజేతగా నిలుస్తుంది.

## పాక్, అఫ్ఘాన్ ఫాన్స్ ఒకరిపై ఒకరు దాడులు

### ఉభయులను రెచ్చగొట్టిన చివరి ఓవర్ బంతులు

**షార్జా:** ఆసియాకప్ 2022 సూపర్4లో భాగంగా పాకిస్థాన్‌తో అఫ్ఘనిస్తాన్ తలపడిన మ్యాచ్‌లో అఫ్ఘనిస్తాన్ ఓటమి చెందడంతో ఆ ఓటమినిజీర్ణించుకోలేకపోయిన అఫ్ఘనిస్తాన్ ఫ్యాన్స్ స్టేడియంలోని కుర్చీలను విరిచి పాకిస్థాన్ ఫ్యాన్స్‌పైకి విసిరారు. దాంతో పాక్ ఫాన్స్‌కూడా ఎదురుదాడిచేస్తున్న విడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అయింది. అఫ్ఘనిస్థాన్‌టీమ్ ఫైనల్‌కి చేరాలంటే పాకిస్థాన్‌పై తప్పక గెలవాల్సి ఉంది. అయితే మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌చేసిన అఫ్ఘనిస్థాన్ టీమ్ ఆరువికెట్ల నష్టానికి 129 పరుగులేచేసింది. కానీ తర్వాత బౌలింగ్‌లో చెలరేగిన అఫ్ఘన్ బౌలర్లు పాకిస్థాన్‌కి చుక్కలు చూపించారు. పాక్‌టీమ్ 19ఓవర్లు ముగిసేసమయానికి 119/9తో ఓటమి అంచున నిలిచింది. అప్పటికి క్రీజులో నసీమ్‌షా, మహ్మద్ హోస్నేన్‌మాత్రమే ఉన్నారు. దాంతో గెలుపు తమదే అనే ధీమాలో కనిపించిన అఫ్ఘనిస్థాన్ ఫ్యాన్స్ స్టేడియాన్ని హోరెత్తించారు. దానికి మరోకారణం కూడా లేకపోలేదు. ఇన్నింగ్స్ 19వఓవర్‌లో తన వికెట్‌తీసిన అఫ్ఘనిస్తాన్ బౌలర్ పరీద్ అహ్మద్‌నిపాక్ హిట్టర్ ఆసిఫ్ ఆలీ బ్యాట్‌తోకొట్టేందుకువెళ్లడం కూడా అఫ్ఘన్ అభిమానులకు ఆగ్రహం రప్పించింది. దాంతో పాక్‌ఫ్యాన్స్‌పై కవ్వింపులకు దిగుతూ ముందే గెలుపు సంబరాలుచేసుకుంటూ కనిపించారు. పాక్ విజయానికి చివరి ఓవర్‌లో 11 పరుగులు అవసరం కాగా తొలి రెండు బంతుల్నీ నసీమ్‌షా సిక్సర్లుగా మలిచేసాడు. దాంతో ఆ ఓటమిని అఫ్ఘనిస్తాన్ ఫ్యాన్స్ జీర్ణించుకోలేకపోయారు. మైదానంలో పాకిస్థాన్ ఆటగాళ్లు పెద్ద ఎత్తున సంబరాలుచేసుకోగా స్టేడియంలోని గ్యాలరీలో ఉన్న పాక్ అభిమానులుకూడా కేరింతలతో హోరెత్తించారు. పాక్‌టీమ్ సంబరాల్లో ఉండగానే అఫ్ఘన్ ఫ్యాన్స్ స్టేడియంలోని కుర్చీలను విరిచి పాక్ ఫ్యాన్స్‌పైకి విసిరారు. దాంతో స్టేడియంలో కాసేపు ఉద్రిక్త వాతావరణం అలుముకుంది

## యుఎస్ ఓపెన్‌లో సెమీస్‌కు స్వియాటెక్



**న్యూయార్క్:** యుఎస్ ఓపెన్ టోర్నీలో మహిళల సింగిల్స్ నంబర్‌వన్ ర్యాంకర్ పోలెండ్ స్టార్ ఇగా స్వియాటెక్ తన కెరీర్‌లో తొలిసారి యుఎస్ ఓపెన్ సెమీఫైనల్స్‌కు చేరింది. బుధవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్‌లో స్వియాటెక్ అమెరికాకు చెందిన జెస్సికా పెగులాపై 6:3, 7:6 తేడాతో విజయం సాధించి ఫైనల్‌ఫోర్‌కు చేరింది. ఈ గేమ్ తొలిసెట్‌ను సులువుగా సాధించిన స్వియాటెక్ రెండోగేమ్‌లో మాత్రం కష్టపడాల్సి వచ్చింది. రెండోసెట్‌లో జెస్సికానుంచి ప్రతిఘటన ఎదురయింది. చివరకు స్వియాటెక్‌నే విజయం వరించింది. సెమీస్‌లో స్వియాటెక్ అరినా సబలెంకతో పోటీపడుతోంది. మరో సెమీఫైనల్‌లోప్రపంచ ఐదోర్యాంకర్ ఆన్స్ జబర్ (ట్యునీషియా) ఫ్రాన్స్ టెన్నిస్ స్టార్ ప్రపంచ 17వ ర్యాంకర్ కరోలినా గార్సియా తలపడుతోంది. ఇక పురుషుల సింగిల్స్ విషయానికొస్తే ప్రపంచ 31వ ర్యాంకర్ కరెన్ ఖచనోవ్ ప్రపంచ ఏడోర్యాంకర్ కాస్పర్‌రూడ్(నార్వే)తో తొలి సెమీస్‌లో తలపడుతున్నాడు. మరో సెమీస్ సమరంలో నంబర్3 ర్యాంకర్ కార్లోస్ అల్కరజ్, ఫ్రాన్సిస్ టియాఫోతో పోటీ పడుతుండటం గమనార్హం.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.